ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA,TIRUPATHI, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
11-11-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 281, పేజీలు : 12వెల : 6.50

160 మందితో బిజెపి గుజరాత్ అభ్యర్థుల జాబితా 9లో
బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు, ఐదుగురు మృతి

## ఢిల్లీ లిక్కర్ స్కాం
# మరో ఇద్దరు అరెస్ట్



### శరత్‌చంద్రారెడ్డి కీలక సూత్రధారి
### వారం రోజుల కస్టడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు10:** ఢిల్లీ మద్యం కుంభకోణం వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దూకుడు పెంచింది. మద్యం వ్యాపారంతో సంబంధం ఉన్న మరో ఇద్దరిని అరెస్ట్ చేసింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన శరత్ చంద్రారెడ్డి, మద్యం వ్యాపారి వినయ్‌బాబును అరెస్ట్ చేసినట్లు ఈడీ వర్గాలు వెల్లడించాయి. ఈ ఇద్దరికి రూ.కోట్ల విలువైన మద్యం వ్యాపారం ఉందని ఈడీ పేర్కొంది. ఢిల్లీ మద్యం పాలసీకి అనుగుణంగా ఈఎండీలు చెల్లించినట్లు శరత్‌పై అభియోగాలున్నాయి. శరత్ చంద్రారెడ్డి అరబిందో గ్రూపులోని కంపెనీలకు,ట్రైడెంట్ లైఫ్ సైన్సెస్ సంస్థలోనూ డైరెక్టర్‌గా ఉన్నారు. మద్యం కుంభకోణం కేసులో ట్రైడెంట్ లైఫ్ సైన్సెస్‌ను ఎఫ్ఆర్ఐలో గతంలో సిబిఐ ఎఫ్ఆర్ఐలో చేర్చింది. ఈ వ్యవహారంలో మనీలాండరింగ్ ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. దీనిలో భాగంగా సెప్టెంబర్ 21,22,23 తేదీల్లో ఢిల్లీలో శరత్ చంద్రారెడ్డిని ఈడీ అధికారులు ప్రశ్నిస్తున్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీకి అనుగుణంగా ఈఎండీలను శరత్ చెల్లించారు.

ఈ క్రమంలోనే ఆయన్ను విచారించిన ఈడీ... గురువారం ఢిల్లీలో అరెస్ట్ చేసింది. ఈ కేసులోనే గతంలో హైదరాబాద్‌కు చెందిన రాబిన్ డిస్ట్రిబ్యూషన్ ఎల్ఎల్‌పీ డైరెక్టర్ బోయినపల్లి అభిషేక్‌ను సిబిఐ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. శరత్ చంద్రారెడ్డి, వినయ్‌బాబులను ఈడీ అధికారులు ఢిల్లీ లోని రౌస్ అవెన్యూ ప్రత్యేక

≫2

# గ్రామీణ సహకారం మరింత పటిష్టం



**●పారదర్శకంగా సహకార సంఘాల నిర్వహణ ●సంస్థల్లో కంప్యూటీకరణ, ఇంటర్నెట్ ●మల్టీపర్పస్ కేంద్రాలకు రూ. 12 వేల కోట్లు ●49 శాతం మండలాలకు డిసిసిబి నెట్‌వర్క్ సదుపాయం : సిఎం జగన్**

**విజయవాడ.నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** రైతులకు సహకార వ్యవస్థ ఆర్థికంగా వెన్నుదన్ను నిలవాలన్న సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల నుంచి జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల వరకు అనేక నూతన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. సీఎం జగన్ మార్గదర్శనంలో గ్రామీణ సహకార వ్యవస్థ పటిష్టానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ పెట్టింది.నష్టాల బాటలో ఉన్న సహకార సంఘాలను ఆర్థికంగాపరిపుష్టం చేస్తోంది. ఇప్పటికే గ్రామీణ సహకార వ్యవస్థల్లో పలు సంస్కరణలను తీసుకుని వచ్చింది.వాణిజ్య బ్యాంకుల తరహాలో సహకార బ్యాంకింగ్ రంగంలో కంప్యూటీకరణతో పాటుగా పూర్తి స్థాయిలో ఇంటర్నెట్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వస్తోంది. నిర్వీర్యంగా మారిన గ్రామీణ సహకార వ్యవస్థకు పూర్వవైభవాన్ని తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యత కూడుకున్నదని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి భావిస్తున్నారు.

ఈ క్రమంలో పెట్టుబడి అవసరాలతో పాటుగా ఆర్థికంగా సమృద్ధి సాధించే దిశలో సహకార వ్యవస్థను తీర్చిదిద్దుతుంది.సహకార వ్యవస్థ,ఏపీ సమాచార, పౌరసంబంధాల వర్గాల సమాచారాన్ని అనసరించి సిఎం జగన్మోహనరెడ్డి అధికారులకు సహకార సంఘాలకు సంబంధించి పలు మార్గదర్శకాలు జారీ చేసారు.సహకార వ్యవస్థకు సంబంధించి సిఎం జగన్ అధికారుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు.సహకార సంఘాలు పంట రుణాలకు మాత్రమే పరిమితయ్యే స్థితి నుంచి అన్ని రకాల అడ్వాన్సులు ఇచ్చే దిశకు తీసుకుని రావాల న్నారు. సహకార వ్యవస్థ పటిష్టంగా ఉంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉంటుందన్నారు. ఆ దిశలో ఆయన అధికారులకు కీలకాదేశాలు ఇచ్చారు.

కోపరేటివ్ వ్యవస్థలో చోటు చేసుకున్న అవినీతి, అలసత్వం వంటి పరిస్థితుల్లో పూర్తి మార్పును తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు.గత ప్రభుత్వాలు తమ ప్రయోజనాల కోసం సహకార వ్యవస్థను బలహీన పర్చిందన్నారు. మన ప్రభుత్వం ఈ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వస్తోంది.ఆప్కాబ్‌ను రైతులకు అత్యంత ప్రయోజనం కలిగించే దిశలో పటిష్టం చేయాలన్నారు. లాభాలల్లో ఉన్న జిల్లా సహకార బ్యాంకులు అనుసరిస్తున్న విధానాలపై నష్టాల్లో వున్న డిసిసిబిలకు అవగాహన కలిగించాలన్నారు. బ్యాంకింగ్ రంగంపై రైతులనుంచి వచ్చే ఫిర్యాదులు, సలహాలు, సూచనలు కుడా స్వీకరించి దానిపై తగిన విధంగా చర్యలను తీసుకోవాలని సీఎం జగన్మోహనరెడ్డి అన్నారు.

ఆర్బీకెల్లో కియోస్క్‌లను సమర్థవంతంగా వాడుకోవాలన్నారు. బ్యాంకింగ్ కార్యకలపాల్లోను క్లియోస్క్‌ల ద్వారా అప్‌లోడ్ చేసే సదుపాయంకుడా ఉండాలన్నారు. రైతులకు సంబంధించి డాక్యుమెంట్లును కియోస్క్‌ల ద్వారా అఫ్‌లోడ్ చేసే సదుపాయంకుడా ఉండాలన్నారు.అందుకు అనుగుణంగా కియోస్క్‌ల్లో మార్పులు, చేర్పులు చేయాలన్నారు, వ్యవసాయ అనుబంధ రంగాల్లో విప్లవాత్మక మార్పు దిశగా ప్రభుత్వం తీసుకు

≫2

## కడియద్దలో భారీ విస్ఫోటం
### బాణాసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు
### నలుగురు మృతి, పలువురికి తీవ్ర గాయాలు

**తాడేపల్లిగూడెం,నవంబరు 10,ప్రభాతవార్త:** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం కడియద్ద గ్రామంలో గురువారం రాత్రి భారీ విస్ఫోటనం సంభవించింది. అన్నవరం అనే వ్యక్తికి చెందిన బాణసంచా తయారీ కేంద్రంలో ఈ భారీ విస్ఫోటనం సంభవించింది. ఈ ప్రమాదంలో నలుగురు చనిపోగా, మరి కొందరు తీవ్రంగా గాయపడినట్లు ప్రాథమిక సమాచారం. మృతులు, గాయపడిన వారు ఎంతమంది అనేది పూర్తిగా తెలియరాలేదు. ఈ పేలుడు థాటికి కడియద్ద గ్రామానికి సుమారు పది కిలో మీటర్ల దూరంలో ఉన్న తాడేపల్లిగూడెం పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీ, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాల్లో భూమి స్వల్పంగా కంపించిందంటున్నారు. ఘటనా స్థలంలో పెద్ద ఎత్తున చెలరేగిన మంటలను రెండు ఫైర్ ఇంజిన్లతో అగ్ని మాపక సిబ్బంది అదుపు చేస్తున్నారు. చెలరేగుతున్న మంటలు, భారీ శబ్దాలతో జనం భయభ్రాంతులకు గురవుతున్నారు. గాయపడిన వారిని తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే భారీ విస్ఫోటనం జరిగిన ప్రదేశానికి చేరుకునేందుకు మార్గం సరిగా

≫10

# ప్రధాని పర్యటనకు భారీ ఏర్పాట్లు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న విజయసాయి రెడ్డి తదితరులు

### మూడు లక్షల మందితో బహిరంగ సభ
### రూ.15 వేల కోట్ల ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
### ఏర్పాట్లను పరిశీలించిన విజయసాయిరెడ్డి, మంత్రి గుడివాడ అమర్‌నాథ్, వైవి సుబ్బారెడ్డి

**విశాఖపట్నం, నవంబరు 10, ప్రభాతవార్త :** రెండు రోజుల పర్యటన నిమిత్తం విశాఖకు వస్తున్న ప్రధాని నరేంద్రమోడీకి రాష్ట్ర ప్రభుత్వం తరపున ఘన స్వాగతం పలకడంతో పాటు, ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో 12వ తేదీన మూడు లక్షల మందితో ప్రధాని బహిరంగ సభ నిర్వహించనున్నామని పార్లమెంటరీ పార్టీ నాయకులు, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లను, ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త, టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌తో కలిసి గురువారం సాయంత్రం పరిశీలించారు. అనంతరం విలేకర్లతో విజయసాయిరెడ్డి మాట్లాడుతూ, విశాఖ, అనకాపల్లి జిల్లాలో నుంచి ప్రధాని సభకు రెండు లక్షల మంది హాజరవుతారన్నారు. శ్రీకుకాళం, విజయనగరం, ఎఎస్ఆర్ జిల్లాల నుంచి సుమారు లక్ష మంది జనం హాజరు కానున్నారని చెప్పారు. సుమారు 30 ఎకరాల ప్రాంగణంలో ప్రధాని సభా కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా 15వేల కోట్ల రూపాయల విలువైన వివిధ ప్రాజెక్టులను ప్రధాని జాతికి అంకితం చేస్తారని తెలియజేశారు. ఈ ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు ఎంతగానో ఉపయోగపడతాయని విజయసాయిరెడ్డి చెప్పారు. ఇది రాజకీయ సభ, ఎన్నికల సభ కాదని విజయసాయిరెడ్డి స్పష్టంచేశారు. ఎపి అభివృద్ధికి ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కలిసి కృషిచేస్తున్నారని వివరించారు. విశాఖ రైల్వే జోన్ విషయమై ప్రధానితో చర్చించనున్నామని విలేకర్ల అడిగిన ప్రశ్నకు విజయసాయిరెడ్డి సమాధానం చెప్పారు.

భోగాపురం ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన చేసే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని, దీనిపై నిర్ణయం తీసుకోవడానికి సమయం చాలకపోవడంతో, ప్రధాని ప్రస్తుత పర్యటనలో ఈ కార్యక్రమం లేదన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను నిరసిస్తూ కార్మికులు చేస్తున్న ఆందోళనను విలేకర్లు విజయసాయిరెడ్డికి దృష్టికి తీసుకురాగా, విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను తమ పార్టీ ముందు నుంచి వ్యతిరేకిస్తోందని, ప్రయివేటీకరణను నిరసిస్తూ ముందుగా పాదయాత్ర చేసింది తామేనని విజయసాయిరెడ్డి గుర్తుచేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటకీరణ అంశాన్ని మాకన్నా.. బిజెపి వాళ్లని అడిగితే బాగుంటుందని విజయసాయిరెడ్డి సూచించారు. స్టీల్‌ప్లాంట్‌లో రాష్ట్ర ప్రభుత్వానికి ఒక రూపాయి వాటా కూడా లేదని, ఇది పూర్తిగా కేంద్ర

≫2



### ప్రధాని పర్యటన వివరాలు ఇవీ..

**విశాఖపట్నం, నవంబరు 10, ప్రభాతవార్త :** ప్రధాని మోడీ శుక్రవారం సాయంత్రం విశాఖకు రానున్నారు. ప్రధాని విశాఖ పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. దాదాపు ఏడు వేల మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్ బృందాలతో నగరాన్ని జల్లెడపడుతున్నారు. వీఐపీల నుంచి సామాన్య ప్రజల వరకు ప్రధాని పర్యటనలో పాల్గొనేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. విశాఖపర్యటనలో ప్రధాని మోడీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకు స్థాపన చేయనున్నారు.

≫2

## ప్రజలను దోచుకుంటున్న సర్కార్
### మంగళగిరిలో లోకేష్

**మంగళగిరి, నవంబరు10, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం కుడి చేత్తో పది రూపాయలు ఇచ్చి ఏడమ చేత్తో వందరూపాయాలు కొట్టేస్తుందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని తాడేపల్లి పట్టణం ప్రకాష్‌నగర్‌లో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాదుడే బాదుడు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ గెలిచిన వెంటనే కొండ ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి ఇళ్ళ పట్టాలు ఇస్తామని హామి ఇచ్చి ఆర్కే ప్రజల్ని మోసం చేశారని అన్నారు.నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఇంటి పన్ను, చెత్తపన్ను కరెంట్ చార్జీలు,ఆర్టీసీ చార్జీలు విపరీతంగా పెంచి ప్రజల్నిల దారుణంగా దోచుకుంటున్నారని లోకేష్ ఆగ్రహం వ్యక్తంచేశారు.బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా నారా లోకేష్ తాడేపల్లి ప్రకాష్‌నగర్‌లో ఇంటింటికీ వెళ్ళి ప్రజల సమస్యలు నేరుగా అడిగితెలుసుకున్నారు.ఇటీవల మరణించిన టిడిపి కార్యకర్తల ఇళ్ళకు వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తలను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్పొరేషన్ వాటర్ అర్ధరాత్రి పూట ఇస్తున్నారని ఆసమయంలో నీళ్ల పట్టుకో

≫2

## శబరిమలైకి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, నవంబరు 10 ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి శభరిమలై వెళ్లే శ్రీఅయ్యప్ప స్వామి భక్తుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్-కొల్లాం- సికింద్రాబాద్- కొట్టయాం-సికింద్రాబాద్‌ల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లురైల్వే వర్గాలు తెలిపాయి.

సికింద్రాబాద్ నుంచి కొల్లాం వెళ్లే నెంబర్07117 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 20, డిసెంబర్ 04, 18, జనవరి 08 తేదీల్లో ప్రతి ఆదివారం సాయంత్రం 4:00 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి సోమవారం రాత్రి 11:00 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్07118 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 22, డిసెంబర్ 06, 20, జనవరి 10 తేదీల్లో కొల్లాం నుంచి ప్రతి మంగళవారం తెల్లవారు జామున 2:30 గంటలకు బయల్దేరి బుధవారం ఉదయం 9:05 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్ల మార్గం మధ్యలో కాచిగూడ, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్ నగర్, వనపర్తిరోడ్, గద్వాల, కర్నూలు, ద్రోణాచలం (డోన్), గుత్తి, తాడిపత్రి, ఎర్రగుంట్ల, కమలాపురం, కడప, రాజంపేట కోడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలారుపేట, సేలం, ఈరోడ్, తిరుప్పూర్,కోయంబత్తూరు, పాల్ఘాట్, త్రిశూల్, అలువ, ఎర్నాకులం, కొట్టాయం, చంగన్‌చెర్రి, తిరువళ్ల,

≫2

# ప్రధాని మోడీతో భేటీ కానున్న పవన్!



**విజయవాడ,నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** భారత ప్రధాని నరేంద్రమోడీ పర్యటనల్లో ఆసక్తి పరిణామాలు చోటు చేసుకునే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఈనెల 11,12 తేదిల్లో నరేంద్రమోడీ విశాఖలోను, పరిసర ప్రాంతాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.ఆయనతో కలసి అభివృద్ధి సిఎం జగన్‌కు పలు శంకుస్థాపనల్లో పాల్గొంటారన్నది అధికారిక సమాచారం.ఈ నేపథ్యంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కుడా రేపు విశాఖ వెళ్తున్నట్లు ఆ పార్టీ వర్గాల సమాచారం. ఆయనతో ప్రధాని మోడీ అధికారికంగా ప్రత్యేకంగా భేటీ అవుతున్నారు.ఈ విషయాన్ని బిజెపి,జెఎస్‌పి నేతలు స్పష్టంగానే చెబుతున్నారు.పవన్‌తో మోడీ తాజా పరిణామాలపై చర్చించే అవకాశం ఉందంటున్నారు.మరో వైపు కేంద్రం అనుసరిస్తున్న విధానాలపై తీవ్రంగా విరుచుకుపడుతున్న విపక్షాలతో పవన్ అంటకాగేందుకు చేస్తున్న ప్రయత్నాలను మోడీ ప్రశ్నించే అవకాశం ఉందంటూ కొందరు వ్యాఖ్యానిస్తున్నారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్ విషయంలో ఈ మధ్య పవన్ ఘాటైన వ్యాఖ్యలను చేసారు. అంతేకాకుండా విశాఖ పరిణామాలనంతరం ఆయన బిజెపి నాయకులపైన వ్యంగ్యాస్త్రాలు సారించారు.ఈ అంశాలు పార్టీతో ఆయనకున్న మైత్రీ బంధంపైన పవన్‌కు ప్రధాని మార్గనిర్దేశనం చేసే అవకాశం ఉందంటున్నారు. ప్రధానిరాక సందర్భంగా భారతీయ జనతా పార్టీ నిర్వహించే భారీ ర్యాలీలో పవన్ పాల్గొంటారని ప్రచారం జరుగు తున్నా ఈ విషయంపై స్పష్టత రావాల్సివుంది. పవన్ విశాఖ పర్యటన మాత్రం ఖరారైందని జెఎస్‌పి వర్గాలు అధికారికంగానే వెల్లడించాయి. పవన్ హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం శుక్రవారం ఉదయం ప్రత్యేక విమానంలో బయలుదేరి విశాఖ పట్టణం చేరుకుంటారు.రెండు రోజులపాటు విశాఖలో పర్యటిస్తారని జెఎస్‌పి వర్గాలు చెబుతున్నాయి.



అటవీ అమరవీరులకు నివాళులు అర్పిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

# ఎకో టూరిజం అభివృద్ధి

### అటవీ సంరక్షణ అందరి బాధ్యత
### అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో మంత్రి పెద్దిరెడ్డి

**తిరుపతి ప్రెస్‌క్లబ్,నవంబరు 10 ప్రభాతవార్త:** అటవీ సంరక్షణ అనేది కేవలం అటవీ శాఖది మాత్రమే కాదని,అది ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని రాష్ట్ర అటవీ,పర్యావరణ,విద్యుత్,భూగర్భ,గనుల శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతిలోని ఎస్వీ జూపార్కు ఎదురుగా సంస్మరణ సభ జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి పెద్దిరెడ్డి విధి నిర్వహణలో ప్రాణ త్యాగాలు చేసిన అటవీ అమరవీరులకు పుష్పగుచ్ఛాలు సమర్పించి, రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో భాగంగా కొంతమంది అటవీ అధికారులకు ఆయుధాలను ఆయన చేతులమీదుగా అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పూర్వ కాలం నుండి ఎంతో మంది అటవీ సంపదను దోచుకుంటుంటే,ఆ సంపదను రక్షించే పనిలో అటవీ శాఖ సిబ్బంది నిమగ్నమై ఉన్నారని తెలిపారు.

అటవీ సిబ్బంది ఎదుర్కొంటున్న కష్టాలను తెలుసుకున్న దివంగత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సిఎంగా ఉన్న సమయంలో తాను అటవీ శాఖా మంత్రిగా అధికారులకు 360 కొత్త వాహనాలను అందించడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎర్రచందనం అధికంగా ఉన్న 24 డివిజన్ల అధికారులకు గన్‌మ్యాన్‌లను అందించా

≫2

పూరీ ఆలయానికి నడచి వెళ్లిన రాష్ట్రపతి 9లో



గురువారం కేంద్ర హోంమంత్రి అమిత్‌షా హిమాచల్ ప్రదేశ్‌లోని గురుద్వారాను సందర్శించిన దృశ్యం

# మరో ఇద్దరు అరెస్ట్

≫ కోర్టుకు తీసుకెళ్లారు. మధ్యాహ్నం రెండు గంటల తర్వాత న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. ఇద్దరినీ 14 రోజుల కస్టడీకి ఇవ్వాలని న్యాయమూర్తిని ఈడీ తరఫు న్యాయవాది కోరారు. అయితే వారం రోజుల పాటు ఈడీ కస్టడీకి కోర్టు అనుమతించింది. ఇరు పక్షాల వాదనలు విన్న స్పెషల్ సిబిఐ కోర్టు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. కేసు తదుపరి విచారణను 17వ తేదీకి వాయిదా వేసింది. ఇరువురి నిందితులను వారి భార్యలు కలిసేందుకు కోర్టు అనుమతించింది. సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల మధ్య కుటుంబ సభ్యులు వారిని కలవవచ్చుని స్పష్టం చేసింది.

కాగా, ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో శరత్ చంద్రారెడ్డిని కీలక సూత్రదారిగా పేర్కొన్నట్లు ఈడీ అధికారులు తెలిపారు. ఢిల్లీ లిక్కర్ మార్కెట్‌లో 30శాతం తన గుప్పిట్లో పెట్టుకున్నారని,బినామీ కంపెనీల ద్వారా నిబంధనలకు విరుద్దంగా 9 రిటైల్ జోన్స్‌ను శరత్‌రెడ్డి పొందారని కస్టడీ రిపోర్ట్‌లో ఈడీ పేర్కొంది, శరత్‌చంద్రారెడ్డి ఆధ్వర్యంలో సౌత్ గ్రూప్ ఏర్పాటు చేశారని ఈడీ స్పష్టం చేసింది. సౌత్ గ్రూప్ ద్వారా రూ.100 కోట్లు, వినయ్ నాయర్ ద్వారా రూ.100 కోట్లు ముడుపులు చెల్లించారని,శరత్‌చంద్రారెడ్డికి చెందిన 3 కంపెనీల ద్వారా ఇప్పటి వరకు రూ.64.35 కోట్లు అక్రమంగా సంపాదించారని ఈడీ తెలిపింది. రూ.60 కోట్లు ఇండో స్పిరిట్స్ కంపెనీకి తరలించాలని ఈడీ వెల్లడించింది. ప్రొసీడ్స్ ఆఫ్ క్రైమ్ క్లీయర్‌గా కనిపిస్తున్నందునే ఆయనను కస్టడీకి ఇవ్వాలని కోరుతున్నామని కోర్టుకు విన్నవించారు.

**ఇడీ అధికారులు ఉద్యోగుల్ని వేధిస్తున్నారు**

కేసుకు సంబంధించిన వాదనలు వినిపించిన శరత్‌చంద్రారెడ్డి తరఫు లాయర్... లిక్కర్ స్కామ్‌లో ట్రైడెంట్,ఆర్గో నామిక్స్,అవంతిక కంపెనీల పాత్ర ఉందని ఈడీ ఆరోపిస్తోందని అన్నారు. వాటిపై శరత్‌రెడ్డి కంట్రోల్ ఉన్న విషయాన్ని సదరు కంపెనీ ఉద్యోగులు చెప్పారని ఈడీ పేర్కొన్న విషయాన్ని కోర్టుకు తెలిపారు. శరత్ వద్ద పనిచేసే ఉద్యోగి విచారణకు వెళ్లి వచ్చిన తర్వాత అతని వినికిడి శక్తి దెబ్బతిందని,దీన్ని బట్టి స్టేట్‌మెంట్స్ ఎలా రికార్డు చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చని అన్నారు.

కేసు విషయంలో ఈడీ ప్రొసీజర్ ఫాలో కావడం లేదన్న లాయర్... శరత్‌చంద్రారెడ్డి కంపెనీ ఉద్యోగులను ఈడీ అధికారులు వేధిస్తున్నందున చాలా మంది ఉద్యోగాలు వదిలి వెళ్తున్నారని కోర్టుకు చెప్పారు. శరత్‌రెడ్డి కంపెనీ ఉద్యోగిని గాయపరిచారంటూ ఆయన తరఫు లాయర్ చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని చెప్పారు. శరత్‌రెడ్డి అరెస్ట్ అనంతరం ఈ అంశాన్ని తెరపైకి తేవడం వెనుక అంతర్యం ఏంటని ఈడీ ఈరఫు న్యాయవాది ప్రశ్నించారు.

# గ్రామీణ సహకారం మరింత పటిష్టం

≫వస్తున్న సంస్కరణల్లో భాగంగా మల్టీ పర్పస్ సెంటర్ల నిర్మాణంపైన సిఎం జగన్ మాట్లాడుతూ గిడ్డంగుల నిర్మాణం వేగవంతంగా జరుగుతుందన్నారు. నిర్దిష్ట వ్యవధిలో నిర్మాణాల పూర్తికి కార్యచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు.ప్రతి ఆర్బీకే పరిధిలోను మల్టీపర్పస్ సెంటర్లు ఏర్పాటు కావాలన్నారు. వీటిలో గిడ్డంగులు, డ్రైయింగ్ యార్డులు, కోల్డురూమ్‌లు, పంటల స్థిరీకరణ కేంద్రాలు,ఇతర వ్యవసాయ పరికరాలు, సామాగ్రి ఉండాలన్నారు.పాలవెల్లువ కార్యక్రమం రైతాంగ ప్రయోజనానికి ఉద్దేశించిందన్నారు.వ్యవసాయంలో అంతర్భాగంగానే పాడిపరిశ్రమను గుర్తించాలన్నారు. సహకార బ్యాంకింగ్ రంగాల్లోను, సంఘాల్లోను పాతుకుని పోయిన అవినీతిని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు.సహకార వ్యవస్థను బలోపేతం చేసి,సమర్ధవంతంగా నడపడానికి యాజమాన్య విధానాల్లో ఎన్ఎబీసీ ఓఎన్ఎస్ సిఫార్సులకు అనుగుణంగా చర్యలను చేపడతామని తెలిపారు.సమగ్రమైన బ్యాంకు సేవల కోసం ఆప్కాబ్, డిసిసిబిలనుంచి పీఏసీఎస్‌ల వరకు కంప్యూటీకరణ చేయాలన్నారు.మల్టీ పర్పస్ కేంద్రాల్లో నిర్దేశిత సేవల కోసం రూ.12వేలకోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు.సహకార రంగం పునర్ వ్యవస్థీకరణపైన,పాలవెల్లువ,రైతుభరోసా కేంద్రాల పరిధిలో మల్టీపర్పస్ కేంద్రాలపై సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు.నిర్వీర్యదశలో. కడప, కర్నూలు, అనంతపురం, ఏలూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల వ్యవహారంలో గతంలో లైసెన్స్‌లు కుడా రద్దయ్యే అవకాశం ఉందని అధికారులు ఇచ్చిన సమాచారాన్ని అనుగుణంగా వాటి పూర్వ అభివృద్ధి జరుగుతున్న కృషిని గురించి సీఎం జగన్ అధికారులను ఆరా తీసారు.గతంలో సహకార వ్యవస్థపై సీఎం జగన్ సంబంధిత అధికారులతో నిర్వహించిన సమావేశంలో 45శాతం పీఏసీఎస్‌లు పూర్తిగా నష్టాల్లో ఉన్నాయని సీఎం జగన్‌కు వారు వివరించారు..49శాతం మండలాలకు డిసిసిబి బ్రాంచ్ నెట్‌వర్కు అనుసంధానం లేకుండా పోయిందని స్పష్టం చేసారు.తక్కువగా రుణాలు ఇవ్వడంతో పాటు మోసాలు అధికంగా జరుగుతున్నాయని అధికారులు సీఎం జగన్‌కు ఆ సందర్భంగా వివరించారు.

సహకార బ్యాంకులు కేవలం పంట రుణాలకే వెల్లడవుతున్నట్లు చెప్పారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని సైతం వినియోగించుకోవడం లేదని స్పష్టం చేసారు.ఈ దశలో సీఎం జగన్మోహనరెడ్డి జోక్యం చేసుకుని గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకమైన సహకార రంగ వ్యవస్థ ఇంత దారుణమైన స్థితిలో ఉండటం సరికాదన్నారు,.ఈ వ్యవస్థను పరిపుష్టం చేసి,సహకార వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం అడుగులు వేసో _ందన్నారు.ఇందుకు వీలుగా పీఏసీఎస్‌ల్లో క్రెడిట్ సేవలతో పాటుగా నాన్ క్రెడిట్ సేవలుకుడా విస్తరించాలన్నారు. పీఏసీఎస్ నెట్ వర్కును మరింతగా విస్తరించాలన్నారు.ఇందుకు అనుగుణంగా మార్గాన్వేషణ జరగాల్సి వుందన్నారు.ఆప్కాబ్, జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల బోర్డుల్లో నిపుణులైన వారిని నియమించాలన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతిపాదనలు చేయాలన్నారు.ఇందులో భాగంగా ప్రతి మూడు రైతు భరోసా కేంద్రాలకు ఒక పీఏసీఎస్ ఉండేలా చూడాలన్నారు. వ్యవసాయం, బ్యాంకింగ్, ఆర్థిక,అకౌంటెన్సీల్లో నిపుణులైన వారిని బోర్డుల్లోకి తీసుకుని రావాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సూచించారు.బోర్డుల్లో మూడింట ఒక వంతు మందిని డైరెక్టర్లుగా నియమించాలని సూచించారు.

బోర్డులో సగం మంది ప్రతి రెండున్నర సంవత్సరాలకు విరమించేలా ఏపీపీఎస్ యాక్ట్‌కు సవరణ తీసుకుని రావాలన్నారు. పీఏసీఎస్‌ల్లో కుడా మూడింట ఒక వంతు మంది వృత్తినిపుణులును తీసుకుని రావాలన్నారు. తదనుగుణంగా వచ్చిన సిఫార్సులన్నింటిని ఆమోదిస్తున్నట్లు వెల్లడించారు. ఇందుకు అనుగుణంగా చట్ట సవరణకు అనుమతినిస్తున్నట్లు సీఎం జగన్ వెల్లడించారు.

# అభివృద్ధి

≫ మన్నారు.రాష్ట్రంలో 1939 నుండి నేటి వరకు 23 మంది అటవీ అధికారులు,సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు.

అందులో అత్యధిక శాతం మన జిల్లాకు చెందిన వారు ఉన్నారని,ఎర్ర చందనం కాపాడుకునే బాధ్యతలో వారు అసువులు బాసారని, విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన వారి కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. రాష్ట్రంలోని రాజమండ్రికి చెందిన ఐఎఫ్ఎస్ అధికారి పి.శ్రీనివాస్ 1991లో కర్ణాటకలోని చమరాజనగర్‌లో విధులు నిర్వహిస్తూ నవంబర్ 10న గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ చేతిలో అసువులు బాసారని,అప్పటి నుండి ఆరోజును అటవీ అమరవీరుల సంస్మరణ దినంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. రాష్ట్రంలో ఉన్న 1.62 లక్షల చదరపు కి.మీ ప్రాంతంలో 37 వేల 392 చదరపు కి.మీకు పైగా అటవీ ప్రాంతం విస్తరించి ఉందని,ప్రస్తుతం 22.94 శాతం మాత్రమే ఉందని,అటవీ విస్తరణను మరింతగా పెంచేందుకు సిఎం జగన్ కృషి చేస్తున్నారని తెలిపారు.

ఇందులో భాగంగా తాను పంచాయితీరాజ్ మంత్రిగా ఉండి అవెన్యూ ప్లాంటేషన్ చేశామని, ఫారెస్ట్ నర్సరీ అభివృద్ధి చేయడం,అటవీ జంతువుల సంరక్షణతో పాటు,ఆదాయార్జనపై కూడా దృష్టి పెట్టి ఇప్పటికే ఎకె టూరిజంను అందుబాటులోకి తెస్తున్నామన్నారు.



సిఎం జగన్‌ను తమ సంప్రదాయంలో సన్మానిస్తున్న ఎంపీ మాధవ్, మాదాసి కురవ, మాదారి కురవ కులాల నాయకులు

# సిఎంను సన్మానించిన కురవనేతలు

**విజయవాడ,నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని హిందూపురం లోక్‌సభ నియోజకవర్గ సభ్యుడు గోరంట్ల మాధవ్ గురువారం కలుసుకున్నారు. ప్రభుత్వం మాదాసి కురవ,మాదారి కురవ కులాలకు ఇచ్చే కుల ధృవీకరణ పత్రాలను గతంలో ఆర్డీవోలు ఇచ్చేవారు. ఈ మ్యాండెట్‌ను మారుస్తూ ఈ ధృవీకరణ పత్రాలను ఇచ్చే అధీకృత అధికారాన్ని మండల తహాశీల్దార్లుకు ఇస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నేపథ్యంలో మాదాసి కురవ, మాదారి కురవకులాల సంఘం నాయకులతో కలిసి ఎంపీ గోరంట్ల మాధవ్ సీఎం జగన్‌ను ఆయన మజిలీ కార్యాలయంలో కలుసుకున్నారు.తమ సామాజిక వర్గాల వారికి కల్పించిన నూతన సదుపాయం పట్ల సిఎం జగన్‌కు మాధవ్ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మాదాసి కురవ,మాదారి కురవ కులాల నాయకులు తమ సంప్రదాయ ప్రకారం కంబలి కప్పి ముఖ్యమంత్రి జగన్‌ను సన్మానించారు. తమ సామాజికవర్గానికి ఎదురవుతున్న పలు సమస్యలువారు సిఎంకు వివరించారు.

తమ వర్గాలను అణచివేయాలనే ప్రయత్నిస్తున్న ఘటనలను వివరించారు. సీఎం జగన్ అండ లేకుంటే తమకు ఆయా వర్గాలు ఇబ్బందులు కలిగించేవనే అభిప్రాయం వ్యక్తం చేసారు. సిఎం జగన్ వారి సమస్యల పట్ల సానుకూలరీతిలో స్పందించారు.తమ ప్రభుత్వం బిసిలకు ఎన్నటికి అండగా ఉంటుందని సీఎం జగన్ వారికి స్పష్టం చేసారు.

# దోచుకుంటున్న సర్కార్

≫ వడానికి అనేక ఇబ్బందులు పడుతున్నాం అంటూ నారా లోకేష్‌వద్ద మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు.స్థానిక ఎమ్మెల్యే గెలిచిన వెంటనే కొండ ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి ఇళ్ళ పట్టాలు ఇస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చి మోసం చేశారని తమ బాధను స్థానిక ప్రజలు నారా లోకేష్‌వద్ద వ్యక్తంచేశారు.తాగునీరు,డ్రైనేజీ,రోడ్డు సమస్యల గురించి ఎ న్నిసార్లు వేడుకున్నా అధికారులు స్పందించడం లేదంటూ స్థానికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్ధరాత్రి నీళ్ళు ఇవ్వడం వలన మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.పైగా కలుషితమైన నీరు వస్తుందని స్థానికుల చెబుతున్నారు.ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కారానికి కృషిచేస్తాను అని లోకేష్ హామీ ఇచ్చారు.

## వారం - వర్జ్యం

11-11-2022 శుక్రవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి విశాఖ

తదియ సా.05-49; మృగశిర ఉ.06-00

వర్జ్యం ఉ.10-00 ల 11-44

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

# భారత్ జోడో యాత్రలో రాహుల్ వెంట నడిచిన ఎన్‌సిపి నేతలు

**నాందేడ్:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ప్రస్తుతం మహారాష్ట్రలో కొనసాగుతోంది. నాలుగోరోజు నాందేడ్ జిల్లాలో సాగిన యాత్రలో ఎన్‌సిపి నేతలు జయంత్‌పాటిల్, ఎంపి సుప్రియాసూలే రాహుల్‌తో కలిసి యాత్రలో సాగారు. కాంగ్రెస్ నేతలపైకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ని ఉసిగొల్పి నియంత్రించాలని చూస్తున్నారని, భయపడబోమని రాహుల్ అన్నారు. బిజెపి అధికారం చేపట్టిన తర్వాత పార్లమెంట్ లోపల, బయటా ప్రతిపక్షాల గొంతు నొక్కేస్తుందని రాహుల్ ఆరోపించారు.

# వివరాలు ఇవీ..

≫శుక్రవారం సాయంత్రం 7.25 గంటలకు మోడీ విశాఖ చేరుకోను న్నారు. షీలానగర్ నుంచి ఐటీఐ వరకు రోడ్ షోలో పాల్గొనే అవకాశముంది. అనంతరం ఐఎన్ఎస్ చోళాలో బసచేస్తారు. శనివారం ఉదయం ఏయూ ఇంజ నీరింగ్ కాలేజీ మైదానంలో భారీ బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఇదే వేదికపై నుంచి రూ.15,233 కోట్లు విలువైన తొమ్మిది ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఇందుకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. రూ.7,614 కోట్లు విలుమైన ఐదు ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. మరో రూ.7,619 కోట్లతో పూర్తి చేసిన నాలుగు ప్రాజెక్టులకు ప్రధాని మోడీ ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు.

# భారీ ఏర్పాట్లు

≫ప్రభుత్వానికి చెందిందని, అందువలన దీనిపై పూర్తి హక్కులు కేంద్రానికి వుంటాయని, ఈ విషయాన్ని వారిని అడగాలని విజయసాయిరెడ్డి విలేకర్లకు సూచించారు. కాగా, 15 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం ప్రధాని హోదాకు సరిపోదని టిడిపి నాయకులు పేర్కొన్న విషయాన్ని విలేకర్లు విజయసాయిరెడ్డి దృష్టికి తీసుకురాగా, ఐదు లక్షల కోట్ల రూపాయల అక్రమార్జన చేసిన చంద్రబాబు నాయుడుకి 15 వేల కోట్లు రూపాయలు తక్కువగానే కనిపిస్తాయని విమర్శించారు. ప్రధాని సభ ప్రాంగణంలో ఉన్న చెట్లను తొలగించామని వస్తున్న విమర్శలపై విజయసాయిరెడ్డి సమాధానమిస్తూ.. చట్ట విరుద్ధంగా తామేమీ చేయలేదని ఆయన స్పష్టంచేశారు. ఈ పర్యటనలో కలెక్టర్ మల్లికార్జున, ఎంపీ సత్యనారాయణ, నెడ్ క్యాప్ ఛైర్మన్ కెకె రాజు, మేయర్ హరి వెంకట కుమారి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, ఎమ్మెల్యే నాగిరెడ్డి, బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ సుధాకర్, రాష్ట్ర బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ ఛైర్మన్ నర్తు రామారావు, జిల్లా కలెక్టర్ మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు, పోలీసు శాఖ ఉన్నతాధికారులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రత్యేక రైళ్లు

≫ చెంగనూరు, మవెలికెర, కాయకులం, సంస్థాన్‌కోట, రైల్వే స్టేషన్‌లలో నలుస్తాయి. అలాగే సికింద్రాబాద్ నుంచి కొల్లాం వెళ్లే నెంబర్ 07121 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సికింద్రాబాద్ నుంచి ఈ నెల 27 డిసెంబర్ 11, 25, జనవరి 03, 15 తేదీల్లోప్రతి ఆదివారం మధ్యాహ్నం 2:40 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, సోమవారం రాత్రి 11:00 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07122 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 29, డిసెంబర్ 13, 27, జనవరి 03, 17 తేదీల్లో ప్రతి మంగళవారం మధ్యాహ్నం 2:30 గంటలకు కొల్లాం నుంచి బయల్దేరి బుధవారం ఉదయం 10 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. అలాగే సికింద్రాబాద్ నుంచి కొల్లాం వెళ్లే నెంబర్ 07123 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 21, 28 తేదీల్లో ప్రతి సోమవారం మధ్యాహ్నం 2:30గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, మంగళవారం రాత్రి 11:50 గంటలకు కొల్లాం చేరుకుటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07124 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 23, 30 తేదీల్లో ప్రతి బుధవారం మధ్యాహ్నం 2:30 గంటలకు కొల్లాం నుంచి బయల్దేరి గురువారం ఉదయం 11:00 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ మద్యలో ఈరైళ్లు చెర్లపల్లి, భువనగిరి, జనగాం, ఖాజీ పేట, వరంగల్లు, మహబూబాబాద్, డర్నకల్, ఖమ్మం, మధిర, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూరు, పాల్ఘాట్, త్రిశూర్, అలువ ఎర్నాకులం, కొట్టాయం, చెంగనచెర్రి, తిరువల్ల, చెంగనూరు, మవెలికెర, కాయకులం, సంస్థానం కోట రైల్వే స్టేషన్‌లలోనిలుస్తాయి. సికింద్రాబాద్ నుంచి కొట్టాయం వెళ్లే నెంబర్ 07125 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 20, 27 తేదీల్లో సికింద్రాబాద్ నుంచి ప్రతి ఆదివారం సాయంత్రం 6:50 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి సోమవారం రాత్రి 9:00 గంటలకు కొట్టాయం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కిట్టాయం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07126 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 21, 18 తేదీల్లో సోమవారం రాత్రి 11:00 గంటలకు కొట్టయాం నుంచి బయల్దేరి, బుధవారం తెల్లవారు జామున 4:00 గంటలకు సికింద్రాబాద్ చేరుకుటుంది. మార్గ మధ్యలో ఈ రైళ్లు చెర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడనడికూడి పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుటూరు, తెనాలి బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలారుపేట, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూరు, పాల్ఘాట్, త్రిశూర్, అలువ, ఎర్నాకులం రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

## వార్తాఫలం

**మేషం:** వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. ప్రయాణ సూచన.

**వృషభం:** ఆకస్మిక సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**మిథునం:** శుభ కార్యాలకు హాజరవుతారు. వృథా ఖర్చులను నియంత్రిస్తారు.

**కర్కాటకం:** వాక్చాతుర్యంతో ముఖ్యమైన పనులు చక్కబెట్టుకుంటారు.

**సింహం:** వ్యతిరేకతలు ఎదురైనా ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కన్య:** వివాదాలకు దూరంగా వుండడం మంచిది. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**తుల:** చిరు వ్యాపారులకు పెట్టుబడులు లాభిస్తాయి. కుటుంబంలో మనస్పర్థలు.

**వృశ్చికం:** ఆరోగ్య సమస్యలుంటాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**ధనుస్సు:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. వ్యాపారులకు పోటీ అధికం.

**మకరం:** ప్రభుత్వ సంబంధమైన పనులు వాయిదా. సంతానాభివృద్ధి సంతృప్తికరం.

**కుంభం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలు. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**మీనం:** వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు. విదేశీ ప్రయాణ సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 63.90కోట్లు

మరణాలు-66.10 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 1016

మరణాలు - 3

**తెలంగాణలో**

తాజా కేసులు- 30

మృతులు -0

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:10/11/22

| | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:160 | DAY - KUIL SERIES Dr No:160 |
| 1st Prize Rs.100000/- 172347 | 1st Prize Rs.100000/- 797468 |
| 2nd Prize Rs.7000/- 21160 | 2nd Prize Rs.7000/- 10469 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00100 12585 16457 20322 45762 | 23130 28430 49396 64436 77943 |
| 57127 61795 71025 71240 95103 | 81397 90089 92634 93152 97187 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1091 1468 2329 3654 4406 4443 6820 | 0491 0612 1140 2308 3390 3546 6234 |
| 7477 9593 9941 | 7267 7664 8210 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1835 2303 2540 4335 4664 6007 7325 | 1935 1737 3087 3439 4978 5148 5522 |
| 7643 8171 8590 | 7520 7535 8790 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0040 1935 4184 5835 6868 7742 9322 | 0011 1663 2752 4313 5884 7200 8805 |
| 0063 2025 4495 6005 6971 7759 9334 | 0176 1898 2890 4600 5893 7333 8830 |
| 0106 2039 4537 6023 6995 7775 9537 | 0340 1994 3158 4722 5934 7556 8851 |
| 0168 2050 4538 6144 7067 7787 9587 | 0353 2013 3244 4768 5993 7729 8919 |
| 0191 2386 4821 6228 7096 7828 9610 | 0463 2016 3296 4911 6053 7755 9136 |
| 0403 2848 4893 6268 7098 7923 9654 | 0547 2131 3431 4980 6097 7798 9409 |
| 0532 2856 4988 6272 7134 8003 9661 | 0549 2160 3531 5023 6135 7982 9470 |
| 0629 3003 5036 6319 7149 8156 9735 | 0641 2163 3542 5042 6300 8147 9604 |
| 0963 3024 5101 6401 7311 8247 9919 | 0725 2341 3886 5173 6345 8207 9810 |
| 1168 3129 5626 6405 7355 8815 9939 | 0751 2505 4057 5279 6657 8213 9812 |
| 1294 3172 5668 6443 7427 8915 | 0784 2527 4130 5445 6754 8413 |
| 1343 3327 5699 6540 7545 9000 | 0865 2662 4168 5446 6755 8480 |
| 1467 3454 5719 6591 7548 9006 | 0941 2669 4213 5504 7014 8561 |
| 1676 3517 5727 6760 7639 9130 | 1046 2687 4220 5625 7025 8650 |
| 1843 3519 5734 6786 7725 9140 | 1645 2732 4250 5665 7163 8764 |

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:10/11/22

| | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:160 | DAY - VAIRAM SERIES Dr No:19 |
| 1st Prize Rs.100000/- 567423 | 1st Prize Rs.50000/- 386742 |
| 2nd Prize Rs.7000/- 54003 | 2nd Prize Rs.7000/- 23016 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01210 12307 13276 26128 26990 | 09339 12100 17174 25262 31484 |
| 36326 38539 43285 59968 67668 | 47962 70447 77869 86011 92360 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1766 3665 3737 4536 4611 5479 6952 | 0502 1881 2981 6177 6277 6356 6534 |
| 8690 9572 9747 | 7312 7877 9704 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0040 0181 0373 1598 2220 4522 6955 | 0426 1439 2671 3107 3773 4511 5258 |
| 7234 7677 9275 | 7624 8568 8601 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0098 1725 2968 4442 5708 7159 8692 | 0330 2052 3596 5471 6799 7469 9358 |
| 0241 1751 3151 4505 5724 7286 8747 | 0456 2064 3599 5509 6829 7496 9382 |
| 0255 1919 3420 4507 5850 7328 8829 | 0457 2128 3672 5558 6854 7526 9387 |
| 0317 1924 3425 4726 5882 7732 8848 | 0512 2168 3901 5665 6887 7844 9446 |
| 0386 1938 3478 4813 5943 7783 8865 | 0663 2333 3909 5713 6930 8204 9496 |
| 0454 1982 3485 4844 5957 7896 9038 | 0695 2372 3916 5812 7041 8215 9535 |
| 0679 2010 3596 4853 6210 7989 9157 | 0800 2412 3966 5845 7102 8322 9613 |
| 0818 2273 3715 4880 6249 8003 9297 | 1146 2428 4186 5970 7142 8384 9672 |
| 1071 2388 3789 4907 6265 8109 9499 | 1150 2707 4596 6038 7163 8469 9701 |
| 1092 2454 3923 5149 6381 8197 9634 | 1368 2754 4846 6095 7207 8562 9711 |
| 1175 2505 3988 5164 6538 8221 | 1397 2918 4853 6118 7210 8581 |
| 1177 2595 4111 5316 6703 8330 | 1535 3119 5194 6358 7247 8693 |
| 1266 2695 4213 5577 6834 8479 | 1664 3220 5311 6517 7269 9037 |
| 1526 2703 4318 5601 6926 8617 | 1846 3246 5364 6518 7395 9087 |
| 1695 2915 4378 5669 7021 8652 | 1901 3529 5393 6792 7446 9289 |

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:10/11/22

| | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:160 | DAY - VISHNU SERIES Dr No:160 |
| 1st Prize Rs.50000/- 825147 | 1st Prize Rs.50000/- 336427 |
| 2nd Prize Rs.7000/- 48920 | 2nd Prize Rs.7000/- 68607 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10905 16232 17723 22980 52894 | 10831 19216 20466 32146 50630 |
| 59426 83533 92893 96127 99858 | 56939 62918 82598 93728 98951 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2617 3201 3672 4133 4139 4571 6737 | 0770 1236 2177 3138 3946 4550 6866 |
| 6797 8651 9672 | 7723 8410 8608 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0743 1397 1764 1807 3625 3747 4273 | 0375 0621 1213 2251 6235 7480 7551 |
| 5442 8997 9887 | 9101 9201 9711 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0024 1721 3499 4973 6438 7732 8501 | 0606 2277 4042 5532 7111 8293 9157 |
| 0109 1818 3567 5027 6476 7781 8656 | 0622 2324 4046 5550 7183 8408 9170 |
| 0516 1847 3813 5081 6591 7894 8695 | 0969 2411 4188 5653 7363 8575 9220 |
| 0567 1983 4070 5174 6806 7906 8718 | 1058 2865 4235 5679 7479 8609 9230 |
| 0608 2054 4124 5195 6887 7934 8937 | 1254 2889 4343 5839 7549 8662 9258 |
| 0622 2113 4159 5340 6920 7948 9193 | 1451 3030 4375 5905 7602 8672 9567 |
| 0731 2436 4243 5347 6951 7976 9492 | 1501 3226 4392 5954 7675 8792 9710 |
| 0813 2465 4248 5436 7127 8039 9730 | 1506 3358 4483 6110 7744 8880 9803 |
| 0840 2801 4323 5448 7171 8055 9740 | 1618 3450 4535 6203 7937 8908 9818 |
| 1233 2839 4500 5601 7242 8072 9747 | 1642 3498 4627 6406 8003 8968 9939 |
| 1280 2967 4684 5835 7305 8190 | 1748 3642 4681 6467 8055 8989 |
| 1420 2969 4727 5991 7373 8250 | 1783 3745 4932 6572 8072 9006 |
| 1480 3243 4735 6263 7383 8271 | 1905 3809 5002 6605 8110 9023 |
| 1513 3302 4831 6389 7534 8358 | 1979 3829 5115 6809 8149 9026 |
| 1661 3485 4891 6403 7659 8361 | 2145 3955 5219 6926 8283 9058 |

### ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:10/11/22

| | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:160 | DAY - DEER SERIES Dr No:160 |
| 1st Prize Rs.100000/- 243873 | 1st Prize Rs.100000/- 742396 |
| 2nd Prize Rs.7000/- 23396 | 2nd Prize Rs.7000/- 24118 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09829 12800 26430 30045 43852 | 13493 15010 18958 23971 46911 |
| 48759 62323 64751 78987 85103 | 61720 79709 83979 84212 89753 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0148 0450 2034 2590 2976 3523 5669 | 2139 2219 2601 3054 4016 4484 5022 |
| 6085 6183 9608 | 6515 7408 8838 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0961 2970 3443 3918 4853 5422 5927 | 0371 1036 2623 2942 3746 3792 5550 |
| 9017 9489 9759 | 6698 6990 9419 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0301 1393 2948 4408 6397 7612 9170 | 0063 1928 3007 4284 6675 7938 9373 |
| 0433 1533 3101 4556 6404 7640 9309 | 0124 1960 3072 4545 6804 7994 9413 |
| 0489 1728 3108 4649 6497 7785 9350 | 0192 2003 3193 4796 7102 8267 9462 |
| 0671 2056 3220 4720 6499 7906 9390 | 0298 2010 3291 4959 7152 8293 9476 |
| 0678 2246 3257 4869 6516 7929 9648 | 0436 2167 3433 5160 7186 8312 9478 |
| 0763 2297 3459 5196 6577 7957 9690 | 0460 2182 3552 5305 7369 8490 9657 |
| 0804 2303 3592 5320 6652 8006 9717 | 0518 2250 3629 5315 7459 8491 9747 |
| 0959 2347 3606 5369 6761 8090 9726 | 0576 2295 3645 5350 7496 8494 9815 |
| 0986 2351 3636 5459 6806 8447 9734 | 0886 2336 3723 5609 7511 8582 9846 |
| 1159 2364 3940 5633 6971 8754 9872 | 0894 2378 3790 5615 7632 8794 9939 |
| 1179 2365 3998 5842 7017 8823 | 0915 2442 3842 5655 7693 8827 |
| 1240 2583 4115 5988 7120 8824 | 0981 2489 3878 5731 7778 8985 |
| 1268 2618 4133 6000 7144 8832 | 1069 2649 3890 5790 7811 9026 |
| 1281 2733 4141 6046 7168 8872 | 1189 2734 4152 6056 7828 9144 |
| 1372 2815 4269 6282 7263 8882 | 1343 2968 4190 6356 7936 9171 |

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:10/11/22

| | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:160 | DAY - MANI SERIES Dr No:19 |
| 1st Prize Rs.50000/- 643308 | 1st Prize Rs.50000/- 822519 |
| 2nd Prize Rs.7000/- 08172 | 2nd Prize Rs.7000/- 02123 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01869 23482 41496 44211 50053 | 12633 36035 46451 46669 53619 |
| 57418 64851 73518 87803 89336 | 54320 57445 63200 73510 93037 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0750 4865 5003 5908 7884 8299 8951 | 0380 0688 0694 0987 1862 2281 3265 |
| 9042 9447 9914 | 4611 9002 9250 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1287 1329 1478 2229 2555 2594 6821 | 0335 0795 4298 5228 7188 7735 7981 |
| 9408 9847 9995 | 8575 8842 9643 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0039 1899 3829 4911 6326 7763 9285 | 0041 1721 3087 4132 5376 7508 8993 |
| 0204 2163 4076 4955 6403 7857 9324 | 0077 1904 3161 4196 5413 7559 9173 |
| 0223 2494 4084 5038 6451 7954 9339 | 0161 1907 3225 4271 5880 7659 9369 |
| 0308 2678 4096 5048 6597 7984 9592 | 0399 1923 3304 4309 5902 7802 9562 |
| 0337 2773 4097 5098 6615 7991 9693 | 0471 1979 3450 4562 6186 8133 9713 |
| 0737 2810 4150 5153 6808 8101 9713 | 0524 2045 3466 4589 6204 8173 9718 |
| 1104 2867 4203 5240 6875 8226 9761 | 1038 2046 3528 4771 6250 8200 9795 |
| 1193 2929 4412 5247 6999 8298 9926 | 1421 2084 3533 4835 6343 8221 9840 |
| 1219 2954 4432 5465 7119 8398 9960 | 1427 2366 3599 4948 6552 8227 9977 |
| 1365 3079 4453 5784 7215 8443 9984 | 1432 2524 3629 5050 6794 8323 9988 |
| 1467 3139 4658 5822 7224 8528 | 1433 2650 3654 5112 6820 8473 |
| 1475 3394 4680 5946 7301 8624 | 1470 2717 3745 5185 7337 8474 |
| 1505 3432 4735 6051 7333 8723 | 1497 2725 3821 5231 7340 8503 |
| 1594 3631 4746 6144 7417 9092 | 1532 2889 4014 5256 7380 8856 |
| 1884 3635 4841 6263 7668 9148 | 1681 2961 4080 5372 7428 8967 |

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:10/11/22

| | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:160 | DAY - LION SERIES Dr No:19 |
| 1st Prize Rs.50000/- 241529 | 1st Prize Rs.50000/- 816635 |
| 2nd Prize Rs.7000/- 63740 | 2nd Prize Rs.7000/- 73136 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17316 28237 28739 39407 41135 | 16331 27377 38528 38743 49560 |
| 52301 63247 74547 85622 96705 | 51124 62388 73949 84989 95434 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0749 2668 3448 4084 5399 5981 6646 | 1165 3148 3224 4212 5252 7058 8006 |
| 7453 7767 8831 | 8385 9023 9057 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1044 2481 3107 3183 3569 4664 5321 | 3004 4198 4329 6065 6243 6896 7572 |
| 5651 7547 8733 | 7763 8125 8418 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0033 1660 2486 4553 5895 6822 8369 | 0152 1881 3294 4343 6265 7347 8705 |
| 0040 1692 2507 4617 6163 6840 8452 | 0201 1915 3385 4520 6425 7427 8727 |
| 0115 1724 2535 4639 6187 7312 8632 | 0328 2079 3410 4658 6447 7766 8783 |
| 0293 1750 2574 4717 6337 7485 8723 | 0461 2081 3450 4818 6457 7782 8843 |
| 0525 1773 2826 4858 6379 7523 8843 | 0603 2136 3451 5010 6762 7805 8971 |
| 0825 1774 2863 4938 6385 7631 8978 | 0639 2168 3480 5017 6832 7985 9084 |
| 0891 1839 3005 5060 6407 7754 9076 | 0653 2269 3545 5146 6835 8063 9234 |
| 0951 1904 3130 5200 6502 7783 9667 | 0693 2300 3692 5150 6840 8080 9321 |
| 0966 1905 3576 5269 6505 7863 9793 | 0734 2535 3695 5335 6915 8086 9500 |
| 1070 1925 3702 5329 6592 7866 9815 | 0885 2622 3992 5435 6985 8355 9732 |
| 1072 2036 3833 5447 6610 7886 | 0933 2653 4026 5606 7051 8361 |
| 1116 2043 3995 5607 6612 7935 | 1541 2740 4039 5764 7128 8423 |
| 1405 2210 4218 5664 6739 8158 | 1543 3035 4113 5949 7219 8620 |
| 1446 2241 4313 5728 6749 8202 | 1664 3094 4160 6117 7228 8629 |
| 1593 2430 4346 5880 6819 8351 | 1810 3137 4323 6218 7313 8675 |

# పునర్వినియోగ రాకెట్ల తయారీకి మలి అడుగు


ఇస్రో సిద్ధం చేసిన ఆర్ఎల్‌వీఎల్‌వీఎక్స్

## మొట్టమొదటి రన్‌వే ల్యాండింగ్‌కి ఇస్రో సిద్ధం

### ఇది మన స్పేస్ షటిల్

**శ్రీహరికోట (తడ), నవంబరు 10 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ పునర్వినియోగ రాకెట్ల తయారీకి మలి అడుగు వేస్తోంది. ఒకసారి ప్రయోగించిన రాకెట్‌లోని పరికరాలు సేకరించి మళ్లీ మరో రాకెట్‌ను తయారు చేసుకోవడానికి ఈ ప్రయోగం ఉపయోగపడుతుందని నమ్ముతున్నారు. రాకెట్ల తయారీలో ఖర్చు తగ్గించుకోవడం ఇందులో ప్రథమ కర్తవ్యంగా ఉంది. ఇస్రో ఇప్పటికి చేపట్టిన వివిధ పరిశోధనలు, ప్రయోగాలలో రీయూజబుల్ రాకెట్ల ప్రయోగాలు కూడా అతి కీలకమైనవి. 2016లోనే శ్రీహరికోట నుంచి ఆర్ఎల్‌వీటీడీ పేరుతో ప్రయోగం నిర్వహించారు. అతి క్షేమంగా సముద్రంలో పడిన తర్వాత షిప్పుల ద్వారా భూమికి చేరవేసి ప్రయోగాన్ని విజయవంతం చేశారు. మళ్లీ ఇప్పుడు ఇటువంటి ప్రయోగాన్ని వేరే విధంగా చేపడుతున్నారు. ఇస్రో ప్రధాన కేంద్రం బెంగళూరుకు సమీపంలోని కర్ణాటక రాష్ట్రం చిత్రదుర్గలో మొట్టమొదటి రన్‌వే ల్యాండింగ్‌కి సర్వం సిద్ధం చేశారు. హెలికాప్టర్ ద్వారా ఆర్ఎల్‌వీటీడీ పరికరాన్ని ఉంచి అంతరిక్షం నుంచి భూమికి క్షేమంగా చేర్చడం ఈ ప్రయోగ లక్ష్యం. హెలికాప్టర్, ఆర్ఎల్‌వీ పరికరం, రన్‌వే, ఇందుకు సంబంధించిన ప్యారాచూట్ల వంటి పరికరాలు అన్నింటినీ సిద్ధం చేసి ఉన్నారు.

వాతావరణం అనుకూలంగా ఉంటే ఏ క్షణంలో అయినా ఈ ప్రయోగాన్ని చేపడతామని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఇప్పటికే ప్రకటించారు. హెలికాప్టర్ ద్వారా 3 నుంచి 5 కిలోమీటర్ల ఎత్తుకు వెళ్లిన తర్వాత ఈ ఆర్ఎల్‌వీటీడీ పరికరాన్ని వదిలిపెడతారు. అది క్షేమంగా సాఫ్ట్ ల్యాండింగ్ కావడం అవసరం. ఇందుకు సంబంధించి విశాలమైన రన్‌వేని ఎన్నుకున్నారు. ఈ రన్‌వేపై ఆ పరికరం ఎటువంటి కుదుపు లేకుండా, పేలకుండా భద్రంగా దిగితే దాన్ని ఒక విజయవంతమైన పరిశోధనగా భావిస్తారు. అనంతరం కూడా రీఎంట్రీ వాహనాల రూపకల్పన కోసం ఇటువంటి ప్రయోగాలను చేపట్టే అవకాశం ఉంది. క్లిష్టమైన సాంకేతిక వ్యవస్థలను సరిచూసుకుంటూ ఈ ప్రయోగాన్ని విజయవంతం చేసేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు సిద్ధంగా ఉన్నారు. దీన్ని ఇండియన్ స్పేస్ షటిల్‌గా కూడా శాస్త్రవేత్తలు అంటున్నారు.

భవిష్యత్‌లో మానవ సహిత ప్రయోగాలకు సైతం ఇటువంటి పరికరాల అవసరం ఉందని చెప్తున్నారు. అంతరిక్షం నుంచి మనుషులను కూడా క్షేమంగా కిందికి తీసుకురావడానికి శ్రీహరికోట రాకెట్ కేంద్రం అన్ని ఏర్పాట్లు చేస్తున్న కారణంగా ఇటువంటి ప్రయోగాల విజయంపై షార్ శాస్త్రవేత్తలు కూడా దృష్టి పెట్టారు. అన్నీ అనుకూలిస్తే మన షార్ నుంచి విరివిగా ప్రయోగిస్తున్న పీఎస్ఎల్‌వీ, జీఎస్ఎల్‌వీ వంటి రాకెట్లలోనూ ఈ పరికరాలను వినియోగించే అవకాశం ఉంది. ఆర్బిటల్ రీఎంట్రీ వెహికల్ (ఓఆర్‌వీ)లను మన రాకెట్లలో అమర్చి ప్రయోగించడం మరెంతో దూరంలో లేదని, అయితే ప్రస్తుతం చిత్రదుర్గలో జరిగే ఈ హెలికాప్టర్ ప్రయోగం విజయవంతం కావాలని కోరుకుంటున్నారు.



## వసంతమండపంలో గోపూజ

**తిరుమల, నవంబరు 10ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో పుణ్యక్షేత్రం తిరుమల కొండపై ఉన్న వసంతమండపంలో గురువారం గోపూజ శాస్త్రోక్తంగా జరిగింది. విష్ణుపూజల్లో భాగంగా గోశాలలోని గోమాతలను వసంత మండపం తరలించి ఇక్కడ వేదోచ్చరణల మధ్య గోమాతలకు పసుపు రాసి, కుంకుమ బొట్లు పెట్టి, పూలమాలలతో అలంకరించారు. కర్పూర హారతులిచ్చారు. నైవేద్యం,దాణా తినిపించారు. హిందూ సనాతనధర్మంలో గోమాతకు ఎంతో ప్రాధాన్యత ఉంది. గోపూజ ముక్కోటి దేవతల పూజాఫలంతో సమానమని అన్నారు. ముందుకు కార్తీకమాస విష్ణుపూజా సంకల్పం చేసి శ్రీసూక్తం, విష్ణుపూజా మంత్ర పఠనం చేశారు. ఆ తరువాత స్వామి అమ్మ వార్లకు తిరువారాధన చేశారు. తరువాత భక్తులు గోప్రదక్షణ చేశారు .

## ఏఎన్‌యులో నైపుణ్య కళాశాల ప్రారంభం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు 10, ప్రభాతవార్త:** వర్సిటీలో ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో గురువారం ఇంజనీరింగ్ కళాశాలలో నైపుణ్య కళాశాలను వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ ప్రారంభించారు. ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి ఎంతో ఉన్నత లక్ష్యంతో తీసుకొచ్చిన నైపుణ్య కళాశాలను ఏఎన్‌యులో ఏర్పాటుచేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కళాశాలలో ఉచితంగా విద్యతో పాటు నైపుణ్యాలు, పెంచుకోవాలన్నారు. ఇక్కడ అందించే ప్రొడక్ట్ డిజైన్ ఇంజనీరింగ్, ఆటోమేటివ్ ఆడిక్టివ్ మానుఫ్యాక్చరింగ్ ఇంజనీరింగ్ కోర్సులను ఇక్కడ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏపిఎస్ఎస్‌డిసి డైరెక్టర్, ఎండి, సిఇఓ సత్యన్నారాయణ మాట్లాడుతూ వర్సిటీలో ఏర్పాటు చేసిన కళాశాల నాల్గోదన్నారు. ఈకార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిద్దయ్య, ఎస్పిఓసి తౌసిఫ్ అహ్మద్, డాక్టర్ గోపీకృష్ణ, భారతీ పాల్గొన్నారు.

## విపక్షాలు ప్రభుత్వంపై బురద చల్లేందుకు పడరాని పాట్లు

### సజ్జల రామకృష్ణారెడ్డి



**విజయవాడ,నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విపక్షాలు ప్రభుత్వంపై బురద చల్లేందుకు పడరాని పాట్లు పడుతునా న్నయని ఏపీ ప్రభుత్వ సలహదారులు,వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు.ప్రభుత్వాన్ని ప్రజల్లో అప్రతిష్ట పాలు చేసేందుకు నెల రోజులుగా పనిగట్టుకుని విషప్రచారం చేస్తున్నాయన్నారు.గురువారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ విశాఖ గర్జన రోజునే ఉద్దేశ పూర్వకంగా ఆ నగరానికి వచ్చారన్నారు. ఒక పథకం ప్రకారం గర్జన అనంతరం తిరిగి వెళ్ళుతున్న మంత్రులు,ఇతర ప్రజా ప్రతినిధుల మీద ఉద్దేశ పూర్వకంగా దాడులు చేయించారన్నారు. గందరగోళ వాతావరణం సృష్టించి రాజకీయ డ్రామాకు తెరతీసారన్నారు.ఈ అంశాన్ని కావాలనే పనిగట్టుకుని వక్రీకరించి తనకు అనువుగా మార్చుకునేందుకు పవన్ విఫలయత్నం చేసి భంగపడ్డారన్నారు. గత నెలరోజులుగా రాష్ట్రంలో ఏం జరుగుతుందో మనం చూస్తున్నామన్నారు. వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని కూలుస్తామంటూ ప్రగల్భాలు పలుకుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వాన్ని కూల్చేందుకు తెగ తాపత్రయపడుతున్నారన్నారు. ఇప్పటంలో వాస్తవానికి భిన్నంగా తెలుగుదేశం, జనసేన అనవసర రాద్ధాంతం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వ ఆక్రమణలను కూల్చాలా? వద్దా? ఏమీలేని దాని గురించి సినిమా స్క్రిప్ట్ రాస్తున్నారన్నారు.ఇప్పటంలో పవన్ ఎందుకు ఆవేశపడ్డారో ఎందుకు అలా ప్రవర్తించారో అర్థం కావడం లేదన్నారు.ఈ విషయంలో ఆయనకైనా అవగాహన ఉందా అన్నారు. రాష్ట్రంలో ఏదో జరిగిపోతుందన్నట్లు క్రియేట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. చంద్రబాబు హయంలో మాయబజార్ చూపించారన్నారు. ఆయన పాలనలో రాష్ట్రంలో అంతా కరువే, అవసరం లేకున్నా చారిత్రక కట్టడాలు, దేవాలయాలు, ఆఖరికి మహాత్మాగాంధీ విగ్రహం వరకు కూల్చివేసారన్నారు.అప్పటికే రాజకీయాల్లో చురుగ్గా, చంద్రబాబుకు దత్తపుత్రునిగా ఉన్న పవన్ కల్యాణ్ ఎందుకు మాట్లాడలేదన్నారు. రోడ్‌షోలంటూ వెళ్లి ప్రజాస్పందన లేకపోవడంతో చంద్రబాబు నందిగామలో రాయి డ్రామా ఆడారన్నారు.

ఇప్పటంలో ఏ ఇంటి గోడ కూల్చ లేదన్నారు. ఇప్పటికి పవన్ చంద్రబాబు సంచాలకత్వంలో కొత్త నాటకాన్ని రక్తికట్టించేందుకు ప్రయత్నించారన్నారు. సిఎం జగన్ పాదయాత్ర, ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన వాగ్దానాల్లో 95శాతం అమలు చేసారన్నారు. మిగిలిన వాటిని అమలు చేసేందుకు ఉన్న అంశాలన్నింటి పరిష్కరిస్తున్నారన్నారు.జగన్ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన వాగ్దానాలను నూటికి నూరుశాతం పూర్తి చేస్తారన్నారు.తమ ప్రభుత్వం నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తోందన్నారు.ప్రజలకు తమ ప్రభుత్వం పట్ల అత్యంత విశ్వాసంతో ఉన్నారన్నారు.జగన్ మాటలకు పరిమితమయ్యే మనిషికాదన్నారు. ఆయన చెప్పింది చేసి చూపించారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయ పునాదుల పరిస్థితిని పరిశీలించండి

### పురావస్తు,ఐఐటి అధికారులకు ఎంపి సూచన


తిరుపతి ఎంపి మద్దెల గురుమూర్తికి పలు అంశాలను వివరిస్తున్న నిపుణులు

**శ్రీకాళహస్తి, నవంబరు 10 ప్రభాతవార్త:** పంచభూత లింగాల్లో వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి కొంగుబంగారంగా వరాలిస్తున్న దివ్యక్షేత్రం తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరాలయం. ఈ ఆలయానికి సంబంధించిన పై కప్పు నుంచి ఉరుపులు ఇటు అధికారులను, అటు పాలకులను కలవర పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వికె సాగర్‌బాబును తన కార్యాలయానికి రపించి తిరుపతి పార్లమెంటు సభ్యుడు మద్దెల గురుమూర్తి ఆలయ నిర్మాణానికి సంబంధించి పురావస్తుశాఖ, ఐఐటి నిపుణులతో సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా పలు కీలక అంశాలను చర్చించారు.

**పురాతన ఆలయ పరిరక్షణే లక్ష్యంగా . . .**

చోళ,పల్లవ రాజుల కాలంలో నిర్మించిన దక్షిణ కాశిగా ప్రసిద్ది చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయం పై కప్పు ఉరుపుతో పురాతన ఆలయ పరిరక్షణే లక్ష్యంగా నిర్ణయాలు తీసుకుంటామని ఎంపి గురుమూర్తి వివరించారు. వాయులింగేశ్వరుడు శ్రీకాళహస్తీశ్వరుడుగా వెలసి పూజలందుకుంటున్నాడని వివరించారు.తన నియోజకవర్గంలో ఇటు శైవ, అటు వైష్ణవ పుణ్యక్షేత్రాలు వెలసి ఉండటం తన అదృష్టమన్నారు. అయితే ఇటీవల శ్రీకాళహస్తీశ్వరాలయం పై కప్పు నుంచి లీకేజీ రావటంతో మూడు సార్లు మర్మత్తులు చేసినా బాగు పడక పోవటంతో ప్రస్తుత పాలకులు మరమ్మత్తులకు చొరవ చూపుతున్నారు.ఈ నేపథ్యంలో తిరుపతి పార్లమెంటు సభ్యుడు న్యూఢిల్లిలో పురావస్తుశాఖ అధికారులతో చర్చించారు, గురువారం తన ఛాంబర్‌లో అధికారులతో పాలకమండలి ఛైర్మెన్‌తో సమీక్ష జరిపారు.ఎంపి మాట్లాడుతూ ఇక్కడ గతంలో శ్రీకృష్ణదేవరాయలచే నిర్మించిన విజయయాత్రలో భాగంగా రాజగోపురం సంఘటన పునరావృతం కాకుండా ముందు జాగ్రత్త చర్యలు ఎంతో అవసరమని ఎంపి అధికారులకు సూచించారు. ఆలయానికి సంబంధించిన పునాదుల పరిస్థితి, ఆలయ పరిసరాల్లో ఏర్పడుతున్న పగుళ్ల వల్ల నీరుదిగి పునాదులు బలహీనమయ్యే ప్రమాదం ఉందా? అనే కోణంలో క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఈ సందర్భంగా వాటర్‌సీజేజి వల్ల పురాతనమైన శ్రీకాళహస్తీశ్వరాలయంలోశిల్ప సంపద దెబ్బతినకుండా కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు.ఈ సందర్భంగా ఇంజనీరింగ్ విభాగం అధికారులు వాటర్‌సీపేజి ఎలాఅరికడతారో ఎంపి గురుమూర్తికి వివరించారు.అందరూ సమన్వయంతో పని చేసి పురాతన కళాఖండాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.ఈ సమావేశంలో తిరుపతి ఎంపి మద్దెల గురుమూర్తి, ఆలయ ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,దేవాదాయశాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్, ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు,ఆర్కాలజీ డెప్యూటీ డైరెక్టర్,టెక్నికల్ ఆర్కియాలజీ,మ్యూజియమ్స్ ఆర్.శివకుమార్,చీఫ్‌ఇంజనీర్ సుసర్ల శ్రీనివాస రావు, తిరుపతి ఐఐటి ప్రొఫెసర్ ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## లడ్డూల 'గిల్లుడు' లేదే!

### ప్రసాదం పరిమాణం, బరువుపై అపోహలెందుకో?

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటి ప్రాధాన్యత,పవిత్రత కలిగిన లడ్డూప్రసాదాన్ని భక్తులు ప్రియంగా స్వీకరిస్తారు. ఇప్పుడు ఆ లడ్డూల పరిమాణం, బరువులో తేడా ఉందంటూ ఓ భక్తుడు ఏకంగా సోషల్‌మీడియాలో అసత్య ప్రచారం చేయడంతో తిరుమల,తిరుపతిలోనేగాక దేశవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది. లడ్డూప్రసాదాన్ని భక్తులు ఎంతో విశ్వాసంతో, ప్రియంగా భావిస్తారు.తిరుమల లడ్డుప్రసాదానికి ఉన్న ప్రత్యేకత ప్రపంచంలో ఏ ఆలయంలో ప్రసాదానికి లేదంటే అతిశయోక్తి లేదు. టిటిడి లడ్డుకు ప్రత్యేక పేటెంట్ కలిగి ఉంది. ఈ తరహా లడ్డూలను ఎవ్వరూగానీ, ఎక్కడగానీ తయారు చేయలేరు. బూందీతోబాటు జీడిపప్పు, ఎండుద్రాక్ష, యాలకులు, కుంకుమపువ్వు, ఆవునెయ్యి,కలకండ పలుకులు తదితర ముడిపదార్థాలు వినియోగిస్తారు. దీంతో శ్రీవారి లడ్డుకు మరింత విశిష్టత సంతరించుకుంది. ఒకప్పుడు 2రూపాయలు ఉన్న లడ్డూ ధర ప్రస్తుతం 50రూపాయలకు చేరింది. ప్రస్తుతం రోజులో సరాసరి 90వేలమంది వరకు భక్తులు వెంకన్నను దర్శించుకొంటుండగా, రోజువారీగా 4లక్షలవరకు లడ్డూలను భక్తులు కొనుగోలు చేస్తుండటం వెంకన్న ప్రసాదానికి ఉన్న పవిత్రత, మహత్యం అర్థమవుతుంది. భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరుగుతున్న తరుణంలో అదనపు లడ్డూలను తయారుచేసే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం కార్యాచరణ చేపట్టింది. చిన్నలడ్డూలుగా పిలువబడే ఈ లడ్డూల బరువు 160గ్రాముల నుంచి 180గ్రాముల వరకు ఉంటుంది. రెండు దశాబ్దాల క్రిందట వరకు లడ్డూల గిల్లుడు ఉండేదనే ఆరోపణలు వినిపించాయి. లడ్డూబరువుకూడా తగ్గేదని భక్తులు అప్పట్లో దుమారం చేశారు. అయితే వీటన్నిటికీ తిరుమల తిరుపతి దేవస్థానం ఉన్నతాధికారులు చెక్‌పెడుతూ పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేస్తూ స్వామివారి ప్రసాదం తయారీ పోటు నుంచి లడ్డూ వితరణ శాలకు చేరుకునే వరకు పారదర్శకంగా వ్యవహరిస్తోంది. స్వామివారి లడ్డూపోటు నుంచి లడ్డూలు తయారైనవి తయారైనట్లు స్టీల్ ట్రేలలో వితరణశాలకు పూర్తిగా సిసి కెమెరాల నిఘాలో తరలిస్తారు.

తరలించిన లడ్డూలు ఏ రోజువి ఆ రోజు అమ్ముడుపోతున్నాయి. కొన్నితాజాలడ్డూలు ట్రేలలో అతుక్కుపోయిన అరకొర తప్ప మిగిలినవి బరువులోగానీ, పరిమాణంలోగానీ ఎలాంటి వ్యత్యాసాలు ఉండవు. ఈ మధ్య కాలంలో లడ్డూ వితరణ శాలలో విధులు నిర్వహించే కాంట్రాక్టు సిబ్బంది కూడా ఎంతో సేవాభావంతో వ్యవహరిస్తున్నారు. అలాంటిది తాజాగా ఓ భక్తుడు సోషల్ మీడియాలో చేసిన అసత్య ఆరోపణలపై టిటిడి అధికారులు స్పందించారు.

లడ్డూప్రసాదం భక్తులకు అందించే విషయంలో ఎక్కడా ఎలాంటి రాజీలేకుండా పారదర్శకతతో పనిచేస్తున్నట్లుతెలిపారు. ఇలాంటి అసత్య ఆరోపణలను భక్తులు నమ్మవద్దని టిటిడి విజ్ఞప్తి చేసింది.


నాడు-నేడు కార్యక్రమం ద్వారా ఆహ్లాదకరంగా రూపుదిద్దుకున్న పాఠశాలలు

## అందరికీ విద్య లక్ష్యంగా ప్రభుత్వం పని తీరు

**సచివాలయం, నవంబరు 11, ప్రభాతవార్త:** అందరికీ విద్య లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన విద్యాభివృద్ధి కార్యక్రమాలు భారతదేశంలోనే మంచి పొందాయి. నాడు నేడు, అమ్మఒడి, గోరుముద్ద, జగనన్న విద్యా కానుక వంటి పథకాలతో గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్యపై మక్కువ పెంచి విద్యాభివృద్ధికి తోడ్పాడునందిస్తుంది.

దీంతో డ్రాపౌట్స్ తగ్గి చేరికలు పెరిగి పోవడంతో నాడు-నేడు పథకం ద్వారా మౌళిక వసతులు కల్పించి విద్యార్థులను ఆకర్షిస్తున్నట్టు తెలియవచ్చింది. విద్యార్థుల సామర్థ్యాలను పెంచి సాంకేతికతను జోడించి పోటీతత్వాన్ని పెంచే విధంగా పాఠశాల విద్య నుంచే ప్రణాళికబద్ధంగా తరగతులు నిర్వహిస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలతో ఆంగ్ల మీడియం విద్యా వ్యవస్థను పటిష్టం చేస్తూ గ్రామీణ ప్రాంతాల పేద విద్యార్థులకు అందించడంలో విజయవంతం అయింది.

2017-19 మధ్య కాలంలో దేశంలో 6వ ర్యాంకులో ఉన్న ఏపీ విద్యా విధానం 2020-21 ప్రథమ స్థానం సాధించడం ప్రభుత్వ పని తీరు తెలియజేస్తుంది. అంతర్జాతీయ విద్యా ప్రమాణాలు అందేలా బైజూస్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని సీబీఎస్ఈ విద్యా విధానాన్ని అమలు చేస్తూ విద్యా వ్యవస్థను తీర్చి దిద్దడంలో విద్యా శాఖ పనితీరును పలువురు అభినందిస్తున్నారు. రానున్న పదేళ్లలో ఏపీ గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం దేశ విదేశాల్లో మంచి గుర్తింపును తెచ్చుకోవాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పనిచేస్తుందని కేంద్ర ప్రభుత్వం అభిప్రాయపడుతూ ప్రశంసలు అందించింది.

## ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా కొమ్మినేని బాధ్యతలు


ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న మంత్రి కొమ్మినేని,పక్కన మంత్రులు అంబటిరాంబాబు, వేణుగోపాల్ తదితరులు

**విజయవాడ,నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు (కెఎస్ఆర్) గురువారం అకాడమీ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు.కొమ్మినేని శ్రీనివాసరావును ప్రభుత్వం ఇటీవల ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా నియమించింది.పలు ప్రచురణ,ప్రసార మాధ్యమాల్లో గుర్తింపు పొందిన జర్నలిస్టుగా శ్రీనివాస్ పనిచేసారు.

కొమ్మినేని నేడు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. తనపై ఎంతో నమ్మకం,అపార అభిమానంతో ప్రెస్ అకాడమీ బాధ్యతలు అప్పగించిన సీఎం జగన్‌కు కృతజతలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు అంబటి రాంబాబు, శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, శాసనమండలి సభ్యులు ఉమ్మారెడ్డి వెంకటేశ్వరరావు, డొక్కా మాణిక్య వరప్రసాద్, అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు,తెలుగు,సంస్కృతం అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి తదితరులు మాట్లాడుతూ కొమ్మినేని పాత్రికేయరంగానికి అందించిన సేవలు అపూర్వమన్నారు.విలువలతో నిబద్ధతతో ఆయన వ్యవహరించారన్నారు.ఆయనలోని ఈ విశేష గుణాన్ని గమనించినందునే సీఎం జగన్ కేబినేట్ హోదాతో కూడిన ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా సీఎం జగన్ నియమించారన్నారు.

కొమ్మినేని అకాడమీ చైర్మన్‌గా సీఎం జగన్ తనకు అప్పగించిన బాధ్యతలను నిర్వర్తిస్తారనే ఆకాంక్షను వ్యక్తం చేసారు. సమాచార పౌర సంబంధాల శాఖ కమీషనర్ తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ మీడియా,అంతరాష్ట్ర వ్యవహారాల సలహాదారు దేవులపల్లి అమర్, ఏపీ మహిళా కమీషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ, ప్రెస్ అకాడమి కార్యదర్శి బాలగంగాధర్ తిలక్ పలువురు జర్నలిస్టు సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని కొమ్మినేని శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపారు.

# నేడు గుంటూరులో మైనారిటీ సంక్షేమ దినోత్సవం

## హాజరుకానున్న సిఎం జగన్

### శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో భారీ ఏర్పాట్లు


గుంటూరులోని శ్రీవెంకటేశ్వర విజ్ఞానమందిరంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న డిప్యూటీ సిఎం అంజాద్ బాషా

**గుంటూరు, నవంబరు 10, ప్రభాతవార్త ప్రతినిధి:** స్వాతంత్ర్య సమరయోధుడు భారత దేశ తొలి విద్యాశాఖా మంత్రి మౌలానా అబుల్‌కలామ్ ఆజాద్ 135వ జయంతి సందర్భంగా శుక్రవారం గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరలో నిర్వహించే రాష్ట్రస్థాయి మైనారిటీల సంక్షేమ దినోత్సవం, జాతీయవిద్యా దినోత్సవంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు పర్యవేక్షణలో ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. గురువారం డిప్యూటీ సిఎం అంజాద్ బాషా, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్, రాష్ట్ర మైనారిటీల సంక్షేమ శాఖ డైరెక్టర్ కిశోర్ కుమార్, నగరపాలకసంస్థ కమిషనర్ కీర్తి చెరుకూరి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, గుంటూరు మేయర్ కావటి మనోహర్‌నాయుడు, ఎమ్మెల్యేలు ముస్తఫా, మద్దాళి గిరిధర్, ఉర్దూ అకాడమీ చైరమన్‌నదీమ్ అహ్మద్‌తో కలిసి మంత్రి అంజాద్ బాషా పరిశీలించారు.

**మైనారిటీల సంక్షేమానికి సిఎం జగన్ కృషి: డిప్యూటీ సిఎం అంజాద్ బాషా**

రాష్ట్రంలోని మైనార్టీలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చేసేందుకు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషిచేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి, మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి ఎస్‌బి అంజాద్ బాషా అన్నారు. గురువారం గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం వద్ద మైనారిటీల సంక్షేమ దినోత్సవంలో రాష్ట్ర సిఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొననున్నందున అక్కడి సిఎం పర్యటన ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు.

ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దివంగత సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి మైనారిటీల సంక్షేమం కోసం పెద్దపీట వేశారని, నేడుసిఎం జగన్ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అన్ని సంక్షేమ కార్యక్రమాలను, రాజకీయంగా ఎదుగుదలకు మైనారిటీలకు అవకాశం కల్పిస్తున్నారన్నారు. మైనారిటీ వర్గానికి చెందిన తనకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వటంతోపాటు రాష్ట్రస్థాయిలోసలహదారులుగా, చైర్మన్లుగా, డైరెక్టర్లుగా నియమించటం జరిగిందన్నారు. గుంటూరులో శుక్రవారం జరిగే మైనారిటీల సంక్షేమ దినోత్సవంలో మైనారిటీ వర్గాల ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ సజీలా, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖాధికారి ఘని మహమ్మద్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**పల్నాడు జిల్లాలో స్పైసెస్ పార్కును ప్రారంభించనున్న సిఎం జగన్**

మండల పరిధిలోని వంకాయలపాడు, మైదవోలు పంచాయితీల పరిధిలోని స్పైసస్ పార్కును శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ప్రారంభించనున్నారు. ఐటిసి కంపెనీ నూతనంగా స్పైసస్ ప్రాజెక్టును నెలకొల్పింది. ఇదిలా ఉండగా, అదే ప్రాంగణంలోనే ఐటీసీ ఏర్పాటుచేసిన ఫొటో ఎగ్జిబిషన్ తిలకించి కంపెనీ గుర్తించిన సుమారు వందమంది రైతులతో సమావేశం కానున్నారు.

**గుంటూరు వైద్యకళాశాలలో పైలాన్ ఆవిష్కరణ**

గుంటూరు నగరం నుంచి ఎందరో నిష్ణాతులైన వైద్యుదలను యావత్‌భారతదేశానికి అందించిన గుంటూరు మెడికల్ కళాశాల స్థాపించి 75 సంవత్సరాలు అయినందుకు కళాశాల ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటుచేసిన పైలాన్‌ను శుక్రవారం సిఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరిస్తారు.

వార్త

శిక్ష లేని తప్పు చేయగలవాడు రాజకీయవేత్త.
–ఉమాపతి పద్మనాభశర్మ

# గిట్టుబాటుకాని సేద్యం!

అదునెరిగి సేద్యం చేయాలి,పదునెరిగి విత్తనం వేయాలి. ఈసూత్రాన్ని ఆచరించాలంటే అవసరమైన వనరులు ముందుగానే సమకూర్చుకోవాలి. ఈ విషయం తెలియని రైతులు ఉండరు. అధికారులకు కూడా ఈ సంగతి స్పష్టంగా తెలుసు. అందుకే వ్యవసాయ సీజన్ ఆరంభంతోనే వనరులను సమకూర్చుకోవడంలో రైతులు ముమ్మరం చేస్తారు. ఎందుకోఏమోకానీ అధికారయంత్రాంగం మాత్రం సకాలంలో రుణాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందివ్వడంలో విఫలమవుతూనే ఉంది. రుణాలు ఇస్తున్నాం, లక్ష్యాలు నిర్ణయించాం, ఎరువులు పుష్కలంగా ఉన్నాయి, విత్తనాలకు కొరత లేదంటూ ప్రకటనల మీద ప్రకటనలు గుప్పిస్తూనే ఉంటారు.అందుకు ఎంతో ముందుగా ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్తుంటారు. ఖరీఫ్‌కు సంబంధించి రోహిణికార్తెకు ఎంతో ముందునుండే సమావేశాలు, సమీక్షలు జరిపి లక్ష్యాలు నిర్దేశిస్తారు. ఎన్నివేల కోట్ల రుణాలు ఇవ్వబోయేది ప్రకటిస్తారు. ఇదంతా యేటా జరిగే తంతే.ఈ యేడాది కూడా ఏమాత్రంలోపంలేకుండా పూర్తి చేశారు. కానీ ముఖ్యంగా రుణాల విషయంలో మాత్రం బ్యాంకర్లు అధికారుల సలహాలను అంతగా పట్టించుకున్నట్టు కన్పించదు. బుక్‌అడ్జెస్ట్‌మెంట్‌తోనే అంకెల గారడీతో కాలం గడుపుతారు. ఇక రుణమాఫీ అనేది రైతులకు అర్థంకానీ సమస్యగా తయారైంది. ఎప్పుడు చేస్తారో, ఎలా చేస్తారో చెప్పేవారు ఉండరు. దీంతో ఆ రుణమాఫీ వస్తుందనే ఆశతో అప్పులు కట్టకపోవడంతో వడ్డీలు పెరిగిపోతున్నాయి. మళ్లీ అప్పులు ఇవ్వరు. ఇక తప్పని పరిస్థితుల్లో ప్రైవేట్ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పుతెచ్చి చెల్లించలేక సకల అవస్థలు పడుతున్నారు. ప్రైవేట్ వ్యాపారులను కట్టడిచేయడం మంచిదే. కానీ అమ్మపెట్టదు, అడుక్కోనివ్వదు అన్నట్టు ప్రభుత్వపరంగా రుణాలు ఇప్పించలేకపోవడం ప్రైవేట్ అప్పులు దొరక్కపోవడంతో రైతుల పరిస్థితి దారుణంగా తయారవుతున్నది. ఒకనాడు సహకార సంఘాలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండేవి. దీర్ఘకాలిక, స్వల్పకాలిక పంటరుణాలు అందించేవి. వాటిలో రాజకీయ జోక్యం పెరిగిపోవడంతో సహకార వ్యవస్థ అస్తవ్యస్తమైపోతున్నది. ఇక ఎరువుల పంపిణీ దుర్భరంగా తయారవుతున్నది. నిబంధనల ప్రకారం నిర్ణీత ధరల కంటే ఎక్కడైనా ఎక్కువ అమ్ముతున్నట్లు తమదృష్టికి వస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు పదేపదే చెబుతున్నా అవేమీ పాటించడం లేదు.మరొకపక్క కూలీల కొరత తీవ్రమైంది. ఉపాధిహామీ పథకం ఏమేరకు ఎవరికి ఉపయోగపడిందో కానీ వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపింది,చూపుతున్నది. ఇలాంటి కష్టాలు ఎన్నో దాటుకొని, ఈసారి ఖరీఫ్‌లో అతివృష్టిని తట్టుకొని పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడంలో రైతులకు కష్టాలు తిరిగి ఆరంభమయ్యాయి. ఒకపక్కవర్షాలు వస్తున్నాయనే భయంతో, మరొకపక్క కోతులతో ఎదురవుతున్న ఇబ్బందులు భరిస్తూ ధాన్యాన్ని అమ్ముకునేందుకు సకల అవస్థలు పడుతున్నారు. ఈ ధాన్యాన్ని ఎంత తొందరగా అమ్ముకొని, డబ్బులు వస్తే మళ్లీ రబీ పెట్టుబడికి సిద్ధం కావాల్సి ఉంటుంది. ఇందులో జాప్యం జరిగితే రబీ సాగుపై ఆ ప్రభావం పడుతుందనే ఆందోళనలు రైతుల్లో వ్యక్తమవుతున్నది. ధాన్యాన్ని మీన మేషాలు లెక్కపెట్టకుండా యుద్ధప్రాతిపదికపై కొనుగోలు చేసి డబ్బులు సకాలంలో రైతులకు అందించగలిగితేనే రబీ సాగు అదునులో మొదలవుతుందని రైతులు అభిప్రాయ పడుతున్నారు.ఇక గిట్టుబాటుధర అనేది రైతులకు అందని ద్రాక్షపండుగా తయారైంది. ప్రధానంగా గత రెండుమూడు దశాబ్దాలుగా పాలకులు అనుసరిస్తున్న అస్తవ్యస్త విధానాల వల్ల వ్యవసాయం గిట్టుబాటు కాకుండాపోయింది. రైతుల వద్ద సరుకులు ఉన్నప్పుడు ధరలు పాతాళలోకానికి చేరుకొంటాయి.దళారుల వద్దకు చేరుకోగానే ఆకాశానికి ఎగబాకుతాయి.నిన్న మొన్నటి వరకు కిలో అరవైరూపాయలు పైగా పలికిన టమోట ధరలు ఇప్పుడు ఒక్కసారిగా పడిపోయాయి.కర్నూల్ జిల్లా పత్తికొండ హోల్‌సేల్ మార్కెట్లో బుధవారం కిలోకు కేవలం రెండురూపాయలకు పడిపోయింది.దీంతో వేలాదిరూపాయలు పెట్టుబడి పెట్టి పండించిన పంటను రెండురూపాయలకు అమ్ముకోలేక ఆ అన్న దాతలు రోడ్లపై పారబోశారు.వాస్తవంగా చూస్తే తొమ్మిదో దశకంలో వ్యవసాయరంగ సంక్షోభం మొదలై రైతుల ఆత్మహత్యలకు అంకురార్పణ చేసిందని చెప్పొచ్చు. మన దేశంలో1991లో ప్రారంభమైన నూతన ఆర్థిక విధానాలు, ఆర్థికసంస్కరణలు సరళీకరణ వ్యవసాయ రంగాన్ని తీవ్రంగా సంక్షోభంలోకి నెట్టాయి. రైతులు యేటా పంటల మీద ఆశలతో వేలకువేలు అప్పులు తెచ్చి పంటచేతికి రాకపోవడం వచ్చినా గిట్టుబాటు ధర లభించకపోవడంతో అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నారు. ముఖ్యంగా పెట్రోల్, డీజిల్ ధరలు దారుణంగా పెరగడంతో అన్నిరకాల వ్యవసాయోత్పత్తుల ఉత్పాదక ధరలు ఆకాశాన్ని అంటాయి. యేడాదికియేడాది పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. పంటను మార్కెట్‌కు తరలించాలంటే రవాణా ఛార్జీలే రైతులకు మోయలేని భారంగా పరిణమిస్తున్నాయి. గతంలోఎకరాకు నాలుగువేల రూపాయల లోపలే నాట్లు వేసేందుకు ఖర్చు అవుతుందంటే ఇప్పుడు తొమ్మిదివేలకు పెరిగిపోయింది. ఎరువుల ధరలు ఊహించని విధంగా కొండెక్కాయి. దీనికి తోడు అవగాహన లేక అవసరాని కంటే మించి ఎరువుల వాడకం కూడా పెరిగిపోతున్నది. రైతుల్లో ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడడంలో మెలుకువలు అందించడంలో వ్యవసాయశాఖ విఫలమవుతున్నది. ఇలాంటి కారణాలు ఎన్నో కలిసి వ్యవసాయరంగాన్ని నష్టాల ఊబిలోకి నెడుతున్నది. ఏదిఏమైనా రైతులపై నేతలు మాటల్లో వొలుకబోస్తున్న ప్రేమలో పదోవంతు ఆచరణలో చూపిస్తే వ్యవసాయ రంగాన్ని గట్టెక్కించడం పెద్ద కష్టం కాకపోవచ్చు.

మారడం ఎంత కష్టమో అనుభవపూర్వకంగా తెలుసుకుంటే, ఇతరుల్ని మార్చడంలో నీవెంత సఫలత సాధించగలవో నీకు సులువుగా అర్థం అవుతుంది.



ఆల్బర్ట్ హెచ్ గ్లాసో

తెలివి తక్కువ వారు తమకు అనుకూలంగా సమాజాన్ని మార్చాలని చూస్తారే కాని, దానికి అనుగుణంగా మారడానికి ప్రయత్నించరు.



ఏంగెల్స్

# సత్వర న్యాయసేవే సర్వోన్నతం

**నేడు ఈన్యాయస్థానాలు గుట్టలు గుట్టలుగా పెరిగిపోయినా, పెండింగ్ కేసులతో న్యాయసేవల్లో జాప్యం జరుగుతుంది. బాధితులకు, కక్షిదారులకు న్యాయాన్ని అందించడంలో జాప్యంజరిగి బాధితుడికి అనుకూలంగా తీర్పువచ్చినప్పటికి అది ముమ్మాటికీ జాప్యంవల్ల జరిగిన అన్యాయంగానే పరిగణించాలి. మరోపక్క రోజురోజుకు పెరిగిపోతున్న కేసులు,అందులో తీర్పుఆలస్యం మూలంగాకక్షిదారులకు సత్వరమే న్యాయం అందించడంలేదని కొందరువాపోతున్నారు. దేశంలో నానాటికి పెరుగుతున్న జనాభా, కొత్తగావస్తున్న ఎన్నోచట్టాలు, మరెన్నో రాజకీయకోణాల పర్యవసానంగా న్యాయస్థానంలో కేసులు కుప్పలుకుప్పలుగా పెరిగిపోతున్నాయి.కానీ దీనికి అనుగుణంగా కోర్టుసిబ్బంది, వసతులు మాత్రంపెరగడం లేదు.అరకొర సిబ్బందితో న్యాయవ్యవస్థ సామాన్యుల న్యాయానికై ఉక్కిరిబిక్కిరి అవుతుంది.**

డా.ఎ.కుమారస్వామి

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలహక్కులను, రాజ్యాంగ పరిరక్షణకు న్యాయస్థానాల పనితీరు గీటురాయి. ప్రభుత్వాలు, సంస్థలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉండే చట్టాలను నిర్వీర్యం చేయడంలో న్యాయస్థానాల తీర్పులు ఎంతో హర్షణీయం. బ్రిటీష్ కాలం నుండి స్వతంత్ర భారతంలో న్యాయస్థానాలు హక్కుల, రాజ్యాంగ పరిరక్షణతోపాటు అనేక అంశాలలో అత్యున్నతమైన తీర్పులకు నిలయాలుగా మారాయి. ఇది నాణానికి ఒక వైపు మాత్రమే. కానీ మరోవైపు పరిశీలించినట్లయితే న్యాయస్థానాల ద్వారా బాధితులు న్యాయాన్ని పొందడం న్యాయం పేదవాళ్లకి అందని ద్రాక్షగానే మారుతుంది. దీనికి కారణం కోర్టు ద్వారా న్యాయాన్ని పొందడం ఎంతో ఖర్చుతోకూడకున్న పని. దీనితో భారత రాజ్యాంగంలో అధికరణం 39ఎలో పేదలకి ఉచితన్యాయ సహాయం అందించాలని నిబంధనను రాజ్యాంగంలో పొందుపరచడం జరిగింది.దీని అమలుకై భారత ప్రభుత్వం 1987 సంవత్సరంలో జాతీయ న్యాయసంస్థను ప్రారంభించింది. ప్రజలలో ఉచిత న్యాయసేవలపై అవగాహన కలిగిస్తూ న్యాయాన్ని అందించడంలో ప్రముఖపాత్ర పోషిస్తుంది.సమాజంలోని పేద, బలహీన వర్గాలకు ఉచిత న్యాయసేవలను అందించడానికి, వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవడానికి పేదలకు ఉచితంగా న్యాయసేవలను అందించడం కోసం కేంద్రస్థాయిలో జాతీయ న్యాయసేవా సంస్థ ఏర్పాటు చేశారు. దీనికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వం వహించగా రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి సంస్థకి ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా విధులు నిర్వహిస్తారు. ప్రతిరాష్ట్రంలో జాతీయ న్యాయసేవాసంస్థ విధానాలు, ఆదేశాలు అమలు చేయడానికి, ప్రజలకు ఉచిత న్యాయసేవలను అందించడానికి, రాష్ట్రంలో లోక్ అదాలత్‌లను నిర్వహించడానికి రాష్ట్ర న్యాయసేవల అథారిటీ ఏర్పాటు చేయబడింది. స్టేట్‌లీగల్ సర్వీసెస్ అథారిటీకి సంబంధిత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వం వహిస్తారు. హైకోర్టులోని ఒక సీనియర్ న్యాయమూర్తి దీనికి ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా నామినేట్ చేయబడతారు. అదేవిధంగా ప్రతి జిల్లాలో న్యాయసేవల కార్యక్రమాలను అమలు చేయడానికి జిల్లా న్యాయసేవల అథారిటీని ఏర్పాటు చేశారు. ఈ సంస్థ ఆ జిల్లాలోని జిల్లా జడ్జి అధ్యక్షతన పనిచేస్తుంది. కానీ నేడు ఈ న్యాయస్థానాలు గుట్టలు గుట్టలుగా పెరిగిపోయినా, పెండింగ్ కేసులతో న్యాయసేవల్లో జాప్యం జరుగుతుంది. బాధితులకు, కక్షిదారులకు న్యాయాన్ని అందించడంలో జాప్యంజరిగి బాధితుడికి అనుకూలంగా తీర్పు వచ్చినప్పటికి అది ముమ్మాటికీ జాప్యం వల్ల జరిగిన అన్యాయంగానే పరిగణించాలి. మరోపక్క రోజురోజుకు పెరిగిపోతున్న కేసులు, అందులో తీర్పు ఆలస్యం మూలంగా కక్షిదారులకు సత్వరమే న్యాయం అందించడం లేదని కొందరు వాపోతున్నారు. దేశంలో నానాటికి పెరుగుతున్న జనాభా, కొత్తగా వస్తున్న ఎన్నోచట్టాలు, మరెన్నో రాజకీయకోణాల పర్యవసానంగా న్యాయస్థానంలోకేసులు కుప్పలు కుప్పలుగా పెరిగిపోతున్నాయి. కానీ దీనికి అనుగుణంగా కోర్టు సిబ్బంది, వసతులు మాత్రంపెరగడం లేదు.అరకొర సిబ్బందితో న్యాయవ్యవస్థ సామాన్యుల న్యాయానికై ఉక్కిరిబిక్కిరి అవుతుంది. 30 జులై 2022 నాడు దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగిన జిల్లాస్థాయి లీగల్‌సర్వీసెస్ అథారిటీ మొట్టమొదటి సమావేశం ఇది. దీనికి ప్రధాని నరేంద్రమోడీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమణగారు, కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ ప్రధానంగా జిల్లాస్థాయిలో కేసుల విచారణ వేగవంతం చేయాలని జిల్లాస్థాయి న్యాయసిబ్బందికి సూచించారు.2020 డిసెంబర్ నాటి నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదిక ప్రకారం దేశంలోని 25 హైకోర్టులు, 647జిల్లాస్థాయి న్యాయస్థానాలు ఉన్నాయి.దేశంలో 25,628 మంది న్యాయమూర్తులు ఉండవలసి ఉండగా కేవలం 19,543మంది జడ్జిలున్నారు. న్యాయవ్యవస్థ శాసన వ్యవస్థలో కూడా అనేక సందర్భాలలో పోటీని ఎదుర్కొంటున్న సందర్భాలు ఉన్నాయి. న్యాయవ్యవస్థ ఇటు రాజకీయ



నాయకులతోనూ నానాటికీ పెరుగుతున్న కేసులు పరిష్కరించడం వలన ఒక పెద్ద పోరాటమే చేస్తుంది అని చెప్పవచ్చు. జులై 30న న్యూఢిల్లీలో జరిగిన డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సమావేశంలో సత్వర న్యాయం అత్యంత అవశ్యకమని పేర్కొనడంతో న్యాయ వ్యవస్థల పనితీరు దేశంలో మరోసారి చర్చకు దారితీసింది.న్యాయస్థానంలో తీర్పులో జాప్యానికి అనేక కారణాలున్నాయి. ముఖ్యంగా సిబ్బంది కొరత వల్ల కక్షిదారులకు న్యాయాన్ని సరైన సమయంలో అందించడం లేదు. 2022 మే నెలలోని నేషనల్ జ్యుడిషియరీ డేటా గ్రిడ్ నివేదిక ప్రకారం ప్రస్తుతం దేశంలో 25 హైకోర్టులలో 400 జడ్జిల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కింది న్యాయస్థానాల్లో 2,431 మంది పోస్టులకుగాను కేవలం 1,928 మంది మాత్రమే పనిచేస్తున్నారు. అదేవిధంగా జిల్లా న్యాయస్థానాల్లో చూసినట్లయితే 5,343 పోస్టులు జిల్లా, సబ్‌డివిజన్ మెజిస్ట్రేట్ కోర్టులలో ఖాళీలున్నట్లుగా నివేదికలు తెలుపుతున్నాయి. మరోపక్క ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా సరిగా లేకపోవడం వలన న్యాయస్థానాలు సత్వరంగా కేసులను తీర్పు అందించలేకపోతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో న్యాయవాదుల కొరత ఎక్కువగా ఉంది. అక్కడ 3,634 జడ్జిలు కావలసి ఉండగా కేవలం 2508 మందిమాత్రమే పనిచేస్తున్నారు. అనగా సుమారుగా 1,126పోస్టులు (21 శాతం)ఖాళీగా ఉన్నాయి. కాబట్టి ఈ విధంగా దేశంలోని కోర్టు, హైకోర్టులలో, జిల్లాస్థాయి న్యాయస్థానాల్లో తగిన స్థాయిలో జడ్జిల నియామకం జరగకపోవడం వలన కేసులు పెరగడానికి ఒక కారణంగా పేర్కొనవచ్చు. నేషనల్ జ్యుడిషియల్ డేటా గ్రిడ్ ప్రకారం 2022 జులై 1 నాటికి దేశ అత్యున్నత న్యాయమైన సుప్రీంకోర్టులో 72,062 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. అదేవిధంగా దేశంలోని 25 హైకోర్టులలో 1,59,55,872కేసులు పెండింగ్‌లోఉన్నాయి.అదేవిధంగా జిల్లా, సబార్డినేట్ కోర్టులలో 4,10,47,976 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి మార్కండేయా కట్జూ పేర్కొన్నట్లుగా ప్రస్తుతం ఉన్న ఈ కేసులను పూర్తి చేయడానికి ఎక్కువకాలం పడుతుందని పేర్కొన్నారు. చిన్నాచితక కేసులో కూడా కక్షిదారులు వారి జీవితకాలం న్యాయం కోసం పోరాడాల్సి వస్తుంది. ఆవేశంతో చేసిన నేరాలవలన ఉన్నతమైన జీవితాన్ని జైలులో గడపాల్సి వస్తుంది. తద్వారా వారికుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా, మానసికంగా ఎంతో వేదనకు గురవుతున్నాయి. దేశంలో ప్రారంభమైన 2005నాటి శాస్త్రసాంకేతిక విజ్ఞానం అనేక రంగాలలో అనూహ్యమైన మార్పులను తీసుకువచ్చింది. దీని ఆసరాగా మన న్యాయవ్యవస్థ కూడా 2007లో సమాచార సాంకేతిక ద్వారా వివిధ కోర్టులలో కంప్యూటర్ల ద్వారా కేసులను రిజిస్టర్ చేయడం, సంబంధిత కేసుల సమాచారాన్ని భద్రపరచడం ప్రారంభించారు.న్యాయవ్యవస్థలో సత్వర న్యాయానికై ఆగస్టు 7,2013న న్యాయశాఖ 'నేషనల్ ఇ-పోర్టల్' ప్రారంభించింది. ఈకోర్టు మిషన్ మోడ్‌ప్రాజెక్టులో భాగంగారాష్ట్ర, జిల్లాకిందిస్థాయి న్యాయస్థానాల్లో 2020నాటికి 16845ఇ-కోర్టులు పనిచేస్తున్నాయి.జిల్లా, తాలూకా స్థాయిలో సుమారుగా 20,082 దిగువ న్యాయస్థానాలను ఈ పోర్టల్‌కి అనుసంధానం చేశారు.దీనితో పాటుగా కేసుల సత్వర పరిష్కారానికి ఆర్బిట్రేషన్ క్యాన్సిలేషన్ ద్వారా కేసులు పరిష్కరించేందుకు ప్రయత్నం చేసింది. ఇందుకు గాను 1996 నాటి ఆర్బిట్రేషన్ అండ్‌కన్సిలేషన్‌చట్టాన్ని 2017లో కేంద్రప్రభుత్వం సవరించింది. ప్రస్తుతం దేశంలో 565 సబ్‌జైల్స్, 413 డిస్టిక్ జైళ్లు, 145 సెంట్రల్ జైలు,44 స్పెషల్ జైలు, 88ఓపెన్ జైల్స్, 29ఉమెన్ జైళ్లు ఉన్నాయి. 2020 నేషనల్ క్రైమ్ రికార్డ్సు బ్యూరో లెక్కల ప్రకారం జైల్లో మగ్గుతున్న ఖైదీలసంఖ్యను చూసినట్లయితే 4,88,511 మంది ఖైదీలు ఉండగా, ఇందులో 3,71,848 మంది విచారణలోఉన్న ఖైదీలు ఉన్నారు.1,12,589 మంది నేరం రుజువైనవారు ఉన్నారు. ఈ పెండింగ్ కేసులకి కారణాలు అనేకం ఉన్నాయి. ఇందులో కేసుకు సంబంధించిన సరైన పత్రాలు లేనివి 12,48,964 కేసులు,సాక్షాలు లేనివి 2,695,114, న్యాయవాదులు లేనివి 58,61,736, పరారీలో ఉన్ననిందితుడు315,821 కేసులు ఉన్నాయి. జైల్లో మరణాల సంఖ్య2020 నాటికి 1187 మంది మరణించక ఇందులో సహజమరణం పొందిన వారు 1,642 మంది అసహజ మరణం,189 మందిమరణించారు. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో 1,07,395 మంది ఖైదీలు ఉండగా దేశంలో ఖైదీలసంఖ్యలో 22శాతంగా ఉన్నారు. బీహార్‌లో 51,9344 మంది,మధ్యప్రదేశ్‌లో 45,484 మంది,మహారాష్ట్రలో 31,825 మంది, వెస్ట్‌బెంగాల్ 25,863, జార్ఖండ్ 22,190 మంది ఖైదీలుగా ఉన్నారు. వీరిసంఖ్య మొత్తంగా చూసినట్లయితే 58.3శాతం ఖైదీలు కేవలం ఈ ఆరురాష్ట్రాల్లోనే ఉన్నట్లుగా నివే దికలు పేర్కొంటున్నాయి.మహిళా ఖైదీల విషయానికి వస్తే1,427 మంది ఉండగా,1,628మంది మహిళలు పిల్లలతో జైలు జీవితాన్ని గడుపుతున్నారు. ●

# పెరుగుతూనే ఉన్న పేదల జనాభా!

తిరుమలశెట్టి సాంబశివరావు

చైనా, జపాన్ వంటి దేశాల్లో యువకుల సంఖ్య తగ్గుతుంది.కనుక మన దేశానికి కూడా ఆ సమస్య తలెత్తుతుందేమోనని కుటుంబ నియంత్రణను మన ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. అయితే విద్యావంతుల్లో జననాల రేటు తగ్గినా ప్రభుత్వాలు భయపడినంత తగ్గటం లేదు. జన సంఖ్యలో చైనాను సమీపిస్తున్నా ఆ దేశ విస్తీర్ణంలో మనది మూడోవంతు మాత్రమే. ఇప్పటికీ నిరక్షరాస్యతతో, మగబిడ్డ కోసమనో లేక ఇతర కారణాల వల్ల గ్రామీణ పేదలు సక్రమంగా కుటుంబ నియంత్రణ పాటించడం లేదు. నేడు అందరికీ సమాన అవకాశాలు ఉన్నా కూడా మైనారిటీలు, బిసిల్లో ఇప్పటికీ వెనుకబాటు నతనానికి అది ఒక ముఖ్యకారణం. మత కలహాలు, అల్లర్లలో నష్టపోయేది ఇటువంటి పేదల పిల్లలే.ఈ పేదల అధిక సంతానపు బాధలను మాత్రం ఉచిత సలహాలిచ్చే పెద్దలు పట్టించుకోరు. స్వాతంత్ర్యం వచ్చినప్పుడున్న 30 కోట్ల జనాభా నేడు 130 కోట్లకు చేరింది. ఇప్పటికైనా జనాభా నియంత్రించకపోతే ఇక్కట్లు తప్పవు.అధిక జనాభాలో ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో జన సాంద్రత జల, వాయు, కాలుష్యాలు విపరీతంగా పెరిగి ప్రజలు అంతులేని వ్యాధుల బారిన పడుతున్నారు. అడవుల విస్తీర్ణం, ప్రకృతి సంపద తరిగిపోతూ ప్రకృతి సమతుల్యం దెబ్బతింటుంది. పెరుగుతున్న జనాభా కారణంగానే, ఇంధనం పొదుపు చేయాలనే ప్రభుత్వాలు కూడా ఉపాధి కోసం



పర్యావరణానికి ముప్పు తెస్తున్న ఆటో,రియల్ ఎస్టేట్‌వంటి రంగాలను ప్రోత్సహించడం, గ్రామీణ ప్రాంతాల్లో పనికి ఆహార పథకాల వంటివి ప్రవేశపెట్టడం జరుగుతుంది. ఇక ఐటి, ఇంజినీరింగ్ చదివిన వారికి కూడా 15శాతం మందికి మాత్రమే తగిన ఉద్యోగం లభిస్తుంది. ఒకచిన్న ప్రభుత్వ ఉద్యోగానికి వేల మంది పోటీపడుతున్నారు.యేటా వేలమంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడటం, కొందరు ప్రజాధనంతో ఉన్నత విద్యలు చదివి విదేశాలకు వెళ్లి అక్కడ సేవలు అందిస్తూ, ఉపాధి లభించక మరికొందరు సైబర్ నేరగాళ్లుగా మారటంచూస్తున్నాం. నేడు పెరుగుతున్న యాంత్రీకరణ,కంప్యూటరీకరణ, మన ప్రభుత్వాలు ఉద్యోగుల రిటైర్మెంట్ వయసు పెంచడంవంటి చర్యలతో ఉద్యోగ అవకాశాలు తగ్గి సమాజంలో అశాంతి, అక్రమాలు, అరాచకాలు పెరుగుతున్నాయి. కనుక ఇకనైనా ప్రభుత్వాలు కుటుంబ నియంత్రణపై ప్రజలను చైతన్యపరచి,ఒకరు, లేదాఇద్దరు అనే సూత్రాన్ని పాటిస్తూ ఆపరేషన్లు చేయించుకున్న వారికి నగదు ప్రోత్సాహాలు పెంచడమే గాక, మున్ముందు ఏ ప్రభుత్వ రాయితీలైనా ఒకరిద్దరు పిల్లలున్న వారికి మాత్రమే వర్తింపచేయాలి. ప్రభుత్వాలు భావిస్తున్నట్లు ఎప్పటికో, యువజనుల సంఖ్య భారీగాతగ్గి దేశంలో ఉద్యోగుల కొరత ఏర్పడితే, పదవీ విరమణల వయసు పెంచుకోవచ్చు. ఉద్యోగ అవకాశం లేక విదేశాల బాటపట్టిన వారెందరో మాతృభూమికి తిరిగి వస్తారు ఇంకా అవసరమైతే అప్పుడు పునఃసమీక్ష చేయవచ్చు. ●

# నేతన్నలను ఆదుకునే వారేరీ?

డాక్టర్ ఎనుగొండ నాగరాజు నాయుడు

స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో దేశభక్తితో విదేశీ వస్త్ర బహిష్కరణ పిలుపుతో వలస పాలకుల దోపిడీని ఎదుర్కొనే క్రమంలో నేతన్నలు నేసిన ఖద్దర్ బట్టలు ధరించాలని పిలుపు ఇవ్వడంతో ఖద్దర్ పంచ, ఖద్దర్చొక్కా, ఖద్దర్ టోపీతో ఆనాడు మన రాజకీయ నాయకులు స్వాతంత్ర్య పోరాటం చేయగా యావత్ దేశ ప్రజలకు కావలసిన ఖద్దర్‌బట్టలు నేతన్నలు వారి వారి మగ్గాలతో నేసి దేశానికి పెళ్లికళ కల్పించి, దేశానికి స్వాతంత్ర్య సంపాదించడంలో నేతన్నలు తమవంతు పాత్రను సగర్వంగా చాటుకున్నారు. స్వాతంత్ర్య తొలిరోజుల్లో పాలకులు ఆదరణతో చేనేత పరిశ్రమలో పెట్టుబడులు గణనీయంగా పెంచారు. మొదటి ప్రణాళికలో 11.1 కోట్ల రూపాయలు, రెండవ పంచవర్ష ప్రణాళికలో 1956-61లో 59.5 కోట్ల రూపాయలు, మూడవ పంచవర్ష ప్రణాళికలో 1961-66లో 32 కోట్ల రూపాయలు, నాలుగవ పంచవర్ష ప్రణాళికలో 1969-74లో 29.21 కోట్ల రూపాయల ఐదవ పంచవర్ష ప్రణాళికలో 1974-79లో 99.9 రెండు కోట్ల రూపాయల చేనేత పరిశ్రమకు కేటాయించగా ఉత్పత్తులలో ఉద్యోగితను కల్పించడంలో వ్యవసాయం తర్వాత చేనేత పరిశ్రమ కీలకమైన రంగంగా మారగలిగింది. తమ పూర్వ వైభవాన్ని నిలబెట్టుకోగలిగింది. 1950-51లో చేనేత వస్త్రం 742 మిలియన్ మీటర్లు ఉత్పత్తుల నుంచి 1960-61 నాటికి 1900 మిలియన్ మీటర్లు ఉత్పత్తులకు పెరిగాయి. 1974 నాటికే మూడువేల మిలియన్ మీటర్స్, 1980నాటికే 4800 మిలియన మీటర్లకు చేనేత వస్త్రాలను ఆనాడు 20 లక్షల హ్యాండ్లూమ్స్ ఈ మేరకు ఉత్పత్తులు చేయగలిగాయి. 1952లో టెక్స్‌టైల్ ఎంక్వైరీ కమిషన్ వేసి నేతన్నలకు కావలసిన ముడి సరుకుల నుంచి మార్కెటింగ్ సౌకర్యాల వరకు పెట్టుబడులు అందించడం జరిగింది. చేనేత కార్మికులు కాశీలో ముస్లింలు, కాశ్మీర్లో ఖనీ నేతన్నలు, కేరళలో కాసవ్నేతన్నలు, గుజరాత్‌లో పటోల నేత కార్మికుల నుంచి ఆంధ్రాలో పద్మశాలి దేవాంగుల వరకు అనేకనేక అట్టడుగు వెనుకబడిన వర్గాల, కులాల నుంచి ఆదిమ తెగల వరకు ఈ చేనేత వృత్తి చేపట్టారు. ఒక సర్వే ప్రకారం ఈవృత్తిలో 45 శాతం వెనుకబడిన కులాలకు చెందిన వారు 18 శాతం షెడ్యూల్ తెగలవారు 10 శాతం, షెడ్యూల్ కులాల వారు మిగిలిన 27శాతం ఇతర కులాలవారు చేనేత ఉత్పత్తులు చేయడంలో పాలుపంచుకున్నారు. దీని ఫలితంగా 2013-14 సంవత్సరం నాటికి 7116 మిలియన్ల స్క్వేర్ మీటర్స్ చేనేత వస్త్ర ఉత్పత్తులు జరిగి ఇందులో పనిచేసేవారు. 87లక్షలకు పెరిగినారు. ఆలిండియా హ్యాండ్లూమ్ సెన్సెక్స్ ప్రకారం 31.45 లక్షల కుటుంబాలు ఈ హ్యాండ్లూమ్ ఉత్పత్తులను చేస్తున్నారు.వ్యవసాయ రంగం తర్వాత ఎక్కువ ఉపాధి అవకాశాలు కల్పించే చేనేత



రంగం. ఇందులో కార్మికుల సంఖ్య 65లక్షలుగా ఉంది. విదేశీ ఎగుమతులలో 22శాతం చేనేత వస్త్రాల ఎగుమతులున్నాయి.ఇంత ప్రాముఖ్యత ఉన్న చేనేత పరిశ్రమ యాంత్రీకరణ వైపు మరల్చడం ఖర్చుతో కూడుకున్నవి. ఆ మేరకు పెట్టుబడులు నేతన్నలు దగ్గర లేవు. వీళ్లందరూ అట్టడుగు వర్గాలకు చెందినవారు. వారు నేసే బట్టలలో నవకల్పన ఉన్నప్పటికీ వారసత్వంగా వస్తున్న పరిజ్ఞానం ఉన్నప్పటికీ కడు పేదరికంలో ఉన్న నేతన్న పవర్‌లూమ్స్ తోనో మిల్‌మేడ్ క్లాత్‌తోనో పోటీపడలేకపోతున్నారు. దేశానికి అన్నం పెట్టే రైతును ఎలా ఆదుకోవాలని అనుకుంటున్నారో అలాగే నేతన్నలను కూడా ఆదుకోవాలని కోరుతున్నారు. చేనేత అన్ని కులాలకు సంబంధించిన వృత్తి. ప్రభుత్వాలు ప్రత్యేకమైన విధానాలను అవలంబించి అశేష ప్రజానీకాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఈ వృత్తిని గణనీయంగా అభివృద్ధిపరచాలి. ఈ వృత్తిలో ఉన్నటువంటి ఉద్యోగకల్పన మరి ఏ రంగంలోనూ లేదు. అందుకే మహాత్మాగాంధీగారు ఆనాడు ఇలా అన్నారు. భారీగా ఉత్పత్తులు కాదు కావలసింది భారీసంఖ్యలో ప్రజలు ఉపాధి అవకాశాలు పొందే ఉత్పత్తులు జరగాలి. నేడు ప్రభుత్వాలు ఉద్యోగాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైనాయి. నిరుద్యోగం పెరిగిపోతున్నది. చేనేత మేక్ ఇన్ ఇండియా వస్తు ఉత్పత్తి. చేనేత రంగంలో ప్రోత్సాహకాలు కల్పించడం ద్వారా ఉద్యోగకల్పన భారీగా పెరుగుతుంది. ఆదాయాలు పెరుగుతాయి. మనదేశంలో ఆదాయ అసమానతలు ఎక్కువగా ఉన్నాయని అవి తొలగిపోవాలంటే పేదరికం తగ్గిపోవాలంటే ప్రభుత్వ పెట్టుబడులు చేనేత వస్తూఉత్పత్తి పెంచేందుకు మన నేతన్నలకు పని కల్పించడంలో ప్రభుత్వ పెట్టుబడి తక్షణ అవసరం. దీనినే పెట్టుబడుల సామాజీకరణ అనిఅంటారు. నేడు చేనేతరంగం చావుబతుకుల మధ్యఉంది.ప్రభుత్వాలు మాత్రం చేనేత పునరుద్ధరణకు ఎన్నో కమిటీలు వేసినప్పటికీ ఆచరణలో మాత్రం విఫలమైనందువలన నేతన్న నిరుద్యోగంతో పూట గడవని పరిస్థితి ఏర్పడింది. అన్నం పెట్టే రైతు ఎలా అల్లాడుతున్నాడో మనిషికి తిండి తర్వాత బట్టలు ముఖ్యం. బట్టలు కట్టుకోమని ఉత్పత్తి చేసే నేతన్నది ఇంకా దయనీయ పరిస్థితి. పవర్లూమ్స్ దెబ్బకు హ్యాండ్లూమ్స్ చితికిలపడిపోయాయి. ప్రభుత్వాలు ఇచ్చే రాయితీలో హ్యాండ్లూమ్స్‌కు చేరనీయకుండా పవర్లూమ్స్ మింగేస్తున్నాయి. 1964లో అశోక్‌మెహతా కమిటీ ఈ వస్త్రాల ఉత్పత్తిని హ్యాండ్లూమ్స్‌లో నేయాలని నిబంధన విధించారు. 10 సంవత్సరాల తర్వాత హైపవర్ కమిటీ శివరామన్ దీనిని గమనించి ఆరు హ్యాండ్లూమ్స్ చేసే పనిని ఒకే ఒక్క పవర్లూమ్ చేస్తుందని, దీని వలన భారీగా నేతన్నలు నిరుద్యోగంలోకి పోతున్నారని తెలియ చేశారు. 1985లోనే హ్యాండ్లూమ్స్ రిజర్వేషన్ యాక్ట్ తెచ్చారు. అయినప్పటికీ 1970లలో124లక్షల చేనేత కుటుంబాలు ఉండగా, 1995 నాటికి 65లక్షలకు తగ్గిపోయాయి. 2010 నాటికి అయితే 44 లక్షల కుటుంబాలకు తగ్గిపోయాయి. నేడు ఆల్ ఇండియా హ్యాండ్లూమ్స్ సెన్సెస్‌ప్రకారం 31.45లక్షల కుటుంబాలు మాత్రమే హ్యాండ్లూమ్ వస్త్ర ఉత్పత్తి చేస్తున్నాయి. ప్రపంచానికి అన్నం పెట్టే రైతును ఆదుకోరు. నవకల్పనతో బట్టలు నేసే నేతన్నను ఆదుకోరు. తరతరాల సంస్కృతి నాగరికత లక్షణాలతో మనిషిని వాతావరణం నుంచి కాపాడే విధంగా 33 రంగాలను కలుపుకొని వాటిని ఆదుకునే విధంగా నిరంతర వృద్ధిని పర్యావరణ కాలుష్యరహితంగా బట్టలను నేసే నేతన్నలను ఆదుకునేందుకు మరో మహాత్మాగాంధీ రావాల్సిందేనా? ●

## ప్రజావాక్కు



### మద్యం, బెల్ట్‌షాపులు నిషేధించాలి

మద్యం తాగే అలవాటు సరదాగా మొదలవుతుంది. తర్వాత అది అలవాటుగా మారుతుంది. చివరకు పూర్తిగా బానిసను చేస్తుంది.రాష్ట్రంలోమద్యం,మత్తుపదార్థాల వినియోగం విచ్చలవిడిగా పెరుగుతోంది. ధనవంతులు, యువత, సామాన్యులూ దానికి బానిస అవుతున్నారు. మత్తులో హత్యలు, అత్యాచారాలు,ఘర్షణలకు పాల్పడుతున్నారు.చిన్నాపెద్ద ముసలిముతక తేడా లేకుండా అఘాయిత్యాలకు బరితెగిస్తున్నారు. ముఖ్యంగా గ్రామాల్లో కిరాణా దుకాణాల మాటున విచ్చలవిడిగా బెల్టుషాపులు నడుపుతున్నారు.దాంతో ఉదయం మొదలుకొని అర్థరాత్రి దాటేదాకా యువత, ప్రజలు జోరుగా తాగుతున్నారు. ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేసిడ్రగ్స్ రవాణాను అరికట్టాలి. కఠిన నిబంధ నలు, చట్టాలు అమలు చేయాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రి జిల్లా

### విషమిస్తున్న పరిస్థితులు

రోజులు రోగగ్రస్తమైపోయాయి.అది నివారణకు నోచుకోని వ్యాధిలా భయం పుట్టిస్తోంది. కులాలు, మతాలు సమాజంలో తమ ఆధిపత్యాన్ని చెలాయిస్తున్నాయి. చట్టాలు, న్యాయాలు నిస్సహాయంగా చతికిలపడిపోతున్నాయి. దానితో బలహీనవర్గాల బతుకులు బజారునపడుతున్నాయి. తమకు ఓటు వేయని వారిపై అధికారాన్ని చేజిక్కించుకున్నవారు చేసే దుష్కృత్యాలకు హద్దులు చెరిగిపోతున్నాయి. మానవత్వం ముంపునకు గురి అవుతోంది. తమ పార్టీకి ఓటు వేయలేదనే కారణంతో అధికారాన్ని అందుకున్న నాయకులు ఒక కుటుంబానికి చెందిన బాలికను పాఠశాలకు రానీయకుండా అడ్డుకోవడం దూరంచేయడం వంటికక్షపూరిత రాజకీయక్రీడలు భవిష్యత్తుపైఉన్న ఆశల్ని ధ్వంసంచేస్తున్నాయి.ప్రజలను అమాయకంగా, నిస్సహాయంగా మిన్నకుండిపోవడం ఆందోళన కలిగిస్తోంది.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### వాయుకాలుష్యం

నేడు విపరీతంగా వాయు కాలుష్యం పెరిగిపోతుంది. పరిశ్రమల వ్యర్థాలతో,పంటవ్యర్థాల దహనాలతో వాహనాలు వదిలే పోగతో, చెత్తవ్యర్థాల దహనాలతో, ఇలా అనేక వాటివల్ల గాలి కలుషితమై ప్రజల ఆరోగ్యంపైన ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా ఈ వాయుకాలుష్యంతో ఊపిరితిత్తులు, మూత్రపిండాలు దెబ్బతింటున్నాయి. శిశువుల ఎదుగుదలకు అడ్డంకిగా మారి అనేక జబ్బులకు కారణమవుతుంది. కాబట్టి ఈ వాయు కాలుష్యాన్ని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### దళారుల ఉచ్చులో పడొద్దు!

రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం పడిగాపులు పడుతున్న నేపథ్యంలో కొంతమంది రాజకీయ దళారులు ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగులనుంచి పెద్దమొత్తంలో డబ్బులు గుంజుతున్నారు.ప్రభుత్వం కూడా ఇదిగోభర్తీఅదిగో భర్తీ అంటూ ఊరింపు ప్రకటనలు చేయడం కూడా నిరుద్యోగుల్లో ఆశలు పెంచుతుంది. నిజానికి రాష్ట్రంలో ఉద్యోగ ఖాళీలు భర్తీ చేసే పరిస్థితిలేదు.ఉన్న ఉద్యోగులకు జీతాలు ఇచ్చేందుకు ప్రభుత్వం అప్పులు తీసుకురావడం చూస్తున్నాం.ఇంకా వివిధశాఖల్లో బకాయిలు పేరుకుపోతున్నాయి.ఉద్యోగుల టి.ఎ.,డి.ఎల బకాయిలే ఆరువేల కోట్ల రూపాయలు దాటిపోయాయి. వాస్తవ పరిస్థితి ఇలావుంటే ఇక ఉద్యోగాల భర్తీ ఎండమావే! నిరుద్యోగులు దళారుల ఉచ్చులో పడి మరిన్ని కష్టాలు కొని తెచ్చుకోవద్దు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### అమలుకాని సిఫార్సులు

ఇటీవల పార్లమెంటరీ స్థాయీ సంఘాలు సమర్పించే రిపోర్టులు అమలుకాకపోవడమూ, అమితజాప్యాలపాలవడం జరుగుతున్నాయి. ఈపిఎఫ్ఓ పింఛనుపై ఏర్పాటు చేసిన పార్లమెంటరీ స్థాయీ సంఘం ప్రస్తుతమున్న రూ.1000 కనీస పింఛను ఏమాత్రంసరిపోదని, ఆమొత్తాన్నిపెంచాలని సిఫార్సు చేసింది. దీనిని ఆర్థిక మంత్రిత్వశాఖ తిరస్కరించింది. పిఎఫ్ సంస్థలో సమృద్ధిగా నిధులున్నా కనీస పింఛను పెంచకపోవడం పిఎఫ్ పింఛనుదార్లకు తీవ్రఅన్యాయమే. అలాగే కేంద్ర పింఛనుదార్లకు 65,70,75 ఏళ్లకు 5,10,15 శాతం చొప్పున అదనపు పింఛను మంజూరు చేయాలని డిపార్ట్‌మెంటల్ పార్లమెంటరీ కమిటీ చేసిన సిఫార్సులు, వృద్ధులకు రైళ్లలో రద్దయిన రాయితీని పునరుద్ధరించాలని మరోకమిటీ చేసిన సిఫార్సులపైనా కదులూ మెదులూ లేదు. సిఫార్సులను అమలు చేయకపోవడం తాత్సారం చేయడం కమిటీల నియామకాలకే అర్థంలేకుండాపోతోంది.

-పి.వి.ప్రసాద్, విజయవాడ

### పథకాలే కాదు, నిధులకు గ్రహణం పట్టింది!

రాష్ట్రంలో కేంద్రపథకాలు సరిగ్గాఅమలు కావడంలేదని, కనీసం రికార్డులు కూడా సరిగా నిర్వహించడం లేదని కేంద్రమంత్రి ఆగ్రహం వెలిబుచ్చారు. నిజానికి పథకాలే కాదు,నిధులు కూడా దారిమళ్లుతున్నాయి. కేంద్ర తనిఖీవ్యవస్థ 'కాగ్' అడిగిన సమాచారం కూడా రాష్ట్ర అధికారులు ఇవ్వని దుస్థితినెలకొంది. ఇందుకు కేంద్రం కూడా బాధ్యత వహించాలి. నిబంధనల విషయంలో రాజకీయ అవసరాల మేరకు ఒక్కో రాష్ట్రానికి ఒక్కో విధంగా పాటిస్తున్నందువల్లనే ఈ దుస్థితి దాపురించింది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రపంచ సైన్స్ దినోత్సవం

**విజయవాడ, నవంబరు 10, ప్రభాతవార్త :** ప్రపంచ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని "విశ్వ ఫౌండేషన్" యూనివర్స్ అధ్యక్షుడు నిర్వహించిన కార్యక్రమంలో మేదావులు, విద్యావంతులు, శాస్త్రీయ విజ్ఞానాన్ని చాటేవారు



సమావేశంలో మాట్లాడుతున్న నార్ని వెంకట సుబ్బయ్య

అనేకులు పాల్గొని సైన్స్ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకుని, సమాజంలో చైతన్యవంతమైన మార్పులు సైన్స్ ద్వారానే వచ్చాయని ఋజువులతో సహా మీడియాకు వివరించారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏపి హేతువాద సంఘ రాష్ట్ర కార్యదర్శి నార్ని వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ సమాజాన్ని మేలుకొలిపే దిశగా మేధావులు, విద్యావంతులు, శాస్త్రీయ విజ్ఞానాన్ని చాటేవారు సైన్స్ ద్వారా సాంకేతిక విజ్ఞాన్నాని ప్రపంచానికి అందిద్దామన్నారు. కార్యక్రమంలో నాస్తిక కేంద్రం విజయవాడ కార్యనిర్వాహణ అధికారి నియంత, విశ్వ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ నేచర్, కాలీషా బేగ్, మౌంటెన్, హుస్సేన్, పలు విద్యార్ధులు తదితర హేతువాద సంఘ రాష్ట్ర నాయకులు సభ్యులు అనేకమంది పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ పోలీస్ కమీషనర్

**విజయవాడ క్రైం, నవంబరు 10, ప్రభాతవార్త**



ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి నేడు డయల్ యువర్ పోలీస్ కమీషనర్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నగర పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు. నేటి ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు కమీషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 0866-2490613 నెంబరుకు ఫోన్ చేసి ప్రజలు తమ సమస్యలను నేరుగా తనకు తెలియచేయవచ్చని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# ఎన్నికల అధికారిగా రాజుబాబు నియామకం

**విజయవాడ, నవంబరు 10, ప్రభాతవార్త**

ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ గన్నవరం తాలూకా యూనిట్‌కు నిర్వహించనున్న ఎన్నికలలో ఎన్నికల అధికారిగా జిల్లా ఉపాధ్యక్షులు ఎం.రాజుబాబును నియామకం చేస్తూ జిల్లా అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకపు పత్రాన్ని గురువారం ఆయనకు అందచేశారు. స్థానిక గాంధీనగర్ లోని ఏపీ ఎన్జీవోస్ హోంలో జిల్లా కమిటీ అధ్వర్యంలో



గన్నవరం తాలూకా యూనిట్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికల బృందాన్ని నియమించారు. జిల్లా ఉపాధ్యక్షులు ఎం.రాజుబాబును ఎన్నికల అధికారిగా, కంకిపాడు తాలూకా యూనిట్ అధ్యక్షులు యువి పురుషోత్తమరావును సహాయ ఎన్నికల అధికారిగా జిల్లా సంయుక్త కార్యదర్శి విశ్వనాథంను ఎన్నికల పర్యవేక్షకులుగా జిల్లా అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా ఎన్నికలను నిర్వహించాలని, అవకతవకలకు తావు లేకుండా సజావుగా నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చూడాలన్నారు. గన్నవరం తాలూకా యూనిట్‌కు సంబంధించిన ఉద్యోగుల ఓటర్ జాబితాను ఎన్నికల బృందానికి ఆయన అందచేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రామకృష్ణ, సతీష్‌కుమార్, మధుసూధనరావు, సీవీఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

**దుర్గి, నవంబర్ 10, ప్రభాతవార్త :** పేదల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని మాచర్ల శాసనసభ్యులు, ప్రభుత్వవిప్, పల్నాడు అభివృద్ధి కమిటి అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం ముటుకూరులో జరిగిన ఐదవ రోజు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఆ కుటుంబానికి అందిన సంక్షేమ పథకాల వివరాలను వివరించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాలను ప్రవేశపెట్టి పేదరిక నిర్మూల నకు కృషి చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే రానున్న కాలంలో కూడా వైసిపి పార్టీనే ఆశీర్వదించాలన్నారు.



కార్యక్రమంలో ఎంపిపి ఏచూరి సునీతాశంకర్, జెడ్పిటిసి శెట్టిపల్లి యలమంద, ఎంపిటిసి పసుపులేటి వెంకట్రామయ్య, గ్రామ సర్పంచ్ తోటకూర నాగేశ్వరరావు, వైసిపి మండల కన్వీనర్ ఉన్నం వెంకటేశ్వర్లు, కేశంశెట్టి అంజయ్య, గొంది నాసరయ్య, రామినేడి ఆదినారాయణ, వైసిపి నాయకులు, ప్రభుత్వ అధికారులు, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు 'వికాస' ఎన్నికలు

## - సాయంత్రానికి ఫలితాలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు10, ప్రభాతవార్త:** వర్సిటీలో ఉద్యోగ సంఘం (వికాస) నూతన కార్యవర్గానికి నేడు ఎన్నికలు జరుగనున్నాయి. ఉదయం 10గం॥ల నుంచి మధ్యాహ్నం 1గం॥వరకు వికాస భవన్‌లో ఎన్నికలు ప్రారంభమౌతాయని ఎన్నికల అధికారి ఆచార్య ఎస్.మురళీమోహన్ తెలిపారు. ఎన్నికల నిర్వహణకు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఓట్ల లెక్కింపు జరిపి విజేతలను వెల్లడిస్తామని పేర్కొన్నారు. కాగా గురువారం అనిల్‌కుమార్ ప్యానల్, యోబు ప్యానల్ అభ్యర్థులు తమ ప్రచారాన్ని విస్తృతం చేశారు. ప్రచారంలో భాగంగా కొన్ని సందర్భాల్లో రెండు ప్యానల్స్ మధ్య మాటామాటా పెరిగింది. ఆ తరువాత అభ్యర్థులు ఓటర్లను ఆకర్షించేందుకు అన్ని మర్యాదలు చేస్తున్నారు. ఒకరికి వికాస భవన్ వేధికకాగా మరొకరికి పరిక్షాభవన్ ప్రాంతం హాట్‌గా మారింది. ఓటర్లను ఆకర్షించేందుకు రెండు ప్యానళ్ళ అభ్యర్థులు వేర్వేరుగా మేనిఫెస్టోలను సిద్ధంచేశారు. ఈ మేనిఫెస్టోను పరిశీలిస్తే సాధారణ అసెంబ్లీ ఎన్నికలను తలపించేలా ఉందని ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. అనిల్‌కుమార్ అధ్యక్షునిగా పోటీ చేస్తున్న గులాభి ప్యానల్ మేనిఫెస్టోలో వర్సిటీ ప్రధానంగా ఎదుర్కొంటున్న ఉద్యోగ ఖాళీలను భర్తీచేసేక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసి బ్యాక్‌లాగ్ పోస్టులు మంజూరు చేయిస్తామని, ఉద్యోగులకు గృహ, వ్యక్తిగత, వాహన లోన్‌లను పెంచుతామని, అధికారులతో చర్చించి ప్రతీ ఉద్యోగి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని, ఎన్ఎంఆర్ ఉద్యోగులను రెగ్యులర్, దినసరి వేతన ఉద్యోగులను ఎన్ఎంఆర్‌లుగా పదోన్నతి కల్పించేందుకు అధికారులతో చర్చించి పూర్తి సహాయసహకారాలు అందిస్తామని, సిపిఎస్ విధానం రద్దుకు ప్రభుత్వంతో చర్చలు జరిపి సానుకూల నిర్ణయం వచ్చేవరకు నిరంతరం శ్రమిస్తామని పేరొ ్కంటున్నారు. యోబు ప్యానల్ అభ్యర్థులు కూడా సిపిఎస్ విధానంలో మార్పులు చేయిస్తామని, మహిళలకు సౌకర్యాల కల్పనకు కృషిచేస్తామని, ఉద్యోగులుకు నిరంతరం అందుబాటులో ఉంటామనే హామీలు ఇచ్చారు. ప్రచారం ముమ్మరంగా జరుగుతున్నా ఉద్యోగుల్లో మాత్రం క్రాస్ ఓటింగ్‌కు అవకాశాలు ఉన్నాయనే సంకేతాలు కనిపిస్తున్నా అవి జరుగకుండా జాగ్రత ఓట్లను సద్వినియోగం చేసుకుంటేనే మంచి ఫలితాలు వస్తాయని అభ్యర్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గులాభీ గుభాలిస్తుందా! లేక రెండాకులు రెపరెపలాడుతాయా అనేది నేడు తేలనుంది.

# విజయవాడ వార్త



గురువారం గుంటూరులోమీడియాతోమాట్లాడుతున్న డిప్యూటీ సిఎంఅంజాద్ బాషా

# మైనారిటీల సంక్షేమానికి సిఎం జగన్ పెద్దపీట

**-డిప్యూటీ సిఎం అంజాద్ బాషా**

గుంటూరు, నవంబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలోనిమైనార్టీలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చేసేందుకు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషిచేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి, మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి ఎస్‌బి అంజాద్ బాషా అన్నారు. గురువారం గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం వద్ద మైనారిటీల సంక్షేమ దినోత్సవంలో రాష్ట్ర సిఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి

> **నేడు గుంటూరు శ్రీ వెంకటేశ్వరవిజ్ఞాన మందిరంలో**
> **మైనారిటీ సంక్షేమ దినోత్సవం**
> **-హాజరుకానున్న సిఎం జగన్**

పాల్గొననున్నందున అక్కడి సిఎం పర్యటన ఏర్పాట్లను మంత్రి అంజాద్‌బాషా, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఎసీ ్ప ఆరీఫ్ హాఫీజ్, రాష్ట్ర మైనారిటీలసంక్షేమ శాఖ డైరెక్టర్ కిశోర్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చెరుకూరి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ, ఎమ్మెల్సీ లేళ ్ల అప్పిరెడ్డి, గుంటూరు మేయర్ కావటి మనోహర్‌నాయుడు, ఎమ్మెల్యేలు ముస్తఫా, మద్దాళి గిరిధర్, ఉర్దూ అకాడమీ చైరమన్‌నదీమ్‌అహ్మద్‌తో కలిసి పరిశీలించారు.. సభా వేదిక వద్ద, విజ్ఞాన మందిరం ప్రాంగణంలో జరగుతున్న ఏర్పాట్లను మంత్రి అంజాద్‌బాషా పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఈసందర్భంగా మంత్రిమాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుడు భారత దేవ తొలి విద్యాశాఖా మంత్రి మౌలానా అబుల్‌కలామ్ ఆజాద్ 135వ జయంతి సందర్భంగా శుక్రవారం గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరలో నిర్వహించే రాష్ట్రస్థాయి మైనారిటీల సంక్షేమ దినోత్సవం , జాతీయవిద్యా దినోత్సవంలో సిఎం



జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్నిఘనంగా నిర్వహించేందుకు విజ్ఞాన మందిరంలోమైనారిటీ సంక్షేమ శాఖ, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు పర్యవేక్షణలో ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయన్నారు.. దివంగత సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి మైనారిటీల సంక్షేమం కోసం పెద్దపీట వేశారని, నేడుసిఎం జగన్ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అన్ని సంక్షేమ కార్యక్రమాలను, రాజకీయంగా ఎదుగుదలకు మైనారిటీలకు అవకాశం కల్పిస్తున్నారన్నారు. మైనారిటీ వర్గానికి చెందిన తనకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వటంతోపాటు రాష్ట్రస్థాయిలో సలహాదారులుగా, చైర్మన్లుగా, డైరెక్టర్లుగా నియమించటం జరిగిందన్నారు. గుంటూరులో శుక్రవారం జరిగే మైనారిటీల సంక్షేమ దినోత్సవంలో మైనారిటీ వర్గాల ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని కోరారు. గుంటూరు మేయర్ కావటి మనోహర్‌నాయుడు మాట్లాడుతూ, గత ప్రభుత్వాల నిర్లక్ష్యంవల్ల అట్టడుగు ఉన్న మైనారిటీలను ఉపాధి, విద్యాపరంగా, ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు దివంగత సిఎం రాజశేఖరరెడ్డి 4శాతం రిజర్వేషన్‌ను ప్రకటించి ఎన్ని అడ్డుకులు ఎదురైనా అమలుచేశారన్నారు. రాష్ట్ర సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మైనారిటీలకు అన్నిరంగాలోల పెద్దపీట వేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం మతతత్వ పార్టీలతో పొత్తు పెట్టుకుని రాష్ట్రంలో 8శాతం ఉన్న మైనారిటీ వర్గాలకు ఎటువంటి పదవులుకేటాయించలేదన్నారు. రాజకీయ లబ్దికోసం ముస్లింలు, క్రైస్తవులు, హిందువులు సామరస్యంగా ఉన్న గుంటూరు నగరంలో కూడ జిన్నా టవర్ అంశంతో మత విద్వేషాలు రెచ్చగొట్టటానికి చూసినా నగరంలోని అన్నివర్గాల ప్రజలు ఒకేతాటిపైకి వచ్చి మేమంతా ఒకటే అని నిరూపించారన్నారు. ఎవరు ఎన్ని అడ ్డంకులు, కుట్రలుచేసినా మైనారిటీ వర్గాల ప్రజలందరూ సిఎం జగన్ వెంటే ఉన్నారన్నారు. కార్యక్రమంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్‌ముస్తఫా, పశ్చిమ ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్, మిర్చియార్డు చైర్మన్‌చంద్రగిరి ఏసురత్నం, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ సజీలా, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖాధికారి ఘని మహమ్మద్, రెవెన్యూ డివిజన్ అధికారి ప్రభాకరరెడ్డి, డిఆర్డీఏ పీడీ హరిహరనాథ్, తహశీల్దార్లు సాంబశివరావు, రిజ్వాన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నేడు సిఎం పర్యటన సాగేదిలా..

గుంటూరు, నవంబరు 10, ప్రభాతవార్తః రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి శుక్రవారం గుంటూరుతో పాటుగా పల్నాడు జిల్లాల్లో పర్యటించనున్నారు. ఉదయం9గంటలకు తాడేపల్లి నుంచి హెలికాఫ్ ్టర్‌లో బయలుదేరి పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం వంకాయలపాడు వద్దకు 9.25 గంటలకు చేరుకుంటారు. అక్కడ ఐటీసీ సంస్థఏర్పాటుచేసిన సుగంధ ద్రవ్యాల పార్క్‌లో గ్లోబల్ స్పైసెస్ ప్రాసెసింగ్ ఫెసిలిటీ యూనిట్‌ను ప్రారంభిస్తారు. అక్కడి సభలో మాట్లాడతారు. అనంతరం 10.45కు వంకాయలపాడు హెలిప్యాడ్ వద్దకు చేరుకొని గుంటూరు పోలీసు కవాతు మైదానంకు వస్తారు. హెలిప్యాడ్ నుంచి 11.05కు రోడ్డు మార్గాన శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరానికి బయలుదేరుతారు. అక్కడ 11.10 నుంచి 12.25 గంటల వరకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి, జాతీయ విద్యాదినోత్సవంలో సీఎం పాల్గొంటారు. అక్కడ నుంచి 12.30గంటలకు గుంటూరు వైద్యకళాశాలకు చేరుకుంటారు. అక్కడ గుంటూరు వైద్య కళాశాల ప్లాటినం జూబ్లి పైలాన్ ఆవిష్కరిస్తారు. అనంతరం 12.40కి వైద్య కళాశాల నుంచి బయలుదేరి పోలీసు పెరేడ్ గ్రౌండ్‌కు వెళతారు. అక్కడ నుంచి హెలికాప్టర్‌లో 1.25కు తాడేపల్లి సీఎం నివాసానికి చేరుకొంటారు.

# అధికారంలోకి రాగానే కొండప్రాంత నివాసితులకు ఇళ్లపట్టాలు

## --మంగళగిరి పర్యటనలో నారా లోకేష్

**మంగళగిరి, నవంబర్ 10, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం కుడి చేత్తో పది రూపాయలు ఇచ్చి ఏడమ చేత్తో వందరూపాయాలు కొట్టేస్తుందని తేదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని తాడేపల్లి పట్ ్టణం ప్రకాష్‌నగర్‌లో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాదుడే బాదుడు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ గెలిచిన వెంటనే కొండ ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి ఇళ్ళ పట్టాలు ఇస్తామని హామి ఇచ్చి ఆర్కే ప్రజల్ని మోసం చేశారని అన్నారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయిన ఇంటి పన్ను, చెత్తపన్ను కరెంట్ చార్జీలు, ఆర్టిసీ చార్జీలు విపరీతంగా పెంచి ప్రజల్నిల దారుణంగా దోచుకుంటున్నారని లోకేష్ ఆగ్రహం వ్యక్తంచేశారు. బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా నారా లోకేష్ తాడేపల్లి ప్రకాష్‌నగర్‌లో ఇంటింటికీ వెళ్ళి ప్రజల సమస్యలు నేరుగా అడిగితెలుసుకున్నారు. ఇటీవల మరణించిన టిడిపి కార్యకర్తల ఇళ్ళకు వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తలను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్పొరేషన్ వాటర్ అర్ధరాత్రి పూట ఇస్తున్నారని ఆ సమయంలో నీళ్ ్ళ పట్టుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నాం అంటూ నారా లోకేష్‌వద్ద మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. స్థానిక ఎమ్మెల్యే గెలిచిన వెంటనే కొండ ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి ఇళ్ళ పట్టాలు ఇస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చి మోసం చేశారని తమ బాధను స్థానిక ప్రజలు నారా లోకేష్‌వద్ద వ్యక్తంచేశారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్డు సమస్యల గురించి ఎ న్నిసార్లు వేడుకున్నా అధికారులు స్పందించడం లేదంటూ స్థానికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్ధరాత్రి నీళ్ళు ఇవ్వడం వలన మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పైగా కలుషితమైన నీరు వస్తుందని స్థానికుల చెబుతున్నారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కారానికి కృషిచేస్తాను అని లోకేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోతినేని శ్రీనివాసరావు, నందం అబద్దయ్య, ఆరుద్ర భూలక్ష్మి, వల్లభనేని వెంకటరావు, జంగాల వెంకటేష్, దానబోయిన సుందర్రావు యాదవ్, అనె ్నం కుసుమ, చిన్నపోతుల చిన్న, గోవాడ దుర్గారావు, ఓలేటి రాము, ఇట్టా భాస్కర్, కంభం సాయిచంద్, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో గ్రామోత్సవం

**పొన్నూరు, నవంబర్ 10, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయం సమీపంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో జరుగుతున్న వార్షిక కళ్యాణోత్సవాలు గురువారంతో ముగిశాయి. ప్రతి నిత్యం స్వామివారికి కళ్యాణం నిర్వహించిన అర్చక స్వాములు నూతన దంపతులుగా శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారు భక్తులకు గ్రామోత్సవంలో దర్శనమిచ్చారు. నగర పురవీధుల్లో దర్శనమిస్తున్న స్వామివారికి భక్తులు నారికేళాలు, కథలీఫలాలు తదితరాలను నైవేద్యంగా సమర్పించి భక్తిప్రపత్తులు చాటుకొన్నారు. సాంప్రదాయ సన్నాయి, డోలు వాయిద్యాల మధ్య స్వామివారి గ్రామోత్సవం జరిగింది. కమిటి చైర్మన్ కోట రవిశంకర్ నేతృత్వంలో సభ్యులు కొల్లిపర రమేష్‌బాబు, అవ్వారు ఆంజనేయులు, అన్నవరపు నాగ వెంకటకృష్ణారావు, భాస్కరుని ధనుంజయరావు, ఆలపాటి నాగరాజు, యామా రామమోహనరావు తదితరులు ఏర్పాట్లు చేశారు.



# సిఎం పర్యటన ట్రయిల్ రన్ నిర్వహించిన హెలికాప్టర్

## భారీ పోలీస్ బందోబస్తు..

**యడ్లపాడు, నవంబర్ 10, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వంకాయలపాడు, మైదవోలు పంచాయితీల పరిధిలోని స్పైసస్ పార్కుకు నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి విచ్చేయనున్న సందర్భంగా పల్నాడు జిల్లా ఎస్పీ శివశంకర్‌రెడ్డి అధ్వర్యంలో పోలీసులు ట్రయిల్ రన్ నిర్వహించారు. తొలుత హెలిప్యాడ్ సమీపం వరకు హెలికాప్టర్ ట్రయిల్ రన్ నిర్వహించింది. అయితే హెలిప్యాడ్ నెమ్ముగా ఉందన్న కారణంగా దిగకుండా వెంటనే వెనుతిరిగి వెళ్లిపోవటం జరిగింది. మరలా శుక్రవారం ఉదయం మరొక్కసారి ట్రయిల్ రన్ నిర్వహించే అవకాశం ఉందని పోలీసులు తెలుపుతున్నారు. స్పైసస్ పార్కులో ఐటిసి కంపెనీ నూతనంగా స్పైసస్ ప్రాజెక్టును సీఎమ్ ప్రారంభించనున్నారు. అక్కడే ఐటిసీ ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ తిలకించి కంపెనీ వారు గుర్తించిన సుమారు వందమంది రైతులతో సమావేశం కానున్నారు. అనంతరం స్దానిక నాయకులు, ప్రజలను కలవటం జరుగుతుందని తెలుపుతున్నారు. అనంతరం గుంటూరు వెళ్లటం జరుగుతుందని అధికారులు తెలుపుతున్నారు. సీఎమ్ కార్యక్రమం సందర్భంగా 636మంది వివిధ క్యాడర్‌లకు చెందిన పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించనున్నారు.



# సిఎం పర్యటన సందర్భంగా రహదారుల్లో పారిశుద్ధ్యం

**యడ్లపాడు, నవంబర్ 10, ప్రభాతవార్త :** సీఎమ్ పర్యటన సందర్భంగా రోడ్లు శుభ్రపరిచే కార్యక్రమాన్ని అర్ అండ్ బీ, పంచాయితీ అధికారులు పూనుకున్నారు. గత కొన్ని నెలలుగా వంకాయలపాడు, ఉప్పరపాలెం గ్రామాల మధ్య రహదారి గుంటలు పడి గ్రామస్తులు ఇబ్బందులు పడుతన్నా పట్టించుకోని అదికారులు సీఎమ్ రాకతో రోడ్లుకు పడిన గుంటలను అఘమేఘాలమీద ప్యాచివర్కులు నిర్వహించుతున్నారు. అదేవిధంగా రోడ్ల వెంట ఉన్న చెత్తాచెదారాన్ని స్దానిక పంచాయితీ మరియు మండల పరిధిలోని వివిధ పంచాయితీలకు సంబంధించి పారిశుధ్యకారి ్మకులు శుభ్రంచేస్తున్నారు. సీఎమ్ రాకతోనన్న రోడ్లు శుభ్రపడుతున్నాయని స్దానికులు అనందం వ్యక్తపరుస్తున్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank
వెంకటేశ్వరపురం బ్రాంచ్ (1391)
డి.నెం. 40-15-9/13. లక్ష్మి విల్లా. లబ్బీపేట. విజయవాడ-520010. ✆ 8331015687

**సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) (ఇకమీదట "చట్టం" గా పిలవబడును) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (2) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: శ్రీ తోట రమణ కుమార్ మరియు శ్రీమతి తోట విజయలక్ష్మి** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము **రూ.20,42,207/- (అక్షరాల ఇరవై లక్షల నలభై రెండు వేల రెండు వందల ఏడు రూపాయలు)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **30.07.2022న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని **09-11-2022 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత, హామీదారు మరియు యావన్మంది ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత, హామీదారు మరియు ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్** వారికి చెల్లించవలసిన బకాయి **రూ.20,42,207/- (అక్షరాల ఇరవై లక్షల నలభై రెండు వేల రెండు వందల ఏడు రూపాయలు)** + వడ్డీ, ఛార్జీలు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

**స్థిరాస్తి వివరములు:**

కృష్ణా జిల్లా, విజయవాడ-10, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, పటమట సబ్-రిజిస్ట్రీ, మొగల్‌రాజపురం, శివాలయం వీధి. ఆర్.ఎస్.నెం. 11/3 నందు మొత్తం 498.0 చ॥గ॥ లేదా 416.328 చ॥మీ॥ స్థలంలో అవిభాజ్యపు 45.27 చ॥గ॥ లేదా 37.85 చ॥మీ॥ ఉమ్మడి వాటాతో, 'మధు ప్లాజా', గ్రౌండ్ ఫ్లోర్‌లో 1080 చ॥అ॥ ప్లింత్ ఏరియా కలిగి అన్ని సౌకర్యాలతోనున్న ఫ్లాట్ నెం. జి-1. **స్థలానికి హద్దులు:** తూర్పు: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: వీరమాచనేని సీతారామయ్య యొక్క ఆస్తి, పడమర: బోయపాటి శ్రీనివాస అప్పారావు యొక్క ఆస్తి, ఉత్తరం: పోరంబోకు నూతి. **ఫ్లాట్‌కు హద్దులు:** తూర్పు: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: వీరమాచనేని సీతారామయ్య యొక్క ఆస్తి, పడమర: గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నెం.జి-2, ఉత్తరం: పార్కింగ్ స్థలం.

తేది: 09-11-2022, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# మంగళగిరి జనసేన నగర అధ్యక్షుడిగా మునగపాటి మారుతి

## --జిల్లాలో కొత్తగా నలుగురు పట్టణ అధ్యక్షుల నియామకం

**మంగళగిరి, నవంబర్ 10, ప్రభాతవార్త :**
ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ఒక మున్సిపల్ కార్పొరేషన్,మరో మూడు పట్టణాలకు పార్టీ అధ్యక్షుల నియామకానికి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఆమోదం తెలిపారు. మంగళగిరి నగర అధ్యక్షులుగా మునగపాటి వెంకట మారుతీరావు ,రేపల్లె పట్టణ అధ్యక్షులుగా రాతంశెట్టి మహేష్,పొన్నూరు పట్టణ అధ్యక్షులుగా ఎస్.కె.కరీముల్లా ,నరసరావుపేట పట్టణ జనసేన అధ్యక్షులుగా జి.వి.ఎస్.ప్రసాద్ నియమితులయ్యారు.నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న ఈ నేతలకు పవన్‌కళ్యాణ్ శుభాభినందనలు తెలిపారు.కుల మతాలకు అతీతంగా ప్రజలకు సేవచేయాలని,పార్టీ అభివృద్ధికి ఇతోధికంగా కృషిచేయాలని ఈ సందర్భంగా వారికి ఉద్బోధించారు.



# వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు

**తాడేపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త :** ధర్మశాస్త్రాలు వేదాల్లోనూ మాతృమూర్తికి అగ్ర తాంబూలం ఇచ్చారని ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ మాతృమూర్తి ప్రాధాన్యతను గుర్తెరగాలని మంగళగిరి తహసీల్దార్ జి.వి.రామ్‌ప్రసాద్ అన్నారు.మంగళగిరిలోని సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలు కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు మమకారాల మాతృమూర్తి నా కృతజ్ఞత భారతీయ సంస్కృతి నా జీవిత లక్ష్యం దాని ద్వారా దేశాభివృద్ధి అనే అంశాలపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు గురువారం నగరంలోని ఐబిఎన్ ప్రెస్‌క్లబ్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ రామ్‌ప్రసాద్,ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మ శాస్త్రాలు వేదాల్లో మాతృమూర్తికి అగ్రతాంబూలం ఇచ్చారని ఆయన పేర్కొన్నారు.వ్యక్తులు బాగుంటే సమాజం బాగుంటుందని తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు.ధర్మాన్ని కాపాడటం సంస్కృతిలో భాగమని అన్నారు.ప్రతి ఒక్క విద్యార్థి మాతృమూర్తికి తగు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.వ్యాసరచనలో విద్యార్థులు రాసిన ప్రతి అంశాన్ని జీవితంలో పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని సత్యసాయి విద్యాసంస్థల కో-ఆర్డినేటర్ సాయికృష్ణ ప్రిన్సిపాల్ ఉదయలక్ష్మి,కన్వీనర్ డాక్టర్ రాయపాటి రామారావు తదితరులు పాల్గొన్నారు.



# 'ఇప్పటంలోని కమ్యూనిటీ హాలు ప్రభుత్వానికి చెందినదే'

**తాడేపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త :** మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి ఇప్పటం గ్రామంలో నిర్మించిన కమ్యూనిటీ హాలు ముమ్మాటికీ ప్రభుత్వానికి చెందిందేనని ఇదే విషయమై ఇటీవల కోర్టు కూడా తీర్పునిచ్చిందని తాడేపల్లి వైసీపీ యూత్‌నాయకులు మున్నంగి వివేకానందరెడ్డి పేర్కొన్నారు.ఇప్పటం గ్రామంలో 2008లో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి ఆనాటి రాష్ట్రమంత్రి,ప్రస్తుత ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు రూ.6లక్షలు ఏసిడిపి నిధులు మంజూరు చేశారని...ఆ తర్వాత నిధులు సరిపోక మరో రూ.3లక్షల నిధులను కూడా అదనంగా కేటాయించారని గుర్తుచేశారు.ఈ నిధులు కూడా సరిపోక గ్రామస్తుల సహకారంతో నిర్మాణాన్ని పూర్తిచేసి 2010లో ఆనాటి నియోజకవర్గ ఎమ్మెల్యే కాండ్రు కమల చేతుల మీదుగా కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు.ఇక 2011వ సంవత్సరంలో కమ్యూనిటీ హాలుకు విరాళాలు సేకరించిన కొందరు పెద్దలు శ్రీకృష్ణదేవరాయ వెల్ఫేర్ సంఘాన్ని ఏర్పాటుచేసి తమ ఆధీనంలోనికి తీసుకున్నారని తెలిపారు.సంఘ ప్రతినిధులు కమ్యూనిటీ హాల్ శంఖుస్థాపన,ప్రారంభోత్సవాలకు సంబంధించిన శిలా ఫలకాలను సైతం తొలగించి పక్కన పడేశారని గుర్తుచేశారు.2011 నుంచి 2019వరకు శ్రీకృష్ణదేవరాయ వెల్ఫేర్ సంఘ ప్రతినిధులు కమ్యూనిటీ హాలు పెత్తనం చెలాయించారన్నారు.ఈ నేపథ్యంలో తాము గత మూడేళ్ళ క్రితం సమాచార హక్కుచట్టం ద్వారా కమ్యూనిటీ హాలు నిర్వహణకు సంబంధిత అధికారులకు దరఖాస్తు సంధించగా కమ్యూనిటీ హాలు ప్రభుత్వానికి సంబంధించేదనని తేల్చి నగరపాలక సంస్థ అధికారులకు అప్పగించడం జరిగిందన్నారు.దీంతో కమ్యూనిటీ హాల్ అభివృద్ధి కోసం నియోజకవర్గ ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి రూ.62లక్షల నిధులను కేటాయించారన్నారు.కమ్యూనిటీ హాలు అభివృద్ధి పనులను అడ్డుకునేందుకు శ్రీకృష్ణదేవరాయ వెల్ఫేర్ సంఘ ప్రతినిధులు గత 2020లో కోర్టును ఆశ్రయించగా...ప్రభుత్వానికి సంబందించిన కమ్యూనిటీ హాలుపై మీ పెత్తనం ఏంటని పిటీషన్ ను కొట్టివేస్తూ ఇటీవల తీర్పునిచ్చిందన్నారు.ఇవేవి తెలుసుకోకుండా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బుధవారం ఇప్పటం పర్యటనలో నోటికొచ్చింది మాట్లాడటం సిగ్గుచేటన్నారు.



# రోటరీయూత్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

**మంగళగిరి, నవంబర్ 10, ప్రభాతవార్త :**
రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో 2022నవంబర్ నెలని యువజనోత్సవాలుగా జరుపుకుంటారు.దీనిలో భాగంగా కళారంగం,విద్యారంగం,క్రీడారంగం మొదలగు విభిన్న రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన,ప్రతిభావంతులైన యువతీ యువకులను ప్రోత్సహించి వారిలో మరింత స్ఫూర్తిని నింపడానికి రోటరీ ఇంటరేనషనల్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా ప్రతిష్టాత్మకమైన యూత్ ఐకాన్ అవార్డ్సను అందించడం జరుగుతుంది .రాష్ట్ర,జాతీయస్థాయిలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన అవార్డులు,రివార్డులు సాధించిన యువతీ యువకులను గుర్తించి వారిని మరంత ప్రోత్సహించుటకై మరియు వారి నైపుణ్యతను ప్రపంచవ్యాప్తం చేయడానికి,యూత్ ఐకాన్ అవార్డు ఇవ్వడం జరుగుతుంది.మంగళగిరి మరియు పరిసర ప్రాంతాల్లో ప్రతిభావంతులైన యువతీ యువకులు ఫోన్ నెంబర్ వాట్సాప్ కి కానీ మరియు కింద ఇవ్వబడినటువంటి ఈమెయిల్ ద్వారా గాని తమ వివరాలను నవంబర్ 18వ తేదిలోపుగా దరఖాస్తు పంపించాల్సిందిగా కోరడమైంది.వీరిలో అర్హులైన వారిని ఎంపికచేసి నవంబర్ నెల చివరి వారంలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో జరుగు రోటరీ యూత్ ఐకాన్ అవార్డ్స సెరిమనీ"లో అవార్డుతో సత్కరించడం జరుగుతుంది.వాట్సాప్ నంబర్ 90593 03150, rotary.mgl@gmail.com ద్వారా వివరాలు పంపగలరని నిర్వహకులు తెలిపారు.



# ఎఎన్‌యులో నైపుణ్య కళాశాల ప్రారంభం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు10,ప్రభాతవార్త:** వర్సిటీలో ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో గురువారం ఇంజనీరింగ్ కళాశాలలో నైపుణ్య కళాశాలను వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ ప్రారంభించారు. ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి ఎంతో ఉన్నత లక్ష్యంతో తీసుకొచ్చిన నైపుణ్య కళాశాలను ఏఎన్‌యులో ఏర్పాటుచేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం అందించే ఇటువంటి ఉన్నత కోర్సులను అధ్యయనం చేసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ఈ కళాశాలలో ఉచితంగా విద్యతో పాటు నైపుణ్యాలు, పెంచుకోవాలన్నారు. ఇక్కడ అందించే ప్రొడక్ట్ డిజైన్ ఇంజనీరింగ్, ఆటోమేటివ్ ఆడిక్టివ్ మానుఫ్యాక్చరింగ్ ఇంజనీరింగ్ కోర్సులను ఇక్కడ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సీఎం ఆలోచనలను ముందుకు తీసుకెళ్తామని వర్సిటీలో ఈ కళాశాలకు అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఏపిఎస్ఎస్‌డిసి డైరెక్టర్, ఎండి, సిఇఓ సత్యన్నారాయణ మాట్లాడుతూ వర్సిటీలో ఏర్పాటు చేసిన కళాశాల నాల్గోదన్నారు. ఈకార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిద్దయ్య, ఎస్‌పిఓసి తౌసిఫ్ అహ్మద్, డాక్టర్ గోపీకృష్ణ, భారతీ తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# బలహీన వర్గాల సంక్షేమమే సిఎం జగన్ ధ్యేయం

**కర్లపాలెం,నవంబర్10,ప్రభాతవార్త:** పెద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని మాజి డిప్యూటీస్పీకర్ కోనా రఘుపతి అన్నారు.గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా కర్లపాలెం మండలం యాజలి పంచాయితి సచివాలయ పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో గురువారం ఉదయం ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల వారికి ఆర్ధికంగా చేయూత నివ్వడంతోపాటు గౌరవ ప్రదమైన జీవితాన్ని ఇచ్చిన ఘనత జగన్ మోహాన్‌రెడ్డికే దక్కుతుందన్నారు .ప్రభుత్వం ఏర్పడిన మూడు సంవత్సరాల తరువాత ఇంటింటికి ప్రజా ప్రతినిధులను పంపించి ప్రభుత్వ పధకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుంటున్న ప్రభుత్వం ఒక్క వైసిపి ప్రభుత్వమేనన్నారు. గడపగడపకు కోనా వెలుతున్నా అందరూ ఎంతో సంతోషంగాపలకరించ ఆయన యోగ క్షేమాలపై వృద్ధ మహిళలు సైతం సూచించటం అచ్చర్యాన్ని కల్గించిందన్నారు.రాష్టంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న నాయకుడు వైఎస్‌జగన్ అని అన్నారు. గ్రామంలో మౌళిక వసతుల కల్పన ప్రణాళిక తయారు చేసి అవసరమైన వాటిని ఏర్పాటు చేయడానిక చర్యలు తీసూోవాలని అదికారులను అదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసి పిట్ల వేణుగోపాల్‌రెడ్డి,ఎంపిపి వనజ,మండల పార్టీ అద్యక్షులు సీతారామిరెడ్డి,సర్పంచ్‌లు,నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# అత్యాచారయత్నం కేసులో నిందితుడికి ఐదేళ్ల జైలు

## కేసును చేధించిన పోలీసు అధికారులకు ఎస్పీ అభినందన

**బాపట్ల,నవంబర్10,ప్రభాతవార్త:**
మార్టూరు పోలీసు స్టేషన్‌పరిదిలో జరిగిన హాత్యాచారయత్నం కేసులో ఒంగోలు రెండవ ఎడిజె కోర్టు నిందితుడికి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష,రూ.3500 జరిమానా విధించటం పట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పోలీసులను ప్రత్యేకంగా అభినందించారు. కేసు వివరాల్లో విలితే మార్టూరు మండలం ద్రోణాదుల గ్రామానికి చెందిన మహిళ భర్త మరణించటంతో ఒంటరిగా జీవిస్తూ ఉంది ఈ నెపద్యంలో 2018 నవంబర్ 3వ తేది మద్యాహ్నం ముద్దాయి బెల్లంకోండ అంకమ్మ బాధితురాలి పై అత్యాచారయత్నానికి పాల్పడడ్డాడు,ఈ సంఘటనలో బాదితురాలు గట్టిగా కేకలువేస్తూ రోకలి బండతో ముద్దాయిని కొట్టి బయలకు పారిపోయి మార్టూరు పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసుకుని ముద్దాయిపై మోపబడిన తగిన సాక్షాలతో రుజువు చేసి అతడిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచాడు,ఒంగోలు రెండబ ఎడిజే కోర్టులో విచారణకురాగా జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ అదేశాల మేరకు సబ్‌డివిజన్‌పోలీసు అధికారి ఎ.శ్రీనివాసరావు పర్యవేక్షణలో మార్టూరు సిఐ అంజనేయరెడ్డి సూచనల ప్రకారం ఎస్ఐ రవీంద్రారెడ్డి ఒంగోలు జిల్లా మానిటరింగ్ టీం ఎఎస్ఐ లక్ష్మినారాయణ,కోర్టు కానిస్టేబుల్ ఏ .కిరణ్ సాక్షులను సరైన పద్దతిలో,నిర్బయంగా సాక్ష్యం చెప్పే విధంగా చేసి కోర్టు హాజరు పర్చటం జరిగింది.కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై.కొండారెడ్డి వాధించి నిందితుడి పై మోపబడిన నేరాన్ని నిరూపించాడు,ఈ మేరకు కోర్టు నిందితుడు బెల్లంకొండ అంకమ్మకు 5 సంవత్సరాలు కారాగార శిక్ష,రూ.3500 జరిమానా విధించింది.ఈ కేసులో ముద్దాయికి శిక్ష పడే విదంగా చర్యలు తీసుకున్న పోలీసుల అదికారులను,కోర్టు సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ప్రత్యేకంగా అభినందించారు.



# వివేకానంద భావప్రచార పరిషత్ భక్తు సమ్మేళనం

**బాపట్ల,నవంబర్10,ప్రభాతవార్త:** మధ్యాంధ్ర రామకృష్ణ వివేకానంద భావ ప్రచార పరిషత్ మూడ భక్తు సమ్మేళనం పట్టనంలోని రామకృష్ణ సేవా సమితి ప్రాంగణంలో ఈ నెల 11,12,13 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు రామకృష్ణ సేవా సమితి నిర్వాహాకులు ఏ .నటరాజన్ తెలిపారు.స్థానిక రామకృష్ణ సేవా సమితిలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాపట్ల,కర్లపాలెం,చీరాల సమితులు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో భక్తులకు,స్త్రీల కు జరిగే సమావేశాల్లో రామకృష్ణ మిషన్ స్వామీజిలు శారధన్ మిషన్ మాతాజీలు,పాల్గొని అధ్యాత్మిక ప్రసంగం చేస్తారన్నారు.దీనితో పాటు భజనలు,సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామన్నారు.ఈ సమ్మేళనంలో దాదపు 500 మంది రామకృష్ణ భక్తులు పాల్గొంటారన్నారు.11వ తేది యువత కోసం సమావేశం,ఉదయం 10 గంటలకు రోటరీ కళ్యాణమండపంలో వివిధ కళాశాలల విద్యార్థులకు సమావేశాన్ని ఏర్పాచేయడం జరిగిందన్నారు. 12వ తేది ఉదయం 7 గంటల నుంచి 13వ తేది మద్యాహ్నం 1గంట వరకు బక్తు సమ్మేళనం జరుగుతుంద న్నారు.ఈ భక్త సమ్మేళనంలో వివిద ప్రాంతాలకు చెందిన స్వామీజిలు పాల్గొంటారన్నారు.భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నిర్వాహాక కన్వీనర్ బేతాళం శ్రీనివాసరాజు,ఏ సురేష్,నరేష్,తదితరులు పాల్గోన్నారు.



# 14లోగా తూర్పు సత్రం స్థలాన్ని ఖాళీచేయించాలి

## లేకుంటే నిరాహార దీక్షకు సిద్ధం: 'జననేన' నేతలు వెల్లడి

**బాపట్ల,నవంబర్10,ప్రభాతవార్త:**
పేరం గరుడాచలం నాయుడు దానం చేసిన తూర్పు సత్రం స్థలాన్ని ఈ నెల 14వ తేదిలోపు ఖాలి చేయించాలని లేని పక్షంలో జనసేన అధ్వర్యంలో నిరాహార దీక్షలు చెపట్టడానికి సిద్ధంగా ఉన్నామని జనసేన నాయకులు నామన వెంకటశివన్నారాయణ తెలిపారు.స్థానిక చీల్‌రోడ్డులోని జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తూర్పు సత్రం స్థలాన్ని కొందరు ప్రవేటు వ్యక్తులకు అనాధికారికంగా వేలం పాట లేకుండా లీజుకు ఇవ్వడం పై ఉన్నతాధికారుల తమ పార్టీ తరుపున వినతీ పత్రాన్ని అందించటం జరిగిందన్నారు.అధికారులు 2రోజుల్లో కాళీ చేయిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటి వరకు ఖాలీ చేయించలేదని ఈ నెల 14వ వ తేది వరకు అధికారులకు సమయం ఇస్తున్నామన్నారు. స్థలాన్ని ఖాలీ చేయించి చుట్టూ ప్రహరి గోడ నిర్మించకపోతే ఈ నెల 15వ తేది నుంచి తూర్పు సత్రం స్థలంలోని పేరం గరుడా చలం నాయుడు విగ్రహం ముందు పార్టీ అధ్వర్యంలో నిరాహార దీక్ష చెపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.




# తరగతి గదుల్లేక విద్యార్థుల అవస్థలు: ఎస్ఎఫ్ఐ

**బాపట్లరూరల్,నవంబర్10,ప్రభాతవార్త:** పాఠశాలల్లో సరైన తరగతి గదులు లేక విద్యార్థులు చెట్ల కింద చదువుతూ అనేక అవస్థలు పడుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మనోజ్ తెలిపారు.మండల పరిదిలోని వెదుళ్ళపల్లి జిల్లా పరిషత్ పాఠశాలను ఎస్ఎస్ఫ్ఐ నాయకులు గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కొంతమంది వ్యక్తులు పాఠశాల కొసం కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని అక్రమించు కోవడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. దీని కారణంగా పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయాయన్నారు. కనీసం విద్యార్థులు చదువుకోవడానికి పూర్తి స్థాయిలో తరగతి గదులు లేవన్నారు.చెట్ల కిందే విద్యార్థులు చదుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింద న్నారు.అకాలంగా వర్షంగా వస్తే విద్యార్థులు ఇంటికి వెల్లాల్సిన పరిస్థితి పాఠశాల్లో నెలకొందన్నారు. వెదుళ్లపల్లి చుట్టుప్రక్కల 8 పంచాయితీల నుంచి సుమారు 700 మంది విద్యార్థులు ఈ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారన్నారు.పాఠశాల్లో చదువుకుంటున్న విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాల్సిన గ్రామస్తులు వారి సోంత ప్రయోజనాల కోసం విద్యార్థుల జీవితాలతో అడుకోవడం సరైన పద్దతి కాదన్నారు. 400 మంది బాలికలు ఉన్న ఈ పాఠశాలల్లో పూర్తి స్థాయి మరుగుదోడ్లు లేకపోవడం బాధాకరం అన్నారు.ఎన్నో సంవత్సరాలుగా నెలకోన్న ఇటువంటి పరిస్థితుల పై నేటికి కూడా స్థానిక ప్రజా ప్రతినిధులు ,అధికారులు పట్టించుకోక పోవడం సిగ్గు చేటన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఈ పాఠశాల పై దృషి సారించి విద్యార్దుల సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఆర్య,తదితరులు పాల్గొన్నారు.



# గుళ్ళపల్లి సచివాలయాన్ని తనిఖీ చేసిన తహాశీల్థార్ ప్రశాంతి

**చెరుకుపల్లి, నవంబరు 10, ప్రభాతవార్తః**
మండలంలోని గుళ్ళపల్లి సచివాలయాని తహాశీల్థార్ ప్రశాంతి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ రికార్డులనుపరిశీలించి ప్రజలకు అందుతున్న సేవల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సిటిజన్ చార్టర్ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఈవూరి విజయబాబు, విఆర్ఓ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలుచేసిన ఏకైక నాయకుడు సిం జగన్

**చెరుకుపల్లి, నవంబరు 10, ప్రభాతవార్తః**
ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసిన ఏకైక ఎంసి వైఎస్ జగన్ మాత్రమేనని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. గురువారం మండలంలోని తుమ్మలపాలెంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఏ ఇంటికి వెళ్ళినా ప్రతి ఒక్కరి మొఖంలో చిరునవ్వు కనిపిస్తున్నదన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పధకాలద్వారా ప్రతి కుటుంబం ఆనందంగా ఉందన్నారు.

# బాపూజీ కన్నకలలను నెరవేర్చిన వైకాపా

**రేపల్లె, నవంబరు 10, ప్రభాతవార్తః**
దేశంలో ఎక్కడాలేనివిధంగా ఆంధ్రప్రదేశ్‌లో బాపూజీ కన్న కలలను సహకారం చేసిన వ్యక్తి సిఎం జగన్మోహనరెడ్డి అని రాజ్యసభ సభ్యుడుమోపిదేవి వెంకటరమణారావు అన్నారు. గురువారం మండలంలోని కైతేపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గడప గడపకు వెళ్ళి ప్రభుత్వ పధకాలు అందినవాలేవా అని తెలుసుకున్నారు.అర్హతుండి పధకాలు అందకపోతే త్వరలో అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ కన్వీనర్ గాదె వెంకయ్యబాబు, సర్పంచ్,వైసిపి నాయకులు కాగితాల సుబ్బారావు, ఎం సుధాకరచంద్రహాసరావు, షేక్‌సుబానీ, చిమటా బాలాజీ, చిత్రాల ఓబేదు, షేక్ అబ్దుల్ కుదూస్, అల్ల ంశెట్టి శ్రీనివాసరావు,ప్రభుత్వ అదికారులు పాల్గొన్నారు.

# లా అండ్ ఆర్డర్‌ను పరిరక్షించేందుకు కృషి

**రేపల్లె, నవంబరు 10, ప్రభాతవార్త ః** తమ సర్కిల్ పరిధిలో లా అండ్ ఆర్డర్‌ను పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని నూతనంగా రేపల్లె సర్కిల్ కార్యాలయంలో డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన టి మురళీకృష్ణ అన్నారు. గురువారం తొలిసారిగా రేపల్లె డిఎస్పీకే బాధ్యతలు చేపట్టిన అనంతరం మురళీకృష్ణ మాట్లాడుతూ 2008 సంవత్సరం నుండి ఎస్ఐగా రేపల్లె పట్టణ పోలీస్‌స్టేషన్లో ఎస్ఐగా పనిచేశానని మరలా ఇదే ప్రాంతానికి డిఎస్పీగా రావటం సొంత ఇంటికి వచ్చినట్లుగా ఉందన్నారు. రేపల్లె, వేమూరు నియోజకవర్గాల్లో లా అండ్ ఆర్డర్ పరిరక్షించి ట్రాఫిక్ నియంత్రించి దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

# గోరుముద్ద పథకాన్ని నిబంధనల ప్రకారం అమలు చేయాలి

**రేపల్లె, నవంబరు 10, ప్రభాతార్తః**
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గోరుముద్ద పతకాన్ని నిబంధనల ప్రకారం అమలు చేయాలని రేపల్లె ఆర్‌డిఓ జగన్నాధం పార్థసారధి అన్నారు. గురువారం మండలంలోని పేటేరు జడ్‌పి పాఠశాలలను, అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పెట్టే గోరుముద్ద పతకంలోకానీ, గర్భిణీ స్త్రీలకు అందించే భోజనాల్లోకాని అవకతవకలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. విద్యార్థులతో కలిసి ఆర్‌డిఓ పార్థసారధి, హెచ్‌ఎం కృష్ణమోహన్, మాజీ ఎంపిటిసి భోజనం చేశారు.

# గడప గడపకు వైసీపీ పట్ల ఆదరణ

**కొల్లిపర,నవంబరు 10 ప్రభాతవార్త:** సంక్షేమ పథకాలు అమల్లో ఎక్కడా అవినీతి లేకుండా పేద ప్రజల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేయటంతో ప్రభుత్వం పట్ల ప్రతి ఇంటిలో మంచి ఆదరణ కనిపిస్తుందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు.గురువారం మండల పరిధిలోని తూములూరు శివారు ఎస్సీ,ఎస్టీ.యాదవపాలెం కాలనీల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నాబత్తుని మాట్లాడుతూ తూములూరులో రూ.5 కోట్ల 52 లక్షల 66 వేలు సంక్షేమం అందించటం జరిగిందన్నారు.ప్రజా సమస్యలను కూడా తెలుసుకుని వాటిని 6 నెలల్లో పరిష్కరించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఎంపిపి భీమవరపు పద్మావతి,ఎంపిడిఓ శ్రీనివాసులు,తహశీల్దార్ నాంచారయ్య,వైసీపీ మండల కన్వీనర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి,తూములూరు, వల్లభాపురం ఉప సర్పంచులు మర్రెడ్డి బ్రహ్మారెడ్డి,అవుతు పోతిరెడ్డి,మండల ఉపాధ్యక్షులు బొల్లిముంత పోతురాజు,అద్దంకి బోసుబాబు,మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి,ఎంపీటీసీ అవుతు బసవపున్నారెడ్డి,మర్రెడ్డి మాధవి,మాజీ సర్పంచ్ బొమ్ము శ్రీనివాసరెడ్డి,కొల్లి రాఘవారెడ్డి,ఈమని హరికోటిరెడ్డి,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



# బ్యాంకు రుణాలను సకాలంలో చెల్లించాలి

## డిఆర్‌డిఏ ఏరియా కో ఆర్డినేటర్ విజేత

**కొల్లిపర,నవంబరు 10 ప్రభాతవార్త:**
పొదుపు సక్రమంగా ఉండటంతో పాటు బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాలను సరైన సమయంలో చెల్లిస్తే అధికంగా రుణాలు పొందవచ్చని డిఆర్‌డిప ఏరియా కో ఆర్డినేటర్ ఎం.విజేత పేర్కొన్నారు.గురువారం మండల కేంద్రం కొల్లిపరలో డ్వాక్రా సంఘాల రికార్డులను ఏరియా కో ఆర్డినేటర్ విజేతతో పాటు ఆడిట్ సీఆర్పీలు పరిశీలించారు.డ్వాక్రా సంఘాల సభ్యులకు తగిన సూచనలు,సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా విజేత మాట్లాడుతూ స్త్రీనిధి నుండి తీసుకున్న రుణాలను కూడా సక్రమంగా చెల్లించాలన్నారు.కార్యక్రమంలో ఏపిఎం ప్రియదర్శిని,సీసీలు లీల,శోభారాణి,నాంచారయ్య,సాంబశివరావు,వీవోఏలు స్రవంతి,ఉమా,సుధారాణి,మెహెనాజ్, గుదిబండి సీత,సరోజా తదితరులు పాల్గొన్నారు.



# ప్రొక్లెయినర్ చోరీపై పోలీసులకు ఫిర్యాదు

**యడ్లపాడు, నవంబర్ 10, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బోయపాలెం గ్రామానికి చెందిన కామినేని వెంకటేశ్వరరావుకు చెందిన ప్రొక్రెయిన్ చోరీకి గురైందని స్ధానిక పోలీసులకు ఫిర్యాదుచేయటం జరిగిందని గురువారం తెలిపారు. వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం క్వారీలో ఉన్న ప్రొక్రెయిన్‌ను లారీమీద ఎక్కించుకొని మంగళవారం రాత్రి సమయంలో తీసుకు పోవటం జరిగిందని, రహదారి వెంట ఉన్న సీసీ కెమారాల అధారంగా పరిశీలించగా ఒక పదిట్రైర్ల లారీపై ప్రొక్రెయిన్ తీసుకు వెళుతున్న దృశ్యాలు కనిపించాయని తెలిపారు. దీని అదారంగా పోలీసులకు ఫిర్యాదుచేయటం జరిగిందన్నారు. దీని విలువ సుమారు 15లక్షల వరకు ఉంటుందన్నారు. అనుమానం ఉన్న కొందరి వ్యక్తుల పేర్లు పోలీసులకు తెలియజేయటం జరిగిందని, వారి విచారణలో అసలు విషయాలు తెలియాల్సి ఉందన్నారు.



# 'వాహనాలపై జరిమానాల పెంపుదల అన్యాయం'

**మాచర్ల, నవంబరు 10 ప్రభాతవార్త :** ఆటో, మోటారు వాహనాలపై జరిమానాలు పెంచేందుకు ప్రభుత్వం జీవో విడుదల చేయడం అన్యాయమని ప్రజాసంఘాల నేతలు, ఆటో యూనియన్ నేతలు అన్నారు. వీరు గురువారం పట్టణంలోని మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. పేద, మధ్య తరగతి ప్రజలు పొట్ట కూటి కోసం ఆటో, మోటారు వాహనాలను నమ్ముకొని జీవిస్తుంటారని, జరిమానాలు పెంచడం వలన ఆటో కార్మికులు రోడ్డున పడే పరిస్థితి దాపురిస్తుందన్నారు. ఇప్పటికే పెరిగిన పెట్రోలు, డీజిల్ ధరలతో రోజంతా వాహనం నడిపినా కుటుంబం గడిచే పరిస్థితి అంతంత మాత్రంగానే ఉందన్నారు. ప్రభుత్వం జీవోను వెంటనే వెనక్కు తీసుకోవాలని కోరారు. అనంతరం రెవెన్యూ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మిద్దెపోగు బాబురావు, మంజుల లక్ష్మయ్య, నర్రా రంగస్వామి, బ్రహ్మోచారి, నజీర్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.



# 'గ్రామాల్లో సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకోవాలి'

**కారంపూడి, నవంబరు 10 ప్రభాతవార్త:** గ్రామాల్లోని సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరించుకునేలా చర్యలు తీసుకునేందుకు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జలజీవన్ మిషన్ కింద మండలంలోని పెద కొదమగుండ్ల, మిర్యాల తదితర గ్రామాల్లో మంచినీటి సరఫరా జరుగుతోందన్నారు. ఒప్పిచర్లలో విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆ శాఖాధికారులను ఆయన కోరారు. గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు, స్తంబాల ఏర్పాటు కోసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని కోరారు. మండల వ్యవసాయ శాఖాధికారి బత్తుల యలమందారెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాలంలో కురిసిన వర్షాలకు మిర్చి పంటకు కొండాకు తెగులు, ఎర్రాకు తెగుళ్లు వస్తున్నాయని, నివారణకు వ్యవసాయ శాఖాధికారుల సూచనలు మేరకు పురుగు మందులు వాడి నివారించుకోవాలని సూచించారు. మండలంలో రైతులందరికీ రైతు భరోసా వర్తించేలా చర్యలు తీసుకున్నామని, పంట నమోదు, ఈకేవైసీ పూర్తిస్థాయిలో చేశామన్నారు. పీఎంజేవై కింద మండలానికి 465 ఇళ్లు మంజూరయ్యాయని హౌసింగ్ ఏఈ జయరావు తెలిపారు. ఇప్పటికే 128 గృహాలను ప్రారంభించాలనే ఆలోచనలో ఉండగా 67 మంది లబ్ధిదారులు మాత్రమే వివిధ దశల్లో నిర్మాణాలు చేశారని, ఒక్కో లబ్ధిదారునికి రూ. 1.85 లక్షలు సేకరించినట్లు చెప్పారు. ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని సర్పంచ్‌లను హౌసింగ్ ఏఈ కోరారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను సమావేశంలో ఎంపీపీ ప్రవేశపెట్టగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ప్రజారోగ్యం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ షేక్ షఫి, పీఏసీసీ అధ్యక్షుడు నల్ల గురవారెడ్డి, ఈవోపీఆర్డీ సత్యప్రసాద్, పంచాయతీ రాజ్ ఏఈ శ్రీలత, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, ఆర్ఐ కీర్తి సుధా స్రవంతి, మండలస్థాయి అధికారులు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# నేడు బాల నాగేంద్రస్వామి తిరునాళ్ల

**దుర్గి, నవంబర్ 10, ప్రభాతవార్త :**
ధర్మవరం శ్రీహరిహర బాలనాగేంద్రస్వామి తిరునాళ్ళ శుక్రవారం వైభవంగా జరగనుంది. ఉదయం సుప్రభాతంతో ప్రారంభం కానున్న తిరునాళ్ళ మహోత్సవం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించనున్నారు. తిరునాళ్ళకు స్థానికులే కాకుండా చుట్టూ ప్రక్కల ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు. సాయంత్రం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరగనుంది. రాత్రికి సినీమ్యూజికల్ లైట్, ప్రముఖ రంగస్థల కళాకారులచే గయోపాఖ్యానం(వార్‌సీన్), దేవనర్తకి, పౌరాణిక నాటక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. శనివారం రాష్ట్రస్థాయి ఎడ్లబండ లాగు పోటీలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఆలయ సన్నిధిలో భారీ అన్నదానం ఏర్పాటు చేశారు.



# ఏపిఆర్‌డిసిలో దీక్షారంభ కార్యక్రమం

**విజయపురిసౌత్, నవంబర్ 10 ప్రభాతవార్త :** స్థానిక గురుకుల డిగ్రీ కళాశాలలో నూతన విద్యార్థులకు దీక్షారంభ కార్యక్రమం (ఇండక్షన్ ప్రోగ్రామ్) నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ ఫార్మాకంపెనీ నాట్కో ఫార్మాలిమిటెడ్ సీనియర్ జనరల్ మేనేజర్ ఎ.వీరనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యకు మించిన శక్తి లేదని, కళాశాల విద్యార్థులు మంచి క్రమశిక్షణ కలిగి ఉన్నారని, కంప్యూటర్, ఇతర ల్యాబ్‌లు బాగుతున్నాయన్నారు. కళాశాలకు చెందిన అర్హత గల ఎంపిసి, బికామ్ విద్యార్థులకు నాట్కోలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. డాక్టర్ పి.రంజిత్‌కుమార్, సీనియర్ హెచ్.ఆర్.మేనేజర్ విద్యార్థులకు విద్య విషయంలో, వృత్తిపరంగా పైకి రావడానికి ఉన్న అవకాశాలను వివరించారు. విద్యార్థులకు శిక్షణా తరగతులను నిర్వహిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వై.ఎన్.ఎస్.చౌదరి మాట్లాడుతూ కళాశాల విశిష్టతను, విద్యార్థుల కృషిని వివరింఆచరు. నాట్కో కంపెనీకి ఇంటర్న్‌షిప్‌లు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కర్యాక్రమంలో ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ యం.సురేష్‌బాబు, ఎటిపి డాక్టర్ బి.వెంకటరమణ పాల్గొన్నారు. రాజనీతిశాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ నయీమ్ బాను వందన సమర్పణ చేశారు.



# నరేంద్రమోడీ గో బ్యాక్

**నరసరావుపేట టౌన్, నవంబర్ 10 ప్రభాతవార్త :** నరేంద్రమోడీ గో బ్యాక్ అనే కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈ నెల 11,12 తేదీలలో దేశ ప్రధాని నరేంద్రమోడీ విశాఖపట్నంకు వస్తున్న సందర్భంగా చేపడుతున్నామని తెలిపారు. గురువారం సిపిఐ, సిపిఎం నాయకులు కాసా రాంబాబు, విజయ్‌కుమార్, వైదన వెంకట్, సత్యనారాయణ, ఉప్పలపాటి రంగయ్య, శ్రీనివాసరెడ్డి, అంజిరెడ్డి, సైదా, గోపాలరావు, డి.శివకుమారి, కామినేని రామారావు, ఆంజనేయనాయక్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొని మాట్లాడారు. ఆంధ్ర రాష్ట్రానికి ఉన్న అతి పెద్ద ప్రభుత్వరంగ సంస్థగా ఉన్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్‌పరం చేయవద్దన్నారు. అదే విధంగా ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించిన పోలవరం ప్రాజెక్ట్, రైల్వేజోన్, కడప స్టీల్ ప్లాంట్, ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు నిధుల కేటాయింపు, ఏపికి ప్రత్యేక హోదా తదితర అంశాలపై కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు సిపిఐ, సిపిఎం నాయకులు తెలియజేశారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి భూమిపూజ

**నరసరావుపేట, నవంబర్ 10 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి గురువారం ఎమ్మెల్యే గోపిరెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లా ఏర్పడిన తర్వాత జిల్లా విద్యాశాఖ కార్యాలయం నూతనంగా ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. కలెక్టరేట్ ఆవరణలో ఎస్పీ, కలెక్టర్ కార్యాలయాల తర్వాత విద్యాశాఖ కార్యాలయం ఉండటం సంతోషమని తెలిపారు. 300 అంతస్తుల శాశ్విత భవనంలో మొదటి అంతస్తుకు భూమిపూజను నిర్వహించామన్నారు. 75 సెంట్ల స్థలంలో మూడు అంతస్తులుగా రూ.75 లక్షల వ్యయంతో కార్యాలయం నిర్మిస్తున్నామన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి వెంకటప్పయ్య, స్వచ్ఛంధ సంస్థలు, జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎం.పి.లు ఈ కార్యక్రమానికి సహకారం అందిస్తున్నారని తెలిపారు. అదే విధంగా ప్రభుత్వం నుండి నిధులు రావడం ఇబ్బందిగా ఉందని, దాతలు స్పందించి ఇస్తున్నటువంటి సహకారానికి విమర్శలు, ఆరోపణలు చేయడం తగదన్నారు.



# ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, ఘంటసాల విగ్రహాలకు భూమిపూజ

**నరసరావుపేట, నవంబర్ 10 ప్రభాతవార్త :**
పట్టణంలోని టౌన్‌హాల్లో జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డిశ్రీనివాసరెడ్డిలు గురువారం ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, ఘంటసాల విగ్రహాలకు భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమానికి పట్టణ ప్రముఖులు కపలవాయి విజయ్‌కుమార్, పొన్నపాటి ఈశ్వరరెడ్డి, పొన్నపాటి విజయ్, బి.ఆర్.సుషీల్‌కుమార్ పాల్గొన్నారు. కలెక్టర్, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ తెలుగు చిత్ర పరిశ్రమలో ఘంటసాల, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గానగాంధర్వులుగా పేరు పొందారని తెలిపారు. తెలుగు పాటలకు వారు అఖండ కీర్తిని తీసుకువచ్చారన్నారు. వారి పాటలకు తెలుగుభాష కీర్తి పెరిగిందన్నారు. టౌన్‌హాల్లో ఆ మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. దాతలు ముందుకువచ్చి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడం శోభపరిణామం అని అన్నారు. వచ్చే నెల 4వతేదీన ఘంటసాల శతజయంతి సందర్భంగా వారి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ కట్టా రమేష్‌బాబు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



# 14 నుండి 20 వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**నరసరావుపేట, నవంబర్ 10 ప్రభాతవార్త :** పల్నాడురోడ్డులోని శాఖాగ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఈ నెల 14 నుండి 20 వరకు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి తెలియజేశారు. వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వకృత్వం, జనరల్ క్విజ్, పద్యాల పోటీ, ముగ్గుల పోటీ నిర్వహిస్తామన్నారు. అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొనే విధంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. 20వతేదీన ప్రముఖులచే ప్రశంసాపత్రాలు, బహుమతులను విజేతలకు అందజేస్తామని గ్రంథాలయ అధికారి తెలియజేశారు.

# జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో వాగ్దేవి కళాశాల విద్యార్థుల ప్రతిభ

**నరసరావుపేట, నవంబర్ 10 ప్రభాతవార్త :** జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొని మంచి ప్రతిభ చూపారు. వివరాలను కళాశాల కమిటీ డైరెక్టర్లు రాయల శ్రీనివాసరావు, ఓగూరి నాగేశ్వరరావు, పాశం కృష్ణారావు, మద్దుల కోటేశ్వర రావు, కృష్ణకిషోర్, అచ్యుతరావు, ఫిజికల్ డైరెక్టర్ అంజి పాల్గొని వివరాలను తెలియజేశారు. అండర్-19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో వాగ్దేవి విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ నెల 8వతేదీన ఖాజీపాలెంలోని డిగ్రీ కళాశాలలో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు జరిగాయన్నారు. గెలుపొందిన తమ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. రన్నింగ్, ట్రిబుల్ జంప్, జావలింగ్, షాట్‌పుట్‌త్రోలో బాలుర విభాగంలో పవన్, వినేష్, అశోక్, వెంకటేష్, సాయికృష్ణ, నాగరాజు, బాలికల విభాగంలో మౌనిక, మస్తాన్‌బి, షాజహాన్, టి.మనోజు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించారు. జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలలో తమ విద్యార్థులు కోటేశ్వరరావు, పి.హారికలు తమ ప్రతిభతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు డైరెక్టర్ రాయల శ్రీనివాసరావు ఈ సందర్భంగా వివరించారు.



# హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ షాపులకు వేలం

**నరసరావుపేట, నవంబర్ 10 ప్రభాతవార్త :** పురపాలక సంఘ పరిధిలోని 6వ వార్డులో ఉన్న హోల్‌సేల్ మార్కెట్ కాంప్లెక్స్‌లోని షాపులకు వేలంపాటను గురువారం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ బాబాపేటలోని నాగసరపు సుబ్బరాయగుప్తా మార్కెట్‌లోని 87 షాపులకు లీజు పద్ధతిలో కేటాయించేందుకు వేలంపాట జరిగిందన్నారు. బహిరంగ వేలంపాటలో 22 షాపులకు మాత్రమే పాటదారులు పాల్గొని పాడుకున్నట్లు తెలిపారు. మిగిలిన షాపులకు ఎవరూ రాలేదని, తిరిగి వేలం నిర్వహించడం జరుగుతుందని కమిషనర్ రవీంద్ర తెలియజేశారు.



# అర్హతే ప్రామాణికంగా ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు

: ఎమ్మెల్యే 'బొల్లా'

**నూజెండ్ల,నవంబర్10,ప్రభాతవార్త:** నవరత్నాలుతో పేదలను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా వైకాపా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, ఎన్నికల వాగ్దానాల మేరకు కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 108వ రోజు మండలంలోని వి. అప్పాపురం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు,

### వి.అప్పాపురంలో ఎమ్మెల్యేకు ఘనస్వాగతం
### అగ్రహారం భూముల సర్వేపై రైతులు హర్షం



మండల పార్టీ సీనియన్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టారు. గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని కలిసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని స్వయంగా ఎమ్మెల్యే బొల్లా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుందని వైకాపా పాలనలో తమకు ఎలాంటి లోటు లేదని అమ్మఒడి, చేయూత తదితర పథకాలతో తమ కుటుంబాలకు ఎంతో మేలు జరిగిందని గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే బొల్లాకు కృతజ్ఞతలు చెప్పారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకాపాకు ఓటు వేయని వారికి కూడా తమ ప్రభుత్వంలో పూర్తి న్యాయం చేస్తున్నామన్నారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు చేస్తాం తప్ప పరిపాలనలో ప్రజలందరి సంక్షేమమే లక్ష్యంగా తాము పని చేస్తామన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాయన్నారు. అగ్రహారం, ఈనాం భూములు సాగు చేసుకుంటున్న రైతుల సమస్య పరిష్కరించేందుకు తాను చిత్తశుద్ధితో పని చేస్తున్నామని చెప్పారు. గత పాలకులు అగ్రహారం రైతుల సమస్యలు పట్టించుకోవడంలో వైఫల్యం చెందారన్నారు. సర్వే చేయించి సగ్రమ నివేదిక తయారు చేయించి రైతులకు శాశ్విత హక్కు పత్రాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ చెందిన పాలపర్తి పెద్ద అయ్యన్న, గర్నెపూడి జేజయ్య కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో వైకాపాలో చేరారు. కార్యక్రమంలో ఎంపిపి మేడం జయరామిరెడ్డి, మండల వైకాపా కన్వీనర్ నక్కా నాగిరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ గంధం బాలిరెడ్డి, సొసైటీ ఛైర్‌పర్సన్ పిచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు చిన్నబ్బాయి, సర్పంచ్ రోజారాణి, ఎంపిటిసి సుభాషిణి, సర్పంచ్ కంచర్ల బాబు, పరిమి శేషు, నాయకులు కొమిరిశెట్టి రామారావు, వంగూరి ప్రసాద్, ముప్పరాజు వెంకటేశ్వర్లు, పారా వెంకటేశ్వర్లు, గాదె నాగార్జునరెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

# చీకటీగలపాలెంలో న్యాయ విజ్ఞాన సదస్సు

**వినుకొండ,నవంబర్10,ప్రభాతవార్త:** మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఛైర్మన్, వినుకొండ సివిల్‌జడ్జి ఏ. తౌషిద్‌హుసేన్ పాన్ ఇండియా అవేర్నెస్‌లో క్యాంపెయిన్‌లో భాగంగా న్యాయవాదులతో కలసి మండలంలోని చీకటీగలపాలెం గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు ఆరే. సామ్రాజ్యంతోపాటు పాల్గొన్న జడ్జి, న్యాయవాదులు ప్రామసరీనోటు, ఆస్తులు పంపకాలు, రిజిష్ట్రేషన్ తదితర చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఉచిత న్యాయ సలహా కోసం లోక్‌అథాలత్‌ను సంప్రదించాలని జడ్జి తెలిపారు. కార్యక్రమంలో పి.వి రమణారెడ్డి, చెన్నకేశవరెడ్డి, రామాంజనేయరెడ్డి, ఎస్.ఐ చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్పలకు సద్ది వితరణ

**వినుకొండ, నవంబర్10, ప్రభాతవార్త:** సృష్టిలో అన్నదానాన్ని మించిన దానం మరొకటి లేదని మాజీ కౌన్సిలర్ వాసిరెడ్డి హనుమంతరావు అన్నారు. పాత శివాలయంలో అయ్యప్పమాలదారులకు సద్ది వితరణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. వాసిరెడ్డి హనుమంతరావు స్వాములకు స్వయంగా సద్ది వితరణ చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తాలూకా యూనిట్ సమావేశం

**నరసరావుపేట, నవంబర్ 10 ప్రభాతవార్త :**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తాలూకా యూనిట్ సమావేశం గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షులు శిద్దాబత్తుని వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. అసిస్టెంట్ కమిషనర్ వాణిజ్యపన్నులశాఖ నరసరావుపేట సర్కిల్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ నెల 18న గుంటూరులో జరిగే ద్వితీయ కౌన్సిల్ సమావేశానికి ఉద్యోగుల సమీకరణ, ఉద్యోగుల పెండింగ్ సమస్యల గురించి చర్చించారు. సమావేశంలో నాయకులు ఎస్.శ్యామ్‌ప్రసాద్, మంచాల కిషోర్‌కుమార్, పున్నారెడ్డి, నాగబాబు, ఎన్టీఆర్, విద్యాసాగర్, ఎం.చాణిక్య పాల్గొన్నారు.

# జనసేన పట్టణ అధ్యక్షునిగా న్యాయవాది జి.వి.ఎస్.ప్రసాద్

**నరసరావుపేట, నవంబర్ 10 ప్రభాతవార్త :** జనసేన పార్టీ నరసరావుపేట పట్టణ అధ్యక్షులుగా న్యాయవాది జి.వి.ఎస్.ప్రసాద్ నియమితులయ్యారు. గుంటూరు జిల్లాలో నలుగురిని తిరిగి నియమిస్తూ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఉత్తర్వులు జారీ చేశారు. పట్టణ అధ్యక్షులుగా నియమితులైన జి.వి.ఎస్.ప్రసాద్ గతంలోనూ పట్టణ అధ్యక్షుని స్థానంలో నిలిచి పార్టీ బలోపేతానికి కృషి చేశారు. నూతనంగా నియమితులైన వారు తమ విధులను విజయవంతంగా నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అధినేత పవన్‌కళ్యాణ్‌తో పాటు నియోజకవర్గ ఇన్‌చార్జి సయ్యద్ జిలానీ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జి.వి.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ తనకు మరోసారి అవకాశం కల్పించిన జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు, నియోజకవర్గ ఇన్‌చార్జి సయ్యద్ జిలానీకి, పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు.



# వైకాపా పాలనలో గ్రామాల్లో సమస్యలు

**వినుకొండ,నవంబర్10,ప్రభాతవార్త:** రాష్ట్రంలో తుగ్లక్ పాలన నడుస్తుందని పేదలపై పన్నులు వేసి అడ్డంగా దోపిడి చేస్తున్న జగన్‌రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పి గద్దె దించాలని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని కొప్పుకొండతండా, గణేష్‌నిపాలెం గ్రామంలో బాదుడే-బాదుడు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న జీ.వీకి

### రైతులను ఆదుకోవడంలో విఫలం
### ఎమ్మెల్యే 'బొల్లా'కు అక్రమార్జనే ధ్యేయం: జివి విమర్శ

గ్రామస్తులు, మండల, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని ప్రతి ఒక్కరిని కలసి సమస్యలు తెలుసుకున్నారు. జీ.వీ మాట్లాడుతూ ప్రజలపై అడ్డగోలుగా పన్నుల భారం మోపి దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసర ధరలు అదుపు చేయలేని అసమర్థ ప్రభుత్వం అని విమర్శించారు. విద్యుత్, ఆర్టిసి, పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్నంటుతున్నాయని సామాన్యులు బ్రతకలేని దుస్థితి తీసుకువచ్చారని మండిపడ్డారు. టీడీపీ పాలనలో ప్రజలపై పన్ను భారం లేదని, నిత్యవసర ధరలు పూర్తి స్థాయిలో అదుపులో ఉంచామన్నారు. గ్రామాల్లో ప్రతి వీధికి సిమెంటు రోడ్డు వేసి సైడు డ్రైన్లు వేశామన్నారు. టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి వైకాపా పాలనలో




నాశమవుతుందని దుయ్యబట్టారు. రైతులు నష్టపోయి అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని దీనికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమన్నారు. రైతులు, కౌలు రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఇసుక, మద్యం, రేషన్ బియ్యం మాఫియాతో వందల కోట్లు అక్రమంగా సంపాదించారని ఆరోపించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆకుమళ్ళ ఖాసిం, నాయకులు మద్దుకూరి రామబ్రహ్మం, ముత్తినేని ఏడుకొండలు, చల్లా ప్రసాద్, కర్లకుంట వెంకట నరసయ్య, కానాల వెంకటేశ్వరరెడ్డి, యాదగిరి రామయ్య, కర్నాటి వెంకటరెడ్డి, మాదినేని ఆంజనేయులు, మక్కెన రమేష్, మాదాల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# జాన్ అబ్రహం మాత్రమే మా ఛాయిస్



షారూక్‌ఖాన్ టైటిల్ పాత్రలోనటిస్తున్న భారీయాక్షన్ థ్రిల్లర్ పఠాన్.. రీసెంట్‌గా ఈ సినిమా టీజర్‌ను యూనిట్ విడుదల చేసింది.. టీజర్‌లో గమనిస్తే పఠాన్‌చిత్రంలో జాన అబ్రహం షారూక్‌ఖాన్ బద్ధ శత్రువు పాత్రలో నటించారు.. తన లుక్ కూడ కూల్‌గా కన్పిస్తుంది.. అయితే అతను తన శత్రువు పూర్తి నాశనం చేయాలనుకునే సైనికుడు.. ఎలాన్‌తో కలిసి జాన్ మాత్రమే అలాంటి పాత్రలో నటించగలని భావించారు. నిజంగానే ఆయనతన నటనతో మమ్మల్ని థ్రిల్ చేశారని డైరెక్టర్ సిద్ధార్థ్ ఆనంద్ అన్నారు. పఠాన్ చిత్రం లార్జర్ దేన్ లైఫ్ మూవీ అన్నారు. అలాంటి సినిమాలో ధీటైన విలన్ ఉండాలని మేం భావించామని, స్క్రీన్‌పై అతని ప్రజెన్స్ ఓ కరెంట్ లాగా ఉండాలని, క్రూరత్వంతో కూడినట్టు ఉండాలని మేం ఆశించా మన్నారు. అందుకనే జాన్ అబ్ర హంను దృష్టిలో

**సిద్ధార్థ్ ఆనంద్**

పెట్టుకునే ఆ పాత్రను రాసుకున్నాను అని అన్నారు.. తను ఇంకా మాట్లాడు తూ, జాన్ ఈసినిమాకు మా మొదటి ప్రాధాన్యతే కాదు. అతను మాత్రమే ఆ పాత్రకు న్యాయం చేస్తాడని, అతన్నే తీసుకోవాల నుకున్నానని అన్నారు. ఎందుకంటే సినిమాలో ఓ పవర్‌ఫుల్ ప్రతినా యకుడు ఉన్నపుడు ప్రేక్షకులు దాన్ని ఎంజాయ్ చేస్తారని, అందుకు తగ్గట్టే టీజర్‌లో ప్రతి సన్నివేశానికి ప్రేక్షకుల నుంచిఅమేజింగ్‌స్పందన వచ్చింద న్నారు.. షారూక్‌ఖాన్ కు పాత్ర ధీకొట్టే నరరూప రాక్షసుడి లాంటి జాన్‌తనదైన నటనతో ప్రాణం పోశాడని అన్నారు. షారూక్,జాన్ అబ్రహం మధ్య సన్నివేశాలు సీట్ ఎడ్జ్‌గా ఉంటూ ప్రేక్షకులను థ్రిల్ చేస్తాయన్నారు. కాగా ఈచిత్రం జనవరి 25, 2023 న హిందీ, తెలుగు,తమిళ భాషల్లో విడుదల కానుంది.

## ఇంటివాడు కాబోతున్న యంగ్ హీరో నాగశౌర్య
## 20న అనూషతో బెంగళూరులో వివాహం

యంగ్ హీరో నాగశౌర్య ఓఇంటి వాడు కాబో తున్నారు.. ఈనెల 20న అనూషతో ఆయన వివాహం జరగనుంది.



బెంగళూరు జెవివి మారియట్ వివాహ వేడుకకు వేదిక కానుంది.. ఆరోజు ఉదయం 11.25 గంటలకు పెళ్లి ముహూర్తం ఖరారుచేశారు. కాగా నవంబర్ 19న మెహందీ వేడుకతో ప్రీ వెడ్డింగ్ వేడుకలు ప్రారంభంకానున్నాయి.. బెంగళూరులో రెండు రోజులపాటు ఈ వివాహ వేడుక అంగరంగ వైభవంగా జరగనుంది.

# 'ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం'

వెర్సటైల్ హీరో అల్లరి నరేష్ నటించిన తాజా చిత్రం ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం ఈనెల 25న థియేటర్లలో విడుదల కాబోతోంది.. ఏఆర్ మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని జీస్టూడియోస్‌తో కలిసి హాస్య మూవీస్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ట్రైలర్‌తో టీమ్ ప్రమోషన్ వర్క్‌ను స్టార్ట్ చేయబోతోంది.. ట్రైలర్‌కు సంబంధించి థియేట్రికల్ , డిజిటల్ రిలీజ్ కోసం మేకర్స్ వేర్వేరు తేదీలను లాక్ చేశారు.. నవంబర్ 11న థియేట్రికల్ ట్రైలర్‌విడుదల కానుండగా, డిజిటల్ వెర్షన్ నవంబర్ 12న విడుదల చేస్తున్నారు. ఈచిత్రం ట్రైలర్‌ను సమంత నటించిన యశోద,



హాలీవుడ్ యాక్షన్ అడ్వెంచర్ బ్లాక్ పాంథర్, వాకండ ఫరెవర్ చిత్రాలను ప్రదర్శించే అన్ని థియేటర్లలో విడుదల చేయ నున్నారు. ట్రైలర్ రిలీజ్ పోస్టర్‌లో అల్లరి నరేష్ అడవిలో గిరిజనులతో కలిసి నడుస్తూ సీరియస్‌గా కన్పిస్తున్నారు.. అతని పక్కనే ఒక వ్యక్తి నరేష్ చేయిపట్టుకుని రావటం కన్పిస్తోంది.. పోస్టర్ విడుదల తేదీని చూపిస్తోంది.. ఈచిత్రంలో అల్లరి నరేష్ గిరిజన ప్రాంతమైన మారేడుమిల్లిలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ఎన్నికల విదులు నిర్వహించే ప్రభుత్వ అధికారిగా ఇంటెన్స్ పాత్రలో కన్పించనున్నారు.. ఆనంది హీరోయిన్‌గా నటిస్తున్న ఈచిత్రంలో వెన్నెల కిశోర్, ప్రవీణ్, సంతప్ రాజ్ ముఖ్యపాత్రల్లో కన్పించనున్నారు. బాలాజీ గుత్తా సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రానికి శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు..

## ధనుష్ 'సార్' మాస్టారు ..మాస్టారు

ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగవంశీ నేతృత్వంలో పలు చిత్రాల నిర్మాణంతో దూసుకుపోతున్న ప్రసిద్ధ చిత్ర నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ స్టార్ యాక్టర్ ధనుష్‌తో జతకడుతూ సార్. చిత్రాన్ని శ్రీమతి సౌజన్య '(ఫార్చ్యూన్ ఫోన్ సినిమాస్ సంస్థ)తో కలిసి



నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ చిత్ర నిర్మాణ సంస్థ సార్ కు సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. సార్ ధనుష్‌తో సంయుక్తమీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెలుగు, తమిళంలో నిర్మిస్తున్న ఈ ద్విభాషాచిత్రం సార్ (తెలుగు),వాతి(తమిళం) నిర్మాణ కార్యక్రమాలు ముగింపు దశలో ఉన్నాయి. మరోవైపు చిత్రం పాటల ప్రచార పర్వం వైపు మేకర్స్ అడుగులువేశారు. ఇందులో భాగంగా చిత్రానికి సంబంధించిన తొలి గీతాన్ని గురువారం విడుదలచేశారు.. మాస్టారు.మాస్టారు. నా మనసును గెలిచారు.. అంటూ సాగే ఈ గీతానికి తమిళంలో ధనుష్, తెలుగులో రామజోగయ్యశాస్త్రి సాహిత్యం అందించటం విశేషం.. జివి ప్రకాష్ స్వరాలు , శ్వేతా మోహన్ గళం పోటీపడ్డాయని అన్పిస్తోంది. పాట చిత్రీకరణ కూడ అంతే నాయక, నాయికల భావోద్వేగాలు, కన్పించే దృశ్యాలు, వారి అభినయం ప్రేక్షకుల మనసుకు హత్తుకునేలా ఉన్నాయి.. కళాశాల నేపథ్యలో శేఖర్ మాస్టర్ నేతృత్వంలో చిత్రీకరించనున్న ఈ గీతం చిత్ర కథానుసారం హీరో ప్రవర్త, అతని మంచి మనస్తత్వం, గొప్పతనం గుర్తెరిగిన హీరోయిన్ సంయుక్త మీనన్ మనసు ప్రేమైక భావనకు గురైన సందర్భం.. ఆ ఊహల్లో. అలాంటి నేపథ్యంలో వచ్చే గీతమిది.. కాగా ఇటీవలవిడుదలైన ప్రచార చిత్రాలు సార్ చిత్రంపైమంచి అంచనాలు పెంచేశాయి.. విద్యావ్యవస్థ తీరుతెన్నుల మీదుగాహీరో సాగించే ప్రయాణం అందులోని సమస్యలు,సంఘటనలు సార్ జీవితాన్ని ఏ తీరానికి చేర్చాయన్నది ఆసక్తి కల్గిస్తుందని నిర్మాతలు తెలిపారు.

## సహస్ర ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెం1 ప్రారంభం





సహస్ర ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెం1 చిత్రం పూజాకార్యక్రమాలు హైదరాబాద్‌లో లాంఛనంగా ప్రారంభం అయ్యాయి. విశ్వంత్ హీరోగా, శిల్పా మంజునాథ్ , రియా సచ్‌దేవ్ ప్రధాన పాత్రలుగా తెరకెక్కుతున్న ఈచిత్రం ద్వారా బసిరెడ్డి రానా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. బొమ్మరిల్లు భాస్కర్, సుద్దాల అశోక్ తేజ ఈచిత్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కు తున్న ఈసినిమాకు రామ్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. హైదరాబాద్,కర్నూలు పరిసర ప్రాంతాల్లో ఈసినిమా షూటింగ్ జరుపుకోనుది.. నాగేంద్ర బుచ్చిరెడ్డి నిర్మిస్తున్న ఈచిత్రం రెగ్యులర్ షూటింగ్ ఈనెల14 నుంచి ప్రారంభం కానుంది.. సీనియర్ నటుడు సాక్షి రంగారావు తనయుడు సాక్షి శివ, శ్రీధర్‌రెడ్డి ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రం టైటిల్‌ఫస్టులుక్‌ను త్వరలో విడుదల కానుందని మేకర్స్ తెలిపారు.. సీట్‌ఎడ్జ్ క్రైమ్‌థ్రిల్లర్‌గా ఈచిత్రం రూపొందనుంది.

# 'నేను స్టూడెంట్ సార్'..



యంగ్ హీరో బెల్లంకొండ గణేష్ యాక్షన్‌థ్రిల్లర్ నేను స్టూడెంట్ సార్. ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో ప్రొడక్షన్ నెం2గా వస్తున్నఈచిత్రాన్ని 'నాంది' సతీష్ వర్మ నిర్మిస్తున్నారు. నూతన దర్శకుడు రాకేష్ ఉప్పలపాటి దర్శకత్వం వహిస్తున్నారు. దర్శకుడు కృష్ణచైతన్య కథను అందించారు. ఫస్ట లుక్ పోస్టర్ల ద్వారా ప్రధాన పాత్రలం దరినీ పరిచయంచేసిన మేకర్స్ తాజాగా ఓ ఫన్నీ వీడి యో ద్వారా సినిమా టీజర్ రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. ఈవీడియోలో గణేష్‌ను నేను స్టూడెంట్ సార్ టీజర్ గురించి వేర్వేరువ్యక్తులు అడగటం, ఫైనల్‌గా అతను తేదీని రివీల్ చేయటం ఆసక్తిగా ఉంది.. నేను స్టూడెంట్ సార్ టీజర్ నవంబర్ 12న విడుదలకానుంది.. పోస్టర్‌లో గణేష్ సీరియస్ లుక్‌లోకన్పిస్తున్నారు. అలాగే గణేష్ పై ఎటాక్ చేసేందుకు బస్‌లు చుట్టుముట్టటం గమనించ వచ్చు.. ఈచిత్రంతో అలనాటి నటి భాగ్యశ్రీ కూతురు అవంతిక దస్సాని హీరోయిన్‌గా పరిచయం కాబోతోంది.. సముద్రఖని, సునీల్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రానికి మహతిస్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు..

# 'నచ్చింది గాళ్ ఫ్రెండూ'.. ఆకట్టుకుంటుంది..



ఉదయ్ శంకర్ హీరోగా నటించిన రొమాంటిక్ థ్రిల్లర్ మూవీ నచ్చింది గాళ్ ఫ్రెండూ.. జెన్నీఫర్ ఇమ్మాన్యుయేల్ నాయిక గా నటించింది. ఈచిత్రాన్ని శ్రీరామ్ మూవీస్ బ్యానర్‌పై అట్లూరి ఆర్.సౌజన్య సమర్పణలో అట్లూరి నారాయణరావు నిర్మించారు. గురుపవన్ దర్శకత్వం వహించారు. ఈనెల 11న ఈచిత్రం రిలీజ్ కానుంది.. ఈ సందర్భంగా చిత్ర విశేషాలను నిర్మాత అట్లూరి నారాయణరావు తెలిపారు.. ఆయన మాటల్లోనే.. హీరో నారా రోహిత్ నాకు మంచి మిత్రుడు. నిర్మాతగా ఫిల్మ్ ఇండస్ట్రీలోకి రావాలని అనుకున్న పుడు ఆయనకు చెబితే ముందు డిస్ట్రిబ్యూషన్ సైడ్ ఇన్వాల్వ్ అవటం, బిజినెస్ తెలుసుకున్నాక ప్రొడ్యూసింగ్ చేస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు.. అలా నారా రోహిత్ నటించిన సావిత్రి సినిమాను కొన్ని ఏరియాలు పంపిణీ చేశాం.. తర్వాత శ్రీవిష్ణు హీరోగా నీదీ నాదీ ఒకే కథ చిత్రాన్ని నిర్మించాం.. ఈసినిమా మంచి విజయాన్ని అందుకుంది.. మా సంస్థకు కమర్షియల్ సక్సెస్‌తోపాటు విమర్శకుల ప్రశంసలుకూడ దక్కాయి.. ఉదయ్ శంకర్‌నాన్న శ్రీరామ్ గారు మా గురువుగారు. ఉదయ్ నటించిన ఆటగదరా శివా... మిస్ మ్యాచ్ , క్షణ క్షణం వంటిచిత్రాలు చూశాక..ఆయన హీరోగా మంచిథ్రిల్లర్ హ్యూమర్ సినిమాలు చేయొచ్చు అన్పించింది.. చెన్నైలో కొందరు దర్శకులు, రచయితలు చెప్పిన కథలు విన్నా అవి ఆకట్టుకోలేదు.. గురుపవన్ తనకుచెప్పిన కథ గురించి ఉదయ్ మాతో డిస్కస్ చేశారు.. ఆ కథను మేమూ విన్నాం. బాగా నచ్చటంతో ఈసినిమాను సెట్స్ మీదకు తీసుకెళ్లాం.. ఉదయ్ కామెడీబాగా డీల్ చేయగలడు.. అందుకే ఈచిత్రాన్ని కేవలం థ్రిల్లర్ ఎలిమెంట్స్‌తో కాకుండా కామెడీ, రొమాన్స్ చేర్చాం. .లవ్‌స్టోరీ అంటేకేవలం ఒకఅబ్బాయి అమ్మాయి వెంట పడటం , బాధ్యత లేకుండా తిరగటం చూపిస్తుంటారు. ఈసినిమా అలా ఉండదు.. మన యువతకూ కొన్ని లక్ష్యాలు, బాధ్యతలు, దేశంపట్ల ప్రేమ ఉన్నాయని చెబుతున్నాం..అదే ఈ మూవీలో ప్రత్యేకత.. ఉదయ్ రాజారాం పాత్రలో ఆకట్టుకునేలా నటించాడు.. హీరో యిన్‌క్యారెక్టర్ కూడ బాగుంటుంది.. మధునందన్ ఫ్రెండ్ రోల్ చేశాడు.. ఈ మూడు పాత్రల మధ్యే మేజర్ సినిమా సాగుతుంది.. ఇది రోడ్ జర్నీ మూవీ కాదు. కొన్ని సీన్స్ ఉంటాయి. సినిమాషూటింగ్‌లోమేం ఎక్కడా ఇబ్బంది పడలేదు. సొంతంగా సినిమాను డిస్ట్రిబ్యూట్ చేస్తున్నాం.. దర్శకుడు గురుపవన్ కత ఎలా చెప్పాడో అలాగే బాగా తెరకెక్కించాడు..చెప్పిన షెడ్యూల్స్ చెప్పినట్టు కంప్లీట్ చేశాడు..ఒక టీంలా కష్టపడ్డాం..సినిమా బాగా వచ్చింది. మంచి విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాం..త్వరలో ఉదయ్‌తో మరోసినిమా చేస్తున్నాం..అలాగే నారా రోహిత్ హీరోగా ఓచిత్రాన్ని, ఓ పెద్ద హీరోతో ఇంకో సినిమా ప్లాన్ చేస్తున్నాం.. ఇవన్నీ నెక్ట్స్ ఇయర్ సెట్స్ మీదకు వస్తాయి.




# లవ్,సస్పెన్స్ థ్రిల్లర్‌గా 'నేనెవరు'

క్రాశల్ క్రియేషన్స్ పతాకంపై భీమినేని శివప్రసాద్-తన్నీరు రాంబాబు నిర్మాతలుగా, నిర్ణయ్ పల్నాటి దర్శకత్వం వహించిన చిత్రం 'నేనెవరు'.. పూనమ్ చంద్-కుమావత్ కిరణ్‌కుమార్ మోటూరి సహ నిర్మాతలు. ప్రముఖ ఎడిటర్ దివంగత కోలా భాస్కర్ తనయుడు కోలా బాలకృష్ణ హీరోగా నటిస్తున్నారు. ఈచిత్రంలో సాక్షిచౌదరి హీరో యిన్. తనిష్క రాజన్, గీత్‌షా సహాయపాత్రల్లో నటిస్తున్నారు. బాహుబలి ప్రభాకర్ విలన్‌గా నటిస్తున్నారు. రాధ గోపి తనయుడు ఆర్‌జి సారధి ఈచిత్రం ద్వారా సంగీత దర్శకుడిగా పరిచయం అవు తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈచిత్రాన్ని ఈనెల 25నప్రేక్షకులముందుకు తీసుకొస్తు న్నారు. ఇటీవల విడుదలైన టీజర్‌కు అనూహ్య స్పందన లభిస్తోందని, లవ్, సస్పెన్స్ అండ్ క్రైమ్ థ్రిల్లరగా రూపందిన ఈచిత్రం కచ్చితగా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచుతుందని దర్శకుడు నిర్ణయ్ పల్నాటి తెలిపారు. హీరో కోలా బాలకృష్ణ , దర్శకుడు నిర్ణయ్, సంగీత దర్శకుడు అర్‌జి సారధిలకు చాలామంచి పేరు తెస్తుందని నిర్మాతలు భీమినేని శివప్రసాద్, తన్నీరు రాంబాబు పేర్కొన్నారు. ఈచిత్రంలో రాజా రవీంద్ర, దిల్ రమేష్, డిఎల్ రావు, తాగుబోతు రమేష్, వేణు, సుదర్శన్‌రెడ్డి,నీరజ ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు.



# మాల్దీవుల్లో అగ్నిప్రమాదం 9 మంది భారతీయులు మృతి!



**మాలె, నవంబరు 10:** మాల్దీవుల రాజధాని మాలెలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఇప్పటి వరకూ అందిన సమాచారం ప్రకారం ఈ ఘటనలో 10 మంది మరణించారు. మృతుల్లో తొమ్మిది మంది భారతీయులున్నారని అగ్నిమాపక సిబ్బంది వెల్లడించారు. మరొకరు బంగ్లాదేశ్‌కు చెందిన వ్యక్తని తెలిపారు. మాలెలోని కిక్కిరిసిన భవనంలో ఈ అగ్నిప్రమాదం జరిగింది. వాహనాలు రిపేర్‌చేసే కింది ఫ్లోర్ నుంచి మంటలు పైకి ఎగిసిపడ్డాయని అధికారులు తెలిపారు. పై అంతస్తులో ఇప్పటి వరకూ 10 మృతదేహాలను గుర్తించినట్లు వెల్లడించారు. మంటలు ఆర్పడానికే నాలుగు గంటల సమయం పట్టినట్లు చెప్పారు. మాలె అత్యంత జనసాంద్రత కలిగిన నగరాల్లో ఒకటి. ఉపాధి కోసం వచ్చే విదేశీయులకు ఇక్కడ సరైన సదుపాయాలు ఉండవని తీవ్ర విమర్శలు ఉన్నాయి. ఇక్కడ బంగ్లాదేశ్, భారత్, శ్రీలకం, నేపాల్, పాకిస్థాన్‌కు చెందిన వారు నివసిస్తుంటారు. కొవిడ్ సమయంలో స్థానికులతో పోలిస్తే, విదేశీ కార్మికుల్లో వైరస్ మూడు రెట్లు వేగంగా వ్యాపించినట్లు కథనాలు వెలువడ్డాయి. పార్లమెంటు స్పీకర్ మాజీ అధ్యక్షుడు మహ్మద్‌నషీద్ ఈ దుర్ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేసి మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. సంఘటనపై సమగ్ర దర్యాప్తుజరిపిస్తామని అంతేకాకుండా కార్మికుల పరిస్థితులపై సమగ్ర చర్యలు తీసుకుంటామని ట్వీట్‌చేసారు. అగ్నిప్రమాదంలో పూర్తిగా ధ్వంసం అయిన భవనం పై అంతస్తునుంచి పది మృతదేహాలను రికవరీచేసామని అధికారులు తెలిపారు. వాస్తవానికి భవనంలోని కింది భాగంనుంచే అంటే వాహన రిపేరు గ్యారేజినుంచే ఈ మంటలు ఎగిసిపడినట్లు అధికారులు చెపుతున్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 1016, మృతులు 3

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,63,968

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్10:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1016 కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,63,968కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,20,267మంది కోలుకోగా 13,187మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,514కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,33,403కి చేరగా,79,83,449 మంది వరకు కోలుకున్నారు. 1,48,394 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,23,222కి చేరింది. అందులో 67,49,131మంది కోలుకున్నారు. 71, 422 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,69,649కి చేరింది.

## మూడేళ్ల నుండి ముద్రణలో లేని రూ.2వేల నోట్లు



**న్యూఢిల్లీ, నవంబరు10:** పెద్ద నోట్ల రద్దు తర్వాత అమలులోకి తీసుకొచ్చిన రూ.2 వేల నోటును ప్రింట్ చేయడం లేదని రిజర్వ్ బ్యాంక్ వెల్లడించింది. గడిచిన మూడేళ్లలో 2 వేల నోటు ఒక్కటి కూడా ప్రింట్ చేయలేదని పేర్కొంది. సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన ప్రశ్నలకు ఆర్బీఐ ఇచ్చిన వివరాలలో ఈ విషయాన్ని వెల్లడించింది. 2019,20 ఆర్థిక సంవత్సరం నుంచి ఇప్పటి వరకు కొత్తగా 2 వేల నోట్లు ప్రింట్ చేయలేదని తెలిపింది. కొంతకాలంగా రూ.2 వేల నోటు చలామణిలో కనిపించడం లేదు. ఏటిఎంలలో కూడా రూ.500 వందలు, రూ.200, రూ.100 నోట్లు మాత్రమే వస్తున్నాయి. మార్కెట్లో రూ.2 వేల నోటు కనిపించడమే అరుదైపోయిందని పలువురు దుకాణదారులు చెబుతున్నారు. పాత నోట్ల రద్దు తర్వాత 2016,17, 2018,19 సంవత్సరాలలో రూ.2 వేల నోట్లను ముద్రించినట్లు ఆర్బీఐ తెలిపింది. ప్రస్తుతం ఈ నోట్లలో ఎక్కువ భాగం బ్యాంకుల వద్దే ఉన్నాయని, మార్కెట్లో అతి తక్కువ సంఖ్యలోనే ఉన్నాయని సమాచారం. రిజర్వ్ బ్యాంక్ నివేదిక ప్రకారం ఆర్థిక వ్యవస్థలో ఉన్న మొత్తం నోట్ల విలువలో 2 వేల నోట్ల విలువ 2021 మార్చిలో 22.6 శాతం. ఇది 2022 మార్చి నాటికి 13.8 శాతానికి తగ్గింది. ఇదే కాలానికి మార్కెట్లో ఉన్న మొత్తం నోట్లలో 2000 నోటు వాటా 1.6 శాతం మాత్రమేనని వెల్లడించింది. పెద్ద నోట్ల వల్ల నష్టమే ఎక్కువని తెలిసిరావడంతోనే ప్రభుత్వం వాటి ముద్రణను నిలిపివేసిందని ప్రచారం జరుగుతోంది. భవిష్యత్తులో 2 వేల నోటు ప్రింట్ చేయడమా? మానడమా? అనే దానిపై ఆర్బీఐ కానీ, కేంద్ర ప్రభుత్వం కానీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని సమాచారం. గతేడాది నోట్లను ముద్రించకపోవడంపై లోక్‌సభలో కేంద్రం వివరణ ఇచ్చింది. పెద్ద నోట్ల ముద్రణ ఆపేయడం ద్వారా నల్లధనాన్ని అరికట్టవచ్చని, నకిలీ నోట్ల బెడద నుంచి తప్పించుకోవచ్చని పేర్కొంది.

# గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు బిజెపి తొలి జాబితా


## 160 మంది అభ్యర్థులు - 38 మంది సిట్టింగ్‌లకు నోప్లేస్



**అహ్మదాబాద్, నవంబరు 10:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల కోసం అధికార బిజెపి 160 మంది అభ్యర్థులతో కూడిన మొదటి జాబితాను గురువారం వెల్లడించింది. తొలిజాబితాలో రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్, క్రికెటర్ రవీంద్ర జడేజా భార్య రివాబా జడేజా, కాంగ్రెస్ నుంచి వైదొలగిన హార్దిక్ పటేల్ వంటి ప్రముఖులకు చోటుదక్కింది. 2019లో బిజెపిలో చేరిన రివాబా జడేజాను జామ్‌నగర్ (ఉత్తర) నియోజకవర్గం నుంచి అధికార పార్టీ బరిలోకి దింపింది. ప్రస్తుతం ఈ స్థానానికి చెందిన ఎమ్మెల్యే ధర్మేంద్రసిన్హా ఎం.జడేజాకు టికెట్ దక్కలేదు. అల్లర్లు, విధ్వంసం కేసులో ధర్మేంద్రసిన్హాపై నమోదైన క్రిమినల్ కేసుల విచారణను ఉపసంహరించేందుకు హైకోర్టు బుధవారం తిరస్కరించింది. దాంతో ఆయన్ను బిజెపి పక్కనబెట్టింది. పటీదార్‌నేత హార్దిక్ పటేల్‌ను బిజెపి విరామ్‌గ్రామ్ నుంచి బరిలోకి దింపింది. ఈ నియోజకవర్గం అహ్మదాబాద్ జిల్లాలో ఉన్నది. హార్దిక్‌పటేల్ పటీదార్‌లకు రిజర్వేషన్ల కోసం ఆందోళన చేపట్టడమే కాకుండా గత ఆగస్టులో అధికార బిజెపిలోకి మారకముందు ఆయన కాంగ్రెస్ పార్టీ గుజరాత్ శాఖ కార్యనిర్వాహక అధ్యక్షుడుగా వ్యవహరించేవారు. వడ్గామ్ నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే మణిభాయి వాఘేలా పోటీ పడుతున్నారు. ప్రస్తుతం ఈ స్థానం నుంచి ప్రముఖ దళితనేత జగ్నేష్ మేవాని ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కాగా, గత నెల 29న తీగల వంతెన కూలిపోయి 140 మంది అసువులు బాసిన అసెంబ్లీ నియోజకవర్గం మోర్బీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే, మంత్రి బ్రిజేశ్ మీర్జాను పార్టీ తప్పించింది. ఆ స్థానం నుంచి మాజీ ఎమ్మెల్యే కాంతి అమృతియాను ఎంపిక చేశారు. ఆశ్చర్యకరంగా మీర్జా కూడా కాంగ్రెస్ పార్టీ నుంచి బిజెపిలోకి 2020లో వలస వచ్చిన వారే. పార్టీ మారి బిజెపి తీర్థం పుచ్చుకోగానే ఆయనకు 2021లో అధికార బిజెపిలో మంత్రిపదవి వరించింది. అలాగే కాంగ్రెస్ పార్టీ నుంచి బిజెపిలో చేరిన వారిలో ప్రద్యుమ్నసిన్హా, గిరిజన ఎమ్మెల్యే అశ్విన్ కొత్వాల్ ఉన్నారు. గత నెలలోనే హర్షద్ రిబాడియా కూడా కాషాయతీర్థం తీసుకున్నారు. అలాగే భాగబరాద్ బుధవారమే పార్టీలో చేశారు. అలాగే రాజేంద్రసింగ్ రత్వా కూడా గత మంగళవారం బిజెపిలో చేరారు. ఇదిలా ఉండగా అధికార బిజెపి 38 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్లు ఇవ్వలేదు. వీరిలో అసెంబ్లీ స్పీకర్ నిమాబెన్ అచార్య, మంత్రులు ప్రదీప్ పర్మార్, రాజేంద్ర త్రివేది తదితరులు ఉన్నారు. పార్టీ ప్రకటించిన మొదటి జాబితాలోని 160 మంది అభ్యర్థుల్లో 14 మందికి మహిళలకు స్థానం దక్కింది. వీరిలో పలువురు ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. తొలి జాబితాలో 38 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు మొండిచేయి చూపినట్టయింది. తద్వారా 43 శాతం మంది అభ్యర్థులను మార్చడం ద్వారా అధికార పార్టీ విప్లవాత్మక చర్యకు దిగింది. పెద్ద ఎత్తున అభ్యర్థులను మార్చడం ద్వారా పార్టీలో కొత్త నీరు తెచ్చారే తప్ప మిగతా అంతా యథాతథంగా ఉన్నదని బిజెపి వర్గాలు తెలిపాయి. అధికార బిజెపిలో చోటుచేసుకుంటున్న అంతర్గగ ప్రక్షాళన అంతా ఈసారి బిజెపిని అధికారంలోకి తేవడానికి యువతరం ఓట్లను దక్కించుకునేందుకు తప్పనిసరి అయిందని బిజెపి పార్టీ వ్యవహారాల సీనియర్ నేత అన్నారు. ఇదిలా ఉండగా తొలి జాబితా అభ్యర్థులను ఖరారు చేసేందుకు పార్టీ అగ్రశ్రేణి నాయకులు ఢిల్లీలో సమావేశం కావడానికి ముందే బుధవారం వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు తమ విముఖతను వ్యక్తం చేస్తూ గుజరాత్‌లోని పార్టీ సీనియర్ నేతలు పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు సిఆర్ పాటిల్‌కు లేఖ రాశారు. మాజీ ముఖ్యమంత్రి విజయ్, నితిన్‌భాయిపటేల్ పార్టీ సీనియర్ నాయకులు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి విముఖత వ్యక్తం చేయడమే కాకుండా, పార్టీ కోసం తమ సేవలు అందిస్తామన్నారని భూపేందర్‌యాదవ్ తెలిపారు.

## అరుణాచల్‌ప్రదేశ్‌లో భూకంపం

### రిక్టర్‌స్కేలుపై 5.7గా నమోదు




**ఇటానగర్, నవంబరు 10:** భారత్‌ను వరుసభూకంపాలు భయపెడుతున్నాయి. నేపాల్‌తోపాటు ఉత్తరాఖండ్‌లోనూ భూమి కంపించగా గురువారం అరుణాచల్‌ప్రదేశ్‌లో రెండుసార్లు బూమి కంపించింది.ఉదయం 10.31 సమయంలో వెస్ట్ సియాంగ్‌ప్రాంతంలో భూకంపం వచ్చింది. భూమికి పది కిలోమీటర్ల లోతున భూకంపకేంద్రాన్ని గుర్తించారు. రిక్టర్‌స్కేల్‌పై భూకంప తీవ్రత 5.7గా నమోదయింది. తర్వాత కాసేపటికే మరో భూకంపం వచ్చింది. ఉదయం 10.59 సమయంలో అదే వెస్ట్ సియాంగ్‌ప్రాంతంలో మళ్లీ భూమి కంపించింది. ఈ భూకంప కేంద్రం కూడా భూమినుంచి పది కిలోమీటర్ల లోతులో ఉంది. రిక్టర్‌స్కేల్‌పై దాని తీవ్రత 3.5గా నమోదయింది. భూకంపాలు వచ్చిన ప్రాంతం లిపారాడాజిల్లాలోని బాసర్‌పట్టణానికి 50 కిలోమీటర్ల దూరంలో ఉంది.రెండోసారి వచ్చిన భూకంపం వచ్చింది చిన్నదే అయినా ప్రజలు వణికిపోయారు. ఇళ్లన్నీ ఊగినట్లుగా అనిపించడంతో బయటకు పరుగులుతీసారు. అండమాన్ నికోబార్‌దీవుల్లోకూడా గురువారం భూమి కంపించింది. అర్ధ రాత్రి తర్వాత 2.29 గంటలకు 4.3 తీవ్రతతో ప్రకంపనలు వచ్చాయి. పోర్టుబ్లయిర్‌సమీపంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. భూమికి పదికిలోమీటర్ల లోతున ఉన్నట్లు నేషనల్ సీస్మాలజీ సెంటర్ తెలిపింది. ఇప్పటికే నేపాల్‌లో మంగళ, బుధవారాల్లో సంభవించిన భూకంపం కారణంగా ఢిల్లీ ఎన్‌సిఆర్‌సహా ఉత్తరభారత దేశంలోని పలు ప్రాంతాల్లో భూప్రకంపనలు నమోదయ్యాయి. రాత్రి 1.57 గంటలసమయంలో భూమికి పదికిలోమీటర్లలోతున భూకంపం వచ్చింది. తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.3గానమోదయింది. నేపాల్‌తోపాటు ఢిల్లీ, ఎన్‌సిఆర్; ఉత్తరప్రదేశ్, బీహార్, మణిపూర్‌లలోకూడా భూమి కంపించింది. భూకంపకేంద్రం ఉత్తరాఖండ్‌లోని భారత్;నేపాల్ సరిహద్దుల్లో ఉంది.

## పతంజలి అయిదు ఔషధాలు నిలిపివేయాలి ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఆదేశం

**డెహ్రాడూన్, నవంబరు 10:** ప్రముఖ ఆయుర్వేద ఔషధ సంస్థ, బాబా రామ్‌దేవ్‌కు చెందిన పతంజలి దివ్య ఫార్మసీకి ఉత్తరాఖండ్ రాష్ట్ర ఆయుర్వేద, యునానీ నియంత్రణ మండలి షాక్ ఇచ్చింది. అయిదు ఔషధాల తయారీని నిలిపివేయాలంటూ ఆదేశాలు జారీ చేసింది. మధుగ్రిట్, ఐగ్రిట్, థైరోగ్రిట్, బిపి గ్రిట్, లిపిడామ్ వీటిల్లో ఉన్నాయి. తమ అనుమతులు పొందిన తర్వాతే వీటి తయారీని తిరిగి ప్రారంభించాలని ఆదేశించింది. మధుమేహం, గ్లకోమా, థైరాయిడ్, రక్తపోటు, కొలెస్ట్రాల్ అధిక రక్త పోటుకు ఈఔషధాలు ఫలితమిస్తాయంటూ పతంజలి దివ్య ఫార్మసీ ప్రచారం చేస్తున్నది.ఇటువంటి ప్రకటలను వెంటనే నిలిపివేయాలని ఉత్తరాఖండ్ రాష్ట్ర ఆయుర్వేద, యునానీ ఔషధ మండలి ఆదేశించింది.



## బాణాసంచా కర్మాగారంలో భారీ పేలుడు - ఐదుగురు మృతి

**చెన్నై, నవంబరు 10:** తమిళనాడులోని చెన్నైలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. మధురైలోని ఓ క్రాకర్స్ తయారీ కేంద్రంలో పేలుడు జరిగింది. ఈ ఘటనలో ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి. మరో 10 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. మధురైలోని తిరుమంగళంలో ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఫైర్ ఇంజిన్ సహాయంతో మంటలు ఆర్పారు. బాధితులను ఆసుపత్రికి తరలించారు. ప్రమాద స్థలి వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈగు జైలు గ్రామంలో నిర్వహిస్తున్న ప్రైవేట్ బాణాసంచా తయారీ కర్మాగారంలో కార్మికులు రోజువారీగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. 15 మందికిపైగా కార్మికులు పనిలో ఉన్నారు. అయితే ఒక్కసారిగి ఊహించిన ప్రమాదం జరిగింది. మంటలు చెలరేగి భవనం కుప్పకూలింది. 10 మందికిపైగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న తిరుమంగళరం ప్రాంతాల నుంచి అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఘటనా స్థలంలో భవనం నేలమట్టమైంది. కొన్ని మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. ఇప్పటి వరకు ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి.

# హిమాచల్‌లో ముగిసిన ప్రచారం ఓటుబ్యాంకు పటిష్టంపై అభ్యర్థుల కసరత్తులు



**సిమ్లా, నవంబరు 10:** హిమాచల్‌ప్రదేశ్‌లో ప్రచారాలు ముగిసాయి ఇక అభ్యర్థులంతా తమ తమ పరిధిలో ఓటుబ్యాంకును పదిలం చేసుకునే కసరత్తులు ముమ్మరంచేసారు. ఉన్నతస్థాయిలో కీలక రాజకీయాలుచేసిన నాయకులు,చక్రం తిప్పిన నేతలు కూడా ఇపుడు ఓటరు బాబును చూసి జడుసుకుంటున్నారు. కళాశాల విద్యార్థినులకు స్కూటర్లు, ఉమ్మడి పౌరస్మృతి అమలు వంటి వాగ్దానాలతోపాటు డబుల్‌ఇంజన ప్రభుత్వాలనే ఎన్నుకోండి అంటూ అధికార బిజెపి తన ప్రచారాన్ని ముమ్మరంచేసింది. ప్రధాని నరేంద్రమోడీ రెండుసార్లు రాష్ట్రంలోపర్యటించి పలుచోట్ల ర్యాలీలునిర్వహించారు. ముందురోజే రెండు చోట్ల తన చివరి ఎన్నికల సభలను నిర్వహించారు. జైరామ్‌ఠాకూర్ ఆధ్వర్యంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు అనితరసాధ్యమైన ప్రణాళికలను ప్రజలకు వెల్లడించింది. కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ భారత్‌జోడో యాత్రలో బిజీగా ఉండటంతో రాష్ట్రంలో పర్యటనకు ప్రచా రానికి రాలేదు. ప్రియాంక గాంధీ వాద్రా తనవంతుగా రాష్ట్రంలో ప్రచారం నిర్వ హిం చారు. గురు వారం సాయం త్రంతో ప్రచారం గడువు ముగియ డానికి కొద్దిసేపటి క్రితమే ఆమె సిరమౌర్‌లో తన ఎన్నికల ర్యాలీని నిర్వహించారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, పార్టీ ద్యక్షుడు జెపినడ్డాలు కూడా హిమాచల్‌లో చివరిరోజు ప్రచారాల్లో పాల్గొన్నారు. ప్రస్తుత అసెంబ్లీలో బిజెపికి 43 స్థానాలున్నాయి. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ బిజెపిలు ప్రత్యామ్నాయ తరహాలో ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తూ వచ్చాయి. 1982నుంచి ఇదే తీరు కొనసాగుతోంది. నిజం చెప్పాలంటే ఇపుడు విపక్షం వంతు వచ్చింది. 2014లో కేంద్రంలో బిజెపి అధికారం లోకి వచ్చినప్పటినుంచి హిమాచల్ ప్రదేశ్‌లో ప్రధాన ప్రతిపక్షానికి గడ్డురోజులే ఎదురయినట్లు చెప్పాలి. హిమాచల్‌ప్రదేశ్‌లో కొనసాగుతున్న ఒక్కొక్కరు ఒక్కోసారి రివాజును తిరగరాయాలని బిజెపి ఈసారి ధీమాగా ఉంది. వాస్తవానికి ప్రభుత్వంపై వ్యతిరేకత ఉంటే విపక్షానికి ఈరాష్ట్రంలో అధికారం అప్పగిస్తారు. బిజెపి ప్రభుత్వం కొత్త పెన్షన్‌స్కీం అమలునే వ్యతిరేకి స్తున్నారు. 52 పేజీల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ పాత పింఛన్‌విధానాన్ని కొనసాగిస్తామని హామీ ఇచ్చింది. ఆమ్ ఆద్మీపార్టీ పరంగాచూస్తే 300 యూనిట్లు విద్యుత్ ఉచితం అదే కాంగ్రెస్ పార్టీకూడా ఇచ్చింది. మహిళలకు 1500 నెలసరి పింఛన్ ఇస్తామని రెండుపార్టీలుకూడా ప్రక టించాయి. బిజెపి మేనిఫెస్టోను పార్టీ అద్యక్షుడు జెపి నడ్డా విడుదలచేసిన సంగతి తెలిసిందే. ఉమ్మడి పౌరస్మృతితో పాటు మహిళలకు 33శాతం రిజర్వేషన్‌ను విద్యా సంస్థలు, ఉద్యోగాల్లో అమలుచేస్తామని ఎనిమిది లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని బాలికలకు సైకిళ్లు, కళాశాల విద్యార్థినులకు స్కూటర్లు బహూకరించ నున్నట్లు తెలిపారు. వీటన్నింటికంటే పార్టీ ఎక్కువగా ప్రధానిమోడీ ప్రచారంపైనే ఆధార పడింది. చివరిరోజు సోలన్‌లోజరిగిన ర్యాలీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మాట్లా డుతూ మోడీ నాయకత్వంలో భారత వ్యవస్థ ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద వ్యవస్థగా అవతరించిందని పేర్కొన్నారు. ఓటర్లు అభ్యర్థుల పేర్లను పట్టించుకోవాల్సిన పనిలేదని, కేవలం కమలం గుర్తును చూసి ఓట్లు వేయాలని ఆయన సూచించారు. కమలం గుర్తు ఉంటే అది బిజెపి పార్టీయేనని అంటే ప్రధాని మోడీ మీవద్దకు వచ్చినట్లే భావించాలని ఆయన ప్రచారంలో హైలైట్‌చేసారు.

## పూరీ జగన్నాథ దర్శనానికి రెండు కిలోమీటర్లు నడిచి వెళ్లిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**భువనేశ్వర్, నవంబరు 10:** రెండు రోజుల పర్యటన నిమిత్తం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం భువనేశ్వర్ చేరుకున్నారు. ఈ ఉదయం వాయుసేన ప్రత్యేక విమానంలో బిజు పట్నాయక్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ప్రథమ పౌరురాలికి రాష్ట్ర గవర్నర్ గణేశీ లాల్, ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సాదర స్వాగతం పలికారు. అనంతరం సాయుధ దళాల నుంచి ఆమె గౌరవవందనం స్వీకరించారు. అక్కడి నుంచి రాష్ట్రపతి ముర్ము హెలికాప్టర్‌లో నేరుగా పూరీ క్షేత్రానికి చేరుకున్నారు. ఆలయానికి కాన్వాయ్‌లో బయల్దేరారు. అయితే కొంత దూరం వెళ్లాక బొడో దండో ప్రాంతంలో కాన్వాయ్‌ని ఆపని రాష్ట్రపతి అక్కడి నుండి కాలినడక ఆలయానికి వెళ్లారు. దాదాపు రెండు కిలోమీటర్లు నడిచి వెళ్లి జగన్నాథుడిని దర్శించుకున్నారు. మార్గ మధ్యంలో ప్రజలకు అభివాదం చేస్తూ ఆమె ముందుకు సాగారు. ఆమెకు స్వాగతం పలికిన చిన్నారులను పలకరించారు. ఆమె వెంట కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ఉన్నారు. దాదాపు గంట పాటు ఆమె ఆలయ సన్నిధిలో గడిపి ప్రత్యేక పూజలు చేశారు. దేశ ప్రథమ మహిళగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ముర్ము తన సొంత రాష్ట్రానికి రావడం ఇదే తొలిసారి. రాష్ట్రపతి రాక సందర్భంగా నేడు భువనేశ్వర్‌లో స్కూళ్లు, ఆఫీసులు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ప్రకటించారు.

రాష్ట్రపతి రెండు రోజుల పాటు ఒడిశాలో పర్యటించనున్నారు. పర్య టనలో భాగంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన నున్నారు. శుక్రవారం భువనేశ్వర్‌లోని మూడు స్కూళ్లు, ఆదివాసీ బాలల ఆశ్రమాన్ని సందర్శి స్తారు. ఆ తర్వాత జయదేవ్ భవన్ వెళ్లి అక్కడ ఓ సాఫ్ట్‌వేర్‌ని ప్రారంభించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు విమానాశ్రయానికి చేరుకుని ఢిల్లీ తిరుగుపయనమవుతారని అధికారులు తెలిపారు.

## గౌతమ్ నవలఖకు సుప్రీంకోర్టులో ఊరట

### గృహ నిర్బంధానికి అనుమతి

**న్యూఢిల్లీ, నవంబరు10:** మానవ హక్కుల కార్యకర్త గౌతమ్‌నవలఖకు సుప్రీంకోర్టులో ఉపశమనం లభించింది. నవలఖకు నెల రోజులపాటు గృహనిర్బంధంలో ఉండేందుకు అనుమతి ఇచ్చింది. తమ ఆదేశాలను 48 గంటల్లోగా అమలు చేయాలని ఆదేశించింది. ఆయన ఆరోగ్యంపై ఇచ్చిన వైద్య నివేదికను తిరస్కరించడానికి ఎలాంటి కారణం కనిపించ



లేదని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు వ్యాఖ్యా నించింది. నవలఖ పిటి షన్‌పై గురువారం జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ హృషికేశ్‌రాయ్ ధర్మాసనం విచారణ జరిపింది. గౌతమ్‌నవలఖ నెల రోజులపాటు గృహ నిర్బంధంలో ఉండే సమయంలో ఆయనకు పోలీస్ సిబ్బందిని రక్షణగా ఉంచేందుకు దాదాపు రూ.2 లక్షల 40 వేలు ఖర్చవుతుందని జాతీయ దర్యాప్తు ఏజెన్సీ(ఎన్ఐఎ) అంచనా వేసింది. ఆ మొత్తాన్ని చెల్లించాలని నవలఖను సుప్రీంకోర్టు ఆదేశించింది. అంతేగాక పలు షరతులు విధించింది. మొబైల్‌ఫోన్, కంప్యూటర్, ఇంటర్‌నెట్ వినియోగించొద్దని ఆదేశించింది. రోజుకు ఒకసారి ఫోన్‌లో మాట్లాడే అవకాశం పోలీసులు ఇవ్వవచ్చునని, అది కేవలం 10 నిమిషాలకే పరిమితం చేయాలని ఆదేశించింది. నవీ ముంబయిని విడిచి వెళ్లరాదని ఆదేశించింది. ఇద్దరు కుటుంబసభ్యులు వారానికోసారి మూడు గంటలపాటు మాత్రమే ఆయనతో మాట్లాడవచ్చునని తెలిపింది.

## 63.90 కోట్లకు పెరిగిన వైరస్ బాధితులు ప్రపంచదేశాల్లో 66.10 లక్షల కరోనా మృతులు

**జెనీవా, నవంబరు 10:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్నదేశాలకు ఈ కేసుల పెరుగుదల ఆందోళన కలిగి స్తోంది. ప్రపంచ వ్యాప్తంగా గురువారం నాటికి మొత్తం 63.90 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.10 లక్షలమంది చనిపోయారు. మరో 35,795 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.87 వరకూ నమోదుకాగా మరో 1.37 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.54 కోట్లమందికికరోనాసోకి వారిలో 19.48 లక్షల మంది చనిపోయారు. మరో 7688మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.93 కోట్లకుపైగా నమోదుకాగా మరో 41.39 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.83 కోట్లమందికికరోనాసోకి 15.57 లక్షలమంది చనిపోయారు. మరో 7901 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 11.37 కోట్లకుపైగా నమోదు కాగా మరో 29.84 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 19.53 కోట్లకుపైగా నమోదు కాగా వారిలో 14.91 లక్షలమంది చనిపోయారు. మరో 9157 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 18.81 కోట్లకుపైగా నమోదు కాగా మరో 56.64 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.45కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 13.33 లక్షలమంది చనిపోయారు.

మరో 10,110 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 33.70 లక్షలమందికి ఇప్పటికీ మృత్యువుతోపోరాటం తప్పడంలేదు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వాటిలో 2,57,953 మరణాలునమోదయ్యాయి. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,17,164 మందిపరిస్థితి ఆందోళనగా మారింది. 19 ద్వీపకల్ప దేశాల పరంగాచూస్తే మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వాటిలో 21, 779 మంది చనిపోయారు. రికవరీలు 1.25కోట్లకుపైగా నమోదుకాగా 1,57,615 మంది ఆసుపత్రుల్లోచేరి వైరస్‌తో సతమతం అవుతున్నారు.

## ఆస్ట్రేలియా బీమా కంపెనీపై హ్యాకర్ల దాడి! కోటిమంది సమాచారం బహిర్గతం

**కాన్‌బెర్రా, నవంబర్ 10:** ఆస్ట్రేలియాలోనే అతిపెద్ద హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీపై హ్యాకర్లు దాడిచేసి వినియోగదారుల సమాచారాన్ని తస్కరించారు. ఆ వివరాలను బహిర్గతం చేయకుండా ఉండాలంటే తాము అడిగినంత డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందుకు సదరు కంపెనీ నిరాకరించడంతో వాటిలోని కొంత సమాచారాన్ని డార్క్‌వెబ్‌లో బహిర్గతం చేశారు. వీటిని బీమా సంస్థ ధృవీకరించింది. ఆ కంపెనీకి చెందిన కోటి మంది ప్రస్తుత, పూర్వ వినియోగదారుల వ్యక్తిగత సమాచారం హ్యాకర్ల చేతుల్లో చిక్కుకుపోయినట్లు అంచనా వేస్తున్నారు. ఆస్ట్రేలియాకు చెందిన మెడిబ్యాంక్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీపై గత నెల హ్యాకర్ల దాడి జరిగింది. ఆ సమయంలోనే పూర్తి సమాచారాన్ని హ్యాకర్లు తస్కరించినట్లు సంస్థ భావిస్తోంది. అయితే ఆ వివరాలు బహిర్గతం కాకుండా ఉండేందుకు భారీ స్థాయిలో నగదు డిమాండ్ చేశారు. వాటిని ఇన్సూరెన్స్ సంస్థ చెల్లించలేదు. దీంతో వందమందికిపైగా సమాచారాన్ని నాటీ లిస్ట్ పేరుతో డార్క్‌నెట్‌లో విడుదల చేసిన ఓ హ్యాకర్ ఇది శాంపిల్ మాత్రమేనని పేర్కొన్నాడు. అందులో హెచ్ఐవి నిర్ధారణ అయినవారితో పాటు మద్యం, డ్రగ్స్‌కు బానిసలైన వారు, మానసిక ఆరోగ్య సమస్యలతో చికిత్స పొందుతోన్న వారి వివరాలు ఉన్నాయి. దీంతో మరింత మంది వినియోగదారుల సమాచారాన్ని బహిర్గతం చేసే ప్రమాదం ఉందని ఆ సంస్థ అనుమానిస్తోంది. తమ ఇన్సూరెన్స్ కంపెనీకి చెందిన సున్నితమైన వివరాలు బహిర్గతం కావడంపై మెడిబ్యాంక్ సిఇఒ డేవిడ్ కాక్జకర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు బాధ్యతగా కస్టమర్లకు క్షమాపణలు చెప్పిన ఆయన మరోసారి ఇటువంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. మరోవైపు ఈ వివరాలు సామాజిక మాధ్యమాల్లో వ్యాప్తి కాకుండా సదరు సంస్థలు చర్యలు చేపట్టాలని ఆస్ట్రేలియా సైబర్ సెక్యూరిటీ మంత్రి క్లేర్ ఓ నీల్ స్పష్టం చేశారు. ఈయన కూడా మెడిబ్యాంక్ కస్టమర్ కావడం, హ్యాకింగ్‌కు గురైన జాబితాలో ఆయన ఆరోగ్య సమాచారం కూడా ఉంది.




## మస్క్ విదేశీ సంబంధాలపై అమెరికా డేగ కన్ను!

**న్యూఢిల్లీ, నవంబరు10:** టెస్లా, ట్విట్టర్ అధినేత ఎలాన్ మస్క్‌కు ఇతర దేశాలతో ఉన్న వ్యాపార సంబంధాలపై డేగ కన్ను వేయాల్సిన అవసరం ఉందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అన్నారు. ఇతర దేశాలతో మస్క్ సంబంధాలు అమెరికా జాతీయ భద్రతా సమస్యలు తెచ్చిపెడతాయా? అనే కోణంలో పరిశీలించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. సౌదీ అరేబియాకు చెందిన వ్యక్తులతో కలిసి మస్క్ ట్విటర్‌ను కొనుగోలు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై అమెరికా ప్రభుత్వం దర్యాప్తు చేయవలసి ఉందా? అని మీడియా ప్రశ్నకు బైడెన్ స్పందించారు. ఎలాన్ మస్క్ సహకారం, ఇతర దేశాలతో సాంకేతిక సంబంధాల విషయంలో ఆయన ఏవైనా అనుచిత పనులు చేస్తున్నారా? లేదా? దానిని పరిశీలించాల్సిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను అని అన్నారు. మస్క్ గత నెలలో సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ట్విట్టర్‌ను 44 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేశారు.

# భారీ విస్ఫోటనం

>>లేకపోవడంతో సహాయ చర్యలకు అంతరాయం కలుగుతోంది. ప్రమాద సమాచారం తెలియగానే అగ్నిమాపక, పోలీసు, రెవెన్యూ సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు.

**ఘటనా స్థలాన్ని సందర్శించిన ఉప ముఖ్యమంత్రి కొట్టు**

కడియద్ద గ్రామంలో భారీ విస్ఫోటనం సంభవించిన ప్రదేశాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ,ధర్మాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ గురువారం రాత్రి సందర్శించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉన్న ఆయన సమాచారం తెలియగానే హుటాహుటిన అక్కడకు చేరుకున్నారు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణిస్తున్నామని, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మృతుల కుటుంబాలను ఆదుకోవడంతో పాటు గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందిస్తామని చెప్పారు.

**మృతులకు రూ.10 లక్షలు ఎక్స్ గ్రేషియో**

కడియద్ద భారీ విస్ఫోటనంలో మృతి చెందిన వారి కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియో ను ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ప్రకటించినట్లు ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ వెల్లడించారు. ఈ పేలుడుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

**హుటాహుటిన కలెక్టర్ రాక**

కడియద్ద లో భారీ విస్ఫోటనం సంభవించిన ప్రదేశాన్ని జిల్లా కలెక్టర్ వి.ప్రశాంతి హుటాహుటిన వచ్చి పరిశీలించారు. ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. సహాయ చర్యలను పర్యవేక్షించి సమీక్షించారు.

**భారీ పేలుడు పదార్థాల వలనే ఈ విస్ఫోటనం ?**

సహజంగా మతాబులు, చిచ్చుబడ్లు మాత్రమే తయారు చేస్తామని చెప్పే కడియద్ద లోని అన్నవరానికి చెందిన బాణసంచా తయారీ కేంద్రంలో సంభవించిన భారీ విస్ఫోటనంతో అంతా ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఇంత భారీ విస్ఫోటనం సంభవించడం, ఘటన స్థలంలో మృతుల అవయవాలు మాంసం ముద్దలుగా చెల్లా చెదురుగా పడి ఉండడం, పలువురికి తీవ్రంగా కాలిన గాయాలు కావడంతో ప్రభుత్వ యంత్రాంగం చాలా సీరియస్‌గా తీసుకుంది. స్థానిక శాసనసభ్యులు, ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ కూడా ఈ ఘటనను చాలా తీవ్రంగా పరిగణించారు. హుటాహుటిన గ్రామానికి చేరుకుని ఘటనా స్థలాన్ని పరిశీలించడంతో పాటు వెంటనే విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. జిల్లా కలెక్టర్ వి.ప్రశాంతి కూడా హుటాహుటిన రాత్రి 10.45 గంటలకు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మరోవైపు పలు శాఖలకు చెందిన ఉన్నతాధికారులు శుక్రవారం కడియద్ద గ్రామానికి వచ్చి భారీ విస్ఫోటనం సంభవించిన ప్రాంతాన్ని పరిశీలించనున్నట్లు సమాచారం. అత్యంత ప్రమాదకరమైన పేలుడు పదార్థాలు ఇక్కడ ఉన్నట్లు భావిస్తున్నారు. శుక్రవారానికి మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. రాత్రి 11 గంటల సమయంలో ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఏరియా ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న వారిని పరిశీలించి వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు.

# దోపిడి దొంగల నుండి 31.72 లక్షల నగదు తుపాకీ, బుల్లెట్లు, కత్తులు స్వాధీనం

**తిరుపతి క్రైం, నవంబర్ 10, ప్రభాతవార్త:** కళ్లలో కారం కొట్టి 35 లక్షలు దోపిడి చేసిన దొంగల ముఠాను ఎంఆర్ పల్లి పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. నిందితుల వివరాలను తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. ఈ నెల 3న హైదరాబాద్, యాదాద్రి జిల్లా, చౌటుప్పల్ మండలం చెందిన శంకర్ అనే రియల్ ఎస్టేట్ వ్యాపారిని, మంజుల, నాగమణి లక్ష్మీకాంతం, నాగరాజు మరి కొంతమంది 35 లక్షల రూపాయిలు ఇస్తే ఆన్‌లైన్ ద్వారా 75 లక్షల రూపాయిలు ఆన్‌లైన్ ద్వారా అకౌంట్‌కి బదలీ చేస్తామని నమ్మించారు. శంకర్ తన స్నేహితుల ప్రభాకర్, రాజ్ కుమార్, జయపాల్‌తో కలిసి తిరుపతికి వచ్చాడు. రేణిగుంట చంద్రగిరి 150 బైపాస్ రోడ్డుకి దగ్గర్లో ఉన్న మోతి మహల్, ద్వారక హోటల్ వద్దకు రమ్మని చెప్పారు. శంకర్ 35 లక్షల నగదుతో కారులో అక్కడికి చేరుకున్నాడు. దోపిడి దొంగల ముఠాలో ఒకరు వీరబ్రహ్మం అలియాస్ మురగేశ్ పథకం ప్రకారం శంకర్ కార్లో కూర్చొని వారి మొబైల్ ఫోన్లు తీసి పెట్టుకున్నాడు. కృష్ణమూర్తి మరో ఏడు మంది కారు వద్దకు చేరుకుని శంకర్ అతని స్నేహితుల కల్లలో కారం కొట్టి, తుపాకీతో కత్తులతో డబ్బులను తీసుకుని పరారయ్యారు. బాధితులు పోలీసుల సమాచారం ఇవ్వడంతో ఎంఆర్ పల్లి సిఐ సురేంద్ర నాథ్ రెడ్డి, ఎస్ఐ వినోద్ కుమార్, తన సిబ్బందితో కారును వెంబడించి అద్దంకి టోల్ ప్లాజా వద్ద కారుతో పాటు ఏడు మందిని అదుపులోకి తీసుకున్నారు. అయితే నగదు ఉన్న బ్యాగ్ మాయం అవడంతో ఇంకా కొంత మంది ఉన్నట్లు పోలీసులు అనుమానం, అనుమానించారు. బాధితుడు ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసారు. ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి కేసును చేదించాలని అధికారులను ఆదేశించారు. క్రైంను ఎస్పి విమల కుమారి ఆధ్వర్యంలో వెస్ట్ డిఎస్‌పి నర్సప్ప తన బృందం దర్యాప్తు చేపట్టారు. నిందితులు చిత్తూరు జిల్లా శివరాఘపురం గ్రామానికి చెందిన వెంకటాద్రి కుమారుడు వెంకటాద్రి రాకేష్ కిరణ్ రెడ్డి (35), బెంగళూరు హుబ్లీఅత్తిబెల్లి చెందిన మునికృష్ణ భార్య మంజుల (40), కడప జిల్లా కోట వీధి చెందిన చెన్ను నాగమణి (33), తమిళనాడు వేలూరు జిల్లా అబ్బూరు చెందిన లక్ష్మీకాంతం అలియాస్ లక్ష్మి (38), ఎన్టీఆర్ జిల్లా కొత్తపల్లి గ్రామానికి చెందిన వెంకట నాగరాజో 28), చిత్తూరు జిల్లా విజులాపురం గ్రామానికి చెందిన మోహన్ హేమంత్ అలియాస్ టింగు (20), అన్నమయ్య జిల్లా చిన్న జనగంపల్లి గ్రామానికి చెందిన కొండ్రుసాయి చరణ్(22), చిత్తూరు జిల్లా శాంతి పురం మండలం కొడతపల్లి మెట్టకు చెందిన మహమ్మద్ జావిద్ అలియాస్ శమ్ము (25), చిత్తూరు జిల్లా శాంతిపురం నుంచి చెందిన కార్తీక్ (23), చిత్తూరు జిల్లా వడ్డమడి గ్రామానికి చెందిన నందకుమార్ అలియాస్ ప్రభు (22) చిత్తూరు జిల్లా జీడికుంట్ల గ్రామం చెందిన హేమంత్ (20), రామకుప్పం మండలం రాజపేట చెందిన షేక్ అమీన్(22)లను గురువారం ఉదయం చంద్రగిరి మండలం తిరుపతి పీలేరు రోడ్డు వద్ద ఎంఆర్‌పల్లి సిఐ సురేంద్రనాథ్ రెడ్డి, ఎస్ఐ వినోద్ కుమార్ అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 31.72 లక్షల నగదు, తుపాకీ 5 బుల్లెట్స్, నాలుగు మొబైల్ ఫోన్స్, రెండు కారులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండుకు తరలించుతున్నట్లు ఎస్పీ తెలిపారు.



కేసు చేధించడంలో ప్రతిభ కనబరిచిన వెస్ట్ డిఎస్పి నర్సప్ప, సిఐలు సురేంద్రనాథ్ రెడ్డి, శివప్రసాద్, ఎస్ఐ వినోద్ కుమార్ పోలీస్ సిబ్బంది ఎస్పీ అభినందించి రివార్డులు అందజేసారు. పరారీలో ఎంపిటిసి భర్త, మరో ముగ్గురు.. దోపిడి దొంగలు ముఠాలో కుప్పం శాంతిపురంకి చెందిన ఎంపిటిసి భర్త ప్రధాన నిందితుడు రమేష్, వీరబ్రహ్మం అలియాస్ మురుగేష్, భాస్కర్, వినయ్‌లు ఉన్నారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని ఎస్పీ తెలిపారు.

# తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాకే రాష్ట్రంలో అడుగుపెట్టాలి

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** పార్లమెంటు తలుపులు మూసి రాష్ట్ర ఏర్పాటు బిల్లు ఆమోదించుకున్నాని తెలంగాణ ప్రజలను అగౌరవపరిచే విధంగా ప్రధాని నరేంద్రమోడి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పిన తరువాతే తెలంగాణలో అడుగుపెట్టాలని కాంగ్రెస్ సీనియర్ నేత పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్రమోడికి బహిరంగ లేఖ రాసారు. తెలంగాణలోకి వచ్చే ముందు తెలంగాణ ప్రజలకు, అమరవీరులకు క్షమాపణలు చెప్పాలన్నారు. ఆరు దశాబ్దాల ఆకాంక్ష, ఎందరో ప్రాణాల్పించిన ఎన్నో సంవత్సరాల పోరాటం చేశారని, దీనినన కాంగ్రెస్ పార్టీ, ఆ నాటి ప్రతిపక్షనాయకురాలు బిజెపి నాయకురాలు సుష్మస్వరాజ్ లోకసభలో మద్దతు ఇచ్చిన తరువాత పార్లమెంటులో బిల్ పాస్ అయిందన్నారు. తెలంగాణ బిల్లును కించపరిచే విధంగా పార్లమెంటులో తలుపులు మూసి దొంగతనంగా తెలంగాణ బిల్లుఉ ప్రవేశపెట్టారన్నారు. తెలంగాణ బిల్లులపై అవమానపరిచారని దానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ విభజన హామీలు ఆనాడు ప్రభుత్వం ఇచ్చిన హామీలు కాదని, రాజకీయ పార్టీలుగా ఇచ్చిన హామీలుకాదని, ఆ విభజన హామీలను తప్పకుండా అమలుపరిచే విధంగా ప్రక్రియ ప్రారంభించాలన్నారు.

# కొమ్మినేనికి ఎపియుడబ్ల్యుజె అభినందనలు

**విజయవాడ, నవంబరు 10, ప్రభాతవార్త :** సి రాఘవాచారి ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును ఏపియుడబ్ల్యుజె ప్రతినిధుల బృందం గురువారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా కొమ్మినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ జర్నలిస్టులకు అవసరమైన శిక్షణా తరగతులను నిర్వహిస్తూ అందుకు తగిన విధంగా పుస్తకాలను ముద్రించి జర్నలిస్టులకు పంపిణీ చేస్తామన్నారు. అనంతరం ఏపియుడబ్ల్యుజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, విజయవాడ అర్బన్ అధ్యక్ష, కార్యదర్శులు చావా రవి, కొండా రాజేశ్వరరావు, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నిమ్మరాజు చలపతిరావు, ఆర్ వసంత్, ఐజెయు కౌన్సిల్ సభ్యులు ఎస్కే బాబు, ఏపియుడబ్ల్యుజె రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దారం వెంకటేశ్వరరావు, దాసరి నాగరాజు, ప్రెస్ అకాడమి కార్యదర్శి తిలక్ తదితరులు కొమ్మినేని శ్రీనివాసరావును శాలువతో సత్కరించారు.

# గ్రామాల్లో మౌళిక వసతులు కల్పిస్తాం

**- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య**

**పొన్నూరు, నవంబర్ 10,ప్రభాతవార్త:**

గ్రామసీమలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రాభివృద్ధి జరిగినట్లని నమ్మిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకొంటున్నారని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. మండల పరిధిలోని మునిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మాణం చేసి అంతర్గత రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈ రోడ్ల నిర్మాణానికి 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.8.34లక్షలు ఖర్చు చేశారు. నియోజకవర్గంలో మౌళిక వసతుల కల్పనలో గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించాయన్నారు. తాము ఎన్నికైన తర్వాత ప్రాధాన్యతా క్రమంలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. గ్రామాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలనే దృక్పథంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. తనపై నియోజకవర్గ ప్రజలు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధిలో శక్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శేషమాంబ, పంచాయితీ కార్యదర్శి వడాలశెట్టి జ్యోతి, సర్పంచి కూచిపూడి స్వరూపరాణి, ఎంపిటిసి అంబటి రాఘవయ్య, కుర్రా పాములు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యావనరుల కేంద్రానికి కుర్చీల బహూకరణ

**పొన్నూరు, నవంబర్ 10,ప్రభాతవార్త:** మండల విద్యావనరుల కేంద్రానికి అవసరమైన కుర్చీలను వల్లభరావుపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు దమ్ము కుమారి అందజేశారు. విద్యావనరుల కేంద్రానికి వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజలకు, ఉపాధ్యాయులు కూర్చునేందుకు ఉపయోగపడతాయనే ఉద్దేశంతో ఉపాధ్యాయిని కుర్చీలను బహూకరించిందని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ తెలిపారు.




# పొలంబడి కార్యక్రమాలు అన్ని గ్రామాల్లో నిర్వహించాలి

**- జిల్లా వ్యవసాయాధికారి రామాంజనేయులు**

**పొన్నూరు, నవంబర్ 10,ప్రభాతవార్త:** అన్ని గ్రామాల్లో పొలంబడి కార్యక్రమాలు నిర్వహించి రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వాలని జిల్లా వ్యవసాయాధికారి పి.రామాంజనేయులు ఆదేశించారు. మండల పరిధిలోని వెల్లలూరు రైతు భరోసా కేంద్రంలో పొన్నూరు సబ్ డివిజన్ పరిధిలోని పొన్నూరు, చేబ్రోలు, కాకుమాను మండలాల గ్రామ స్థాయి సిబ్బందికి మంచి యాజమాన్య పద్దతులు-సర్టిఫికేషన్ మీద శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు ఉత్పత్తులకు ధృవీకరణ ఇచ్చే విధంగా మంచి యాజమాన్య పద్దతుల గురించి సిబ్బందికి తెలిపారు.గ్రామ స్థాయి వ్యవసాయ సిబ్బంది అందరూ రైతులకు గ్రామాలలో అందుబాటులో ఉండాలన్నారు. సకాలంలో సరియైన సలహాలు ఇచ్చి చీడపీడలను అరికట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.శ్రీనివాసనాయక్, దేగల వెంకట్రామయ్య, డివి రమణ, కె.సునీత, గాయత్రి, కె.కిరణ్మయి, మూడు మండలాల గ్రామస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.




# జీవో నెంబరు 21 రద్దు చేయాలి

**- ఏఐటియుసి డిమాండ్**

**పొన్నూరు, నవంబర్ 10,ప్రభాతవార్త:** ఆటోలు, మోటారు వాహనాలపై భారీగా జరిమానాలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబరు 21ను రద్దు చేయాలని ఎఐటియుసి నియోజకవర్గ అధ్యక్షుడు ఆరేటి రామారావు డిమాండ్ చేశారు. స్థానిక ఐలాండ్ సెంటర్‌లో ఆటో డ్రైవర్స్, వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి రామారావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆటో మోటారు వాహనాలపై పెండింగ్‌లో ఉన్న పోలీసు చలానాలు రద్దు చేయాలన్నారు. ఆటో, మోటారు వాహనాలపై పెంచిన గ్రీన్ టాకు ్స, రోడ్డు టాక్సులను తగ్గించాలన్నారు. ధర్నాలో మిక్కిలి బాబూరావు, జి.వెంకయ్య, జంపని గోవిందరాజు,నందకుమార్, నరేంద్ర, బి.రామారావు, ధనుంజయ్, సుబ్బయ్య, వీరరాఘవులు, బాబు తదితరులు పాల్గొన్నారు.




# ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయురాలుగా ఖైరున్నీసాబేగం

**పొన్నూరు, నవంబర్ 10,ప్రభాతవార్త:** స్వతంత్ర భారత మొట్టమొదటి కేంద్ర విద్యాశాఖామంత్రిగా పనిచేసిన భారతరత్న మౌలానా అబుల్ కలాం జన్మదినోత్సవం రోజున జరుపుకొనే భారత విద్యాదినోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయినిగా ఖైరున్నీసాబేగం ఎంపికయ్యారు. ఈమె మండల పరిధిలోని మాచవరం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉర్దూ ఉపాధ్యాయినిగా పనిచేసు ్తన్నారు.ఈ సందర్భంగా ఖైరున్నీ బేగంను ఎంఎం ఖుద్దూస్, ఎం.వెంకటేశ్వర్లు, జి.శివరామకృష్ణ, తదితరులు అభినందించారు.



# నేడు 21వ వార్షికోత్సవం

**పొన్నూరు, నవంబర్ 10,ప్రభాతవార్త:**

చుండూరు మండల పరిధిలోని మోదుకూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వారి ఆశ్రమము 21వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం జరుగుతాయని కమిటి సభ్యులు తెలిపారు. స్వామివారికి విశేషార్చనలు, అభిషేకాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఉదయం 10గంటలకు అన్నదానకార్యక్రమం జరుగుతందన్నారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.



# జనసేన పట్టణాధ్యక్షుడిగా షేక్ కరీముల్లా

**పొన్నూరు, నవంబర్ 10,ప్రభాతవార్త:**

జనసేన పార్టీ పట్టణాధ్యక్షుడిగా పట్టణానికి చెందిన షేక్ కరీముల్లాను నియమిస్తూ ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. జనసేన పార్టీని బూత్,వార్డు స్థాయిలో బలోపేతం చేసే దిశగా నూతనంగా పార్టీ పదవులను పూర్తి చేస్తున్నట్లు జనసేవ వర్గాలు చెప్తున్నాయి. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన షేక్ కరీముల్లా మాట్లాడుతూ తనపై నమ్మకంతో పట్టణాధ్యక్షుడిగా నియమించిన నేపథ్యంలో వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. నూతన అధ్యక్షుడు కరీముల్లాను పార్టీ నాయకులు యరసాని నాగభూషణరావు, నాగిశెట్టి సుబ్బారావు, తాళ్ళూరి అప్పారావు, దేశంశెట్టి సూర్య, షేక్ నూరిబాబు, లియాకత్ అలి తదితరులు అభినందించారు.



# సిటీలో సిఎం పర్యటనకు సర్వం సిద్ధం

**గుంటూరు నగరపాలక సంస్థ, నవంబర్ 10, ప్రభాతవార్త :**

గుంటూరు నగరంలో జరిగే ముఖ్యమంత్రి పర యటనలో నగరపాలక సంస్థ నుండి చేపట్టాల్సిన పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేశామని,పర్యటన పూర్తి అయ్యేవరకు సిబ్బంది,అధికారులు వారికి కేటాయించిన విధుల్లోనే ఉండేలా ఆదేశాలు ఇచ్చినట్లు నగర కమీషనర్ కీర్తి చేకూరి తెలిపారు.గురువారం కమీషనర్ పోలీస్ పెరేడ్‌గ్రౌండ్,నగరంపాలెం జంక్షన్,మెడికల్




కాలేజీ రోడ్డు,మూడుబొమ్మల సెంటర్‌లో జంక్షన్ అభివృద్ధి పనులు,పెరేడ్ గ్రౌండ్ నుంచి రమేష్ హాస్పటల్ వరకు జరుగుతున్న డివైడర్ పెయింటింగ్ శ్రీవేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో స్టేజీ,సీటింగ్,లైటింగ్ పనులను తనిఖీ చేసి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఈనెల 11వ తేది మైనార్టీల సంక్షేమ దినోత్సవం సందర్భంగా గుంటూరులో జరిగే రాష్ట్రసా ్థయి కార్యక్రమంలో రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పాల్గొననున్నారని ముఖ్యమంత్రి పర్యటనలో నగరపాలక సంస్థ నుండి చేపట్టాల్సిన పనులను పూర్తి చేశామన్నారు.గ్యాంగ్ వర్కు ద్వారా రోడ్లు స్వీపింగ్,బ్రషింగ్ క్లీనింగ్,హైబర్న్లు తొలగింపు పనులు వేగంగా జరిగేలా ఇన్‌స్పెక్టర్లు పర యవేక్షణ చేస్తున్నారని శుక్రవారం కూడా కేటాయించిన విధుల్లో సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించామన్నారు.స్టేజీ మీద,గ్రీన్ రూమ్‌లో ఎయిర్ కండిషనర్లు,జనరేటర్లు ఏర్పాటు,విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని సిపిడిసిఎల్ ఈఈని సమన్వయం చేసుకోవాలని నగరపాలక సంస్థ ఈఈని ఆదేశించారు.శ్రీ వేంకటేశ్వర విజ్ఞానమందిరం చుట్టుపక్కలా అనధికార హోర్డింగ్స్,బోర్డు ,ముఖ్యమంత్రి పర్యటనా మార్గంలోని కేబుల్ వైర్లు తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు.పర్యటనలో ఎస్ఈ భాస్కర్,డిప్యూటీ కమీషనర్ వెంకటకృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు జిల్లా లోక్ అదాలత్

**--కార్యక్రమానికి కనీస సౌకర్యాలు కలగజేయని అధికారులు**

**వట్టిచెరుకూరు, నవంబర్ 10, ప్రభాతవార్త :**


మండల కేంద్రమైన జెడ్పి హైస్కూల్ ఆడిటోరియంలో విద్యుత్ సమస్యతో బ్యాటరీ లైట్ల వెలుతురులో గురువారం సాయంత్రం 6.30కు నవంబర్ 12న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ గురించి గుంటూరు 6వ అదనపు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి శృతివింద గ్రామస్తులకు అవగాహన కలిగించారు.భారతీయ పౌరుడికి ఉన్న హక్కులు బాద్యతలు గురించి అవగాహన కలిగించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు.కోర్టు కేసుల్లో దేశ పౌరుడికి ఆర్థిక స్తోమత ఉన్నా,లేకున్నా సముచిత న్యాయం కల్పించడం కొరకు నేషనల్ సర్వీసెస్ యాక్టు చట్టం అమల్లో ఉన్నట్లు గుర్తుచేశారు.ఈ చట్టం ద్వారా ఉచిత న్యాయ సేవలు ఏర్పాటుచేయడం,షెడ్యూల్ కులాలు,తెగలు,మహిళలు,చిన్నపిల్లలు,లక్ష రూపాయాల వార్షిక ఆదాయం కంటే తక్కువ ఉన్నవారు రకరకాల కోర్టు కేసులతో ఆర్థికంగా ఖర్చులు భరాయించలేక ఇబ్బందులు పడుతూ తమకు న్యాయం జరుగుతుందా? లేదా? అని సంశయంలో ఉండేవారి కొరకు సుప్రీంకోర్టు మొదలు తాలుకా కోర్టుల వరకు లీగల్ సర్వీస్ సెల్స్ ఉన్నాయని తెలిపారు.రెండవసారి వెళ్ళినప్పుడు లీగల్ సర్వీస్ సెల్స్ వారిని కలసి తమ కేసు డాక్యుమెంట్స్ ఇతర వివరాలు తెలియజేసినట్లుయితే సంబందిత వివరాలు పరిశీలించి 7రోజుల వ్యవధిలో ప్రభుత్వ లాయర్‌ను ఏర్పాటు చేస్తారని 6వ అదనపు కోర్టు జడ్జ్ శృతివిందా గ్రామస్తులకు అవగాహన కలిగించారు.ఇప్పటికీ ప్రభుత్వం తరుపున అందిస్తున్న న్యాయసేవలు అవగాహన లోపంతో గ్రామాలస్థాయిలో పౌరులు ఇబ్బందులు పడుతున్నట్లు ఈ కారణంగానే సుప్రీంకోర్టు,హైకోర్టు ఉత్తర్వులు మేరకు జిల్లా కోర్టు న్యాయ సేవా సదన్ ఆధ్వర్యంలో నవంబర్ 5వ తేదీ నుండి జిల్లా 6వ సివిల్ జూనియర్ కోర్టు పరిధిలోని పెదకాకాని,పాతగుంటూరు,చేబ్రోలు,ప్రత్తిపాడు,వట్టిచెరుకూరు గ్రామాల్లో అవగాహన కలిగిస్తున్నట్లు తెలిపారు.

# టిడిపి,జనసేనలు ప్రభుత్వంపై విమర్శలు మానుకోవాలి

**- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య**

**పొన్నూరు, నవంబర్ 10,ప్రభాతవార్త:**

వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని జనసేన, టిడిపి పార్టీలు ప్రభుత్వంపై బురద జల్లే విధంగా వ్యవహరిస్తున్నాయని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. మండల పరిధిలోని మునిపల్లె గ్రామంలో గురువారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడప గడపకు తిరిగి ఆయా కుటుంబాలకు



చేకూరిన లబ్ది గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి మాట్లాడుతూ ప్రజా సంకల్పయాత్రలో ప్రజల సమస్యలను తెలుసుకొని నేను విన్నాను, నేను ఉన్నాను అంటూ పేద ప్రజల అభ్యున్నతికి నవరత్నాలను రూపొందించి అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం నిర్వహించే అభివృద్ధి సంక్షేమ పథకాలు పూర్తి పారదర్శకంగా ఉండడంతో వాటిపై విమర్శించే వీలు లేక ప్రభుత్వంపై ఏదో విధంగా బురద జల్లేందుకు ప్రతిపక్ష పార్టీలు కుట్రలు చేస్తున్నాయన్నారు. టిడిపి ప్రభుత్వం సంపన్న వర్గాలకు పథకాల ప్రయోజనాన్ని అందజేస్తే జగన్మోహనరెడ్డి పూర్తిగా పేద వర్గాలకు లబ్ది చేకూర్చే విధంగా చూస్తున్నారన్నారు. దీంతో రాష్ట్ర ప్రజానీకం మొత్తం వైకాపాకు మద్దతుగా ఉండడంతో జనసేన, టిడిపిలకు మైండ్ బ్లాక్ అయి ప్రభుత్వాన్ని ఏదో విధంగా అప్రదిష్టపాల్జేసేందుకు చూస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని రకాలుగా కుయుక్తులు పన్నినా రానున్న రోజుల్లో కూడా ప్రజలు జగన్మోహనరెడ్డికే మద్దతు ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ, ఈఓపిఆర్డీ పూషడపు శివ సుబ్రహ్మణ్యం, విఆర్వో గేరా ఏలియ, పంచాయితీ కార్యదర్శి వడాలశెట్టి జ్యోతి, సర్పంచి కూచిపూడి స్వరూపరాణి, వైస్ ఎంపిపి అంబటి రాఘవయ్య, లంకపోతు పిచ్చిరెడ్డి, బొద్దులూరి రంగారావు, ఆకుల వెంకటేశ్వరరావు, ములుకుదుటి రఘురాం విద్యాసాగర్, అంబటి వెంకటేశ్వరరావు, మోపర్తి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# గురుధామ్ ధర్మక్షేత్రంలో సూర్యచంద్ర గ్రహణ దోష పరిహారార్థం విశేషంగా రుద్రహోమం

**జగ్గయ్యపేట, నవంబర్ 10, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బలుసుపాడు శ్రీగురుధామ్ ధర్మక్షేత్రంలో గురువారం సూర్యచంద్ర గ్రహణ దోష పరిహారార్థం విశేషంగా అన్నాభిషేకం, రుద్రహోమం, పూర్ణాహుతి, శాంతి కళ్యాణం, పుష్పాభిషేక కార్యక్రమాలను గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఇటీవల సంభవించిన సూర్యగ్రహణం, చంద్రగ్రహణ కాలంలోని దోషాలు నివృత్తికావాలని, సమాజానికి, దేశానికి క్షేమం కలుగాలని ఆకాంక్షిస్తూ శాస్త్రోక్తంగా ఈ వైదిక కార్యక్రమాలను నిర్వహించినట్లు శ్రీశివానందగురు ఎడ్యుకేషనల్, కల్చరల్ ట్రస్టు ప్రతినిధులు తెలిపారు. పపంచంలో ఎన్ని దేశాలు, ఎన్ని మతాలు, ఎన్ని ఆచార సంప్రదాయాలు ఉన్నా ఎన్నో ఆటుపోట్లను అడ్డుకుని విలువలకు, సౌభ్రాతృత్వానికి కట్టుబడి ఉన్నది సనాతన ధర్మమేనని ప్రముఖ తాత్వికులు, ధర్మప్రచారకులు శ్రీగెంటేల వెంకటరమణ ప్రవచించారు. బలుసుపాడు శ్రీగురుధామ్‌లోని సద్గురు శ్రీశివానందుల సన్నిధానంలో నిర్వహించిన సూర్యచంద్ర గ్రహణ దోష పరిహారార్ధ కార్యక్రమాలను వెంకటరమణ-వసంతలక్ష్మి గురు దంపతులు నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటరమణ భక్తులకు అనుగ్రహభాషణచేస్తూ ధర్మాన్ని నమ్ముకునివున్న వారిని సమస్యలు, దుఃఖం బాధించవన్నారు. సమస్యలపట్ల అవగాహన, దుఃఖ ఉపశమనాలను కలిగివుండటం ద్వారా కుటుంబాలు వేదనకు దూరం అవుతారన్నారు. వేల సంవత్సరాల చరిత్ర కూడా ఇదే సత్యాన్ని రుజువుచేస్తుందన్నారు. జీవన అవసరాలను తీర్చుకునే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని, మనోశాంతిలేని సంపాదన, అధికారం నిరర్థదాయకమని, అవి శాశ్వతంగా నిలిచివుండేవి కావని అన్నారు. దురాగతమైన ఆలోచనలే మనిషిని మనుష్యత్వం నుండి దూరంచేస్తాయన్నారు.

# కృష్ణవేణిలో ప్రపంచ సైన్స్ దినోత్సవ వేడుకలు

**నరసరావుపేట, నవంబర్ 10 ప్రభాతవార్త :** కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో ప్రపంచ సైన్స్ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. డైరెక్టర్ నాసరయ్య పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. నిత్య జీవితం సైన్స్‌పై ఆధారపడి ఉందన్నారు. ప్రభుత్వంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా జీవన విధానాన్ని మార్చుకోవాలన్నారు. ప్రస్తుతం ఇంటర్‌నెట్, మొబైల్ ప్రపంచంలో ఉన్నామని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో నడుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సతీష్, యోగేశ్వరరావు, మల్లారెడ్డి, మల్లీశ్వరి, నాగలక్ష్మి, బాలకోటేశ్వరరావులు పాల్గొన్నారు.



# జిల్లాస్థాయి యూత్ ఫెస్టివల్

**నరసరావుపేట టౌన్, నవంబర్ 10 ప్రభాతవార్త :** యువజన సర్వీసులశాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యూత్ ఫెస్టివల్‌కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కార్య నిర్వహణ అధికారి వెంకటనారాయణ గురువారం తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశాల మేరకు ఈ నెల 19వతేదీ ఉదయం 9 గంటలకు తిరుమల ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో యూత్ ఫెస్టివల్ జరుగుతుందన్నారు. 2022 అక్టోబర్ 1వతేదీ నాటికి 15-29 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న యువతీ యువకులు పోటీలలో పాల్గొనేందుకు అర్హులన్నారు. వివరాలకు : 9441485423ను సంప్రదించాలన్నారు.

# శ్రీకేర్ హాస్పటల్‌లో ఉచిత మెడికల్ క్యాంప్

**నరసరావుపేట, నవంబర్ 10 ప్రభాతవార్త :** శ్రీకేర్ హాస్పటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్‌ను నిర్వహిస్తున్నట్లు హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ గడ్డం శ్రీకాంత్‌రెడ్డి గురువారం తెలిపారు. ఈ నెల 10వతేదీ నుండి 14వతేదీ వరకు ఉచిత మెడికల్ క్యాంప్ జరుగుతుందన్నారు. ఉచిత వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. డయాబెటిక్ రోగులకు హెల్త్‌కార్డును రూ.1599లకు ఏడాది కాలపరిమితితో అందిస్తున్నట్లు తెలిపారు. కార్డు వలన రక్త పరీక్షలపై 50 శాతం రాయితీ, మందులపై 10 శాతం రాయితీని అందిస్తున్నట్లు డాక్టర్ గడ్డం శ్రీకాంత్‌రెడ్డి తెలియజేశారు.

# సీఎన్‌జి సెగ్మెంటులో నూతన ఆవిష్కరణ

**గుంటూరు విద్య, నవంబర్ 10, ప్రభాతవార్త :** పర్యావరణ హితమైన వాహనాలతోనే వాతావరణ సమతుల్యత దోహదపడుతుందని ఆ ఉద్దేశ్యంతోనే తన కష్టమర్ - ఫస్ట్ ఫిలాసఫీకి అనుగుణంగా,టయోటా కిర్లోస్కర్ మోటార్(టికెఎం) సీఎన్‌జి సెగ్మెంట్లోకి తన ప్రవేశాన్ని ప్రకటించింది.తద్వారా గ్లాంజాస్,అర్బన్ క్రూయిజర్ హైరైడర్ మోడల్ లైనప్ రెండింటిలోనూ వినియోగదారులు ఎంచుకోవడానికి మరిన్ని మోడళ్ళను అందిస్తుంది.కష్టమర్లు ఎంచుకోవడానికి ఎకో ఫ్రెండ్లీ,చౌకైన ఆప్షన్లను అందిస్తుంది.తద్వారా,భారతీయ వినియోగదారులు వివిధ రకాల రవాణా అవసరాలను తీరుస్తుంది.ఈ సందర్భంగా టికేఎం సేల్స్,స్ట్రాటజిక్ మార్కెటింగ్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ మాట్లాడుతూ కష్టమర్ కేంద్రంగా ఉండే కంపెనీ కావడం వల్ల,కష్టమర్ల ఆసక్తికి పెద్దపీట వేయడాన్ని టికేఎం విశ్వసిస్తుందని పేర్కొన్నారు.

# అండర్ 19 క్రీడాకారుల ఎంపిక

**గుంటూరు కల్చరల్, నవంబర్ 10, ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో జిమ్నాస్టిక్స్,రోలర్ స్కేటింగ్ జట్ల ఎంపిక జరిగింది.రైఫిల్ షూటింగ్,టెన్నికాయిట్ జట్ల ఎంపిక స్థానిక ప్రభుత్వ బాలికల కళాశాలలో నిర్వహించారు.జట్ల ఎంపిక కార్యక్రమాన్ని ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ సుధాకర్‌రెడ్డి నిర్వహించగా జట్ల ఎంపికలో ఫిజికల్ డైరెక్టర్లు జి.నరసింహారావు,ఉదయభాస్కర్,వై పెద్దబ్బాయి,పద్మాకర్,విశ్రాంత పీడీలు మెట్టు సంజీవరెడ్డి,ఆళ్ళ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అథ్లెటిక్ పోటీలు ప్రారంభం

**గుంటూరు స్పోర్ట్స్, నవంబర్ 10, ప్రభాతవార్త :** పోటీల్లో పాల్గొనడం వలన వారి నైపుణ్యాన్ని వెలికతీయవచ్చని ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు,సహస్ర ఆర్థో అండ న్యూరో క్లినిక్ అధిపతి డాక్టర్ ఎం.శివకుమార్ తెలిపారు.అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో బి.ఆర్.స్టేడియంలో జరిగిన జిల్లా అథ్లెటిక్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు.ఈ పోటీల్లో గౌరవాతిధి రోటరీ క్లబ్ కోశాధికారి ఎల్.చంద్రశేఖరన్ మాట్లాడుతూ స్కూల్ స్థాయిలో పోటీలు నిర్వహించడం వలన క్రీడాకారుల్లో పోటీతత్వం పెరుగుతోందన్నారు.తమ సంస్థ శ్రీసాయి కాటన్ ఇండస్ట్రీ ద్వారా క్రీడలను ప్రోత్సహిస్తామని తెలిపారు.ఈ పోటీలు అండర్-10,12,14విభాగాల్లో 200మంది క్రీడాకారులు పాల్గొన్నారని అథ్లెటిక్స్ సంఘం కార్యదరి ్శ జి.వి.ఎస్.ప్రసాద్ తెలిపారు.ప్రతినెలా మొదటివారంలో అండర్-10,12,14విభాగాల్లో క్రీడాపోటీలు జిల్లా నలుమూలలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోచ్‌లు జి.జి.కిషోర్,రవికుమార్,శివారెడ్డి,నాని,అశోక్‌లు పాల్గొన్నారు.



# విశ్రాంత ఎలక్ట్రికల్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ వార్షికోత్సవం

**గుంటూరు కల్చరల్, నవంబర్ 10, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం శ్రీ పద్మావతి కళ్యాణ మండపంలో విశ్రాంత ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్,ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో అసోసియేషన్ పంచమ వార్షికోత్సవం మరియు సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం 10గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రాంగణంలో జరిగిన ఒక సమావేశంలో సంస్థవారు తెలిపారు.ఈ సందర్భంగా వివిధ హోదాల్లో పనిచేసే 75ఏళ్ళు పూర్తయిన ప్రముఖులకు సన్మానం చేయనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో పలువురు ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ మరియు అనేకమంది ప్రముఖులు పాల్గొని వారి సందేశాలను అందిస్తారని తెలిపారు.కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# సత్యసువార్త సందేశాలు పదవ పుస్తక సంపుటి ఆవిష్కరణ

**గుంటూరు విద్య, నవంబర్ 10, ప్రభాతవార్త :** ఆంధ్రక్రైస్తవ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ ఆండ్రూ పాలపర్తి రచించిన సత్యసువార్త సందేశాదలు పదవ సంపుటి పుస్తకావిష్కరణ కార్యక్రమం ఎఎల్ బిఈడి కళాశాలలో గురువారం జరిగింది.ఈ సందర్భంగా కృతజ్ఞత సు్తతి కార్యక్రమం జరిపి దేవుని



నామాన్ని మహిమ పర్చారు.ఎఎల్ బిఈడి కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జె.రాజేంద్ర ప్రసాద్,టిజెపిఎస్ కళాశాల విశ్రాంత తెలుగు రీడర్ డాక్టర్ పి.సర్ణలతదేవి,ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఆర్థికశాస్త్ర విభాగ ఆచార్యులు సాల్మన్‌రాజు,ప్రొఫెసర్ కోటేశ్వరరావు చేతుల మీదుగా పుస్తక ఆవిష్కరణ జరిగింది.డాక్టర్ స్వర్ణలతాదేవి పుస్తక సమీక్షను చేసి క్రైస్తవ ఆధ్యాత్మికతలోని ఆధునిక భావాలను తెలియపరిచారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు డాక్టర్ ఆంద్రూస్ రచనశైలిని,క్రైస్తవ పుస్తక రచనలలోని ఆణిముత్యాల ప్రతిభా పాఠవాలను ప్రశంసించారు.రివైవల్ ఫోరమ్,గెడియన్స్ ఇంటర్నేషనల్,గ్లోబల్ తెలుగు క్రిస్టియన్ మినిస్ట్రీలకు చెందిన ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొని డాక్టర ఆంద్రూస్‌ను అభినందించారు.కేవలం దైవకృపను బట్టి ఆయన సేవకు నన్ను వాడుకొనిన విధానాన్ని బట్టి సత్యసువార్త పుస్తకాలను రచించగలిగినట్లు డాక్టర్ ఆంద్రూస్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏసుక్రీస్తు పేరిట కృతజ్ఞత సు్తతులను చెల్లించి దేవుని నామాన్ని ఆయన మహిమ పర్చారు.

# తెల్లరేషన్ కార్డులకు పంచదార, కందిపప్పు సరఫరా నిలిపివేత దారుణం

**పెదకూరపాడు, నవంబర్ 10 ప్రభాతవార్త :** ఎండియు వాహనాల ద్వారా ప్రభుత్వ చౌక దుకాణాలలో ప్రస్తుతం బియ్యం మాత్రమే పంపిణీ చేస్తున్నారని, పేద, మధ్యతరగతి ప్రజలకు నిత్యావసరాలు అయిన పంచదార, కందిపప్పు పంపిణీ నిలిపివేశారని, పేదల సంక్షేమం కోసం అదనంగా ఏమీ ఇవ్వలేకపోయినా ఉన్న వాటిపై కోతలు విధించడం పట్ల జిల్లా తెదేపా కార్యదర్శి, పెదకూరపాడు మండల అధ్యక్షులు ఆర్తిమళ్ళ రమేష్ నిరసన వ్యక్తం చేశారు. పంచదార, కందిపప్పులతో పాటు గతంలో ఇచ్చిన మాదిరిగా చౌకడిపోల ద్వారా అన్ని రకాల నిత్యావసర సరుకులు అందించేలా పౌరసరఫరాలశాఖ తగు చర్యలు తీసుకోవాలని, తక్షణమే నిత్యావసర సరుకుల పంపిణీ పునరుద్ధరణకు తగు చర్యలు తీసుకోలేకపోతే ప్రజా ఆగ్రహాన్ని, ఆందోళనలను ఏపి రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొవాల్సి వస్తుందని ఆర్తిమళ్ళ రమేష్ హెచ్చరించారు.



# సత్తెనపల్లి ఎన్టీఆర్ భవన్‌లో ఉద్రిక్తత

## - పార్టీ సంస్థాగత కమిటీ విషయంలో కోడెల శివరామ్, వైవి వర్గాల ఘర్షణ

**సత్తెనపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త :** స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో గురువారం ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. పార్టీ సంస్థాగత కమిటీ విషయంలో యువనేత డాక్టర్ కోడెల శివరామ్, మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. కోడెల శివరామ్, వై.వి.ఆంజనేయులు మధ్య మాటలు ఘర్షణ వాతావరణాన్ని కలిగించాయి. నాయకులు ఒకరిపై ఒకరు తోపులాట చేసుకునే స్థాయికి వెళ్ళింది. కోడెల శివరామ్, వై.వి.ఆంజనేయులు మధ్య వాగ్వివాదం జరిగింది. ఏం జరుగుతుందో తెలియక ఒక వర్గం జై కోడెల శివరామ్ జిందాబాద్ అంటూ, మరో వర్గం జిందాబాద్ వై.వి.ఆంజనేయులు అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఒక దశలో నాయకులు, కార్యకర్తలు ఒకరిపై ఒకరు కుర్చీలు విసురుకున్నారు. నాయకులు సైతం ఒకరిపై ఒకరు ధూషణలు చేసుకున్నారు. దీంతో పార్టీ సంస్థాగత నియామకాలు రసాబాసగా మారాయి. దీంతో వై.వి.ఆంజనేయులు కమిటీ సమావేశం నుండి వెళ్ళిపోయారు. వేరే నియోజకవర్గ టిడిపి నాయకులు ఈ సమావేశానికి వచ్చారని కోడెల శివరామ్ వర్గీయులు ఆరోపణలు చేశారు.



# రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిఐఓ

**రాజుపాలెం, నవంబర్ 10 ప్రభాతవార్త :** ఈ నెల 9,10 తేదీలలో జరిగే ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పరిశీలన నిమిత్తం డిఐఓ డాక్టర్ గీతాంజలి రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె గర్భిణీలకు అందిస్తున్న వైద్యసేవలను పరి శీలించారు. గర్భిణీలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని సూచించారు. హైరిస్క్ గర్భిణీలకు నెలకు రెండు సార్లు వైద్య పరీక్షలు నిర్వహించి వారి వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. గ్రామంలో ఉన్న గర్భిణీలు, బాలింతలకు వైద్యసేవలు అందేలా గ్రామ ఎం.ఎల్.హెచ్.పిలు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య కేంద్రంలో నెలకు కనీసం ఆరు కాన్పులు జరిగే విధంగా చూడాలన్నారు. అనంతరం రికార్డులు, రిపోర్టులు, ల్యాబ్, వ్యాక్సినేషన్ నిల్వ చేసే ఫ్రిజ్‌లను, కాన్పుల గదిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ వెంకట కృష్ణకుమార్, డాక్టర్ రవితేజ నాయక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, పర్యవేక్షకులు జీవనరావు, ఉదయలక్ష్మి, శిరీష బాయ్, స్టాఫ్ నర్సు సౌజన్య పాల్గొన్నారు.



# ముసాపురంలో ఉపవాస పండుగలు

**పెదకూరపాడు, నవంబర్ 10 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ముసాపురం గ్రామంలో నవంబర్ 11 నుంచి 17 వరకు మనోహరమైన ఉపవాస పండుగలు జరుగునని పాస్టర్ పాటిబండ్ల రామారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి వాక్యోపదేశలుగా ఒంగోలు నుంచి బ్రదర్ రాజయ్య, విజయవాడ నుంచి పాస్టర్ తిరుత్తం పాల్గొని దేవుని సందేశం అందిస్తారని, ఈ ఉపవాస పండుగలకు క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని దైవ దీవెనలు పొందాలని పాస్టర్ రామారావు కోరారు.

# 10 రోజుల్లో మృతుని కుటుంబానికి సాయం

## - సిఎం సహాయనిధిని అందజేసిన ఎమ్మెల్యే 'నంబూరు'

**అచ్చంపేట, నవంబర్ 10 ప్రభాతవార్త :** కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబానికి ఎంత కష్టమో తెలిసిందే. అలాంటి కష్టం వచ్చినప్పుడు అండగా నిలిస్తే ఆ కుటుంబానికి ధైర్యమిచ్చిన వాళ్ళవుతాం. అలాంటి ధైర్యమే పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అందిస్తున్నారు. సిఎం వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను పేదలకు అందిస్తే ఆపదలో అండగా నిలుస్తున్నారు. అచ్చంపేట మండలం చింతపల్లి గ్రామానికి చెందిన షేక్.మౌలాలి అక్టోబర్ 29న ప్రమాదశాత్తు పిడుగుపాటుకు గురై మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు వెంటనే వెళ్ళి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. మౌలాలి మృతితో పెద్ద దిక్కును కోల్పోయిన ఆ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచారు. వైఎస్సార్ భీమా ద్వారా కేవలం 12 రోజుల్లో మృతుని కుటుంబానికి రూ.5 లక్షల చెక్కును అందజేశారు. క్రోసూరులోని శాసనసభ్యుల కార్యాలయంలో మౌలాలి భార్య హసీనాకు చెక్కును అందజేశారు. భవిష్యత్తులో ఎలాంటి అవసరమొచ్చినా తాను అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఆపదలో ఉన్నామని తెలుసుకొని సాయం చేసిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావుకి షేక్.మౌలాలి కుటుంబసభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. క్రోసూరు మండలం దొడ్లేరుకు చెందిన ఆరేటి రత్నకుమారికి వైద్య ఖర్చుల నిమిత్తం సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.60 వేల చెక్కును అందజేశారు.



# 'తెలుగు ప్రజలకు ప్రాతఃస్మరణీయుడు సిపిబ్రౌన్'

**గుంటూరు కల్చరల్, నవంబర్ 10, ప్రభాతవార్త :** తెలుగుభాష సాహిత్యం ఈరోజు బతికిబట్ట కడుతుందంటే తెలుగు సూరీడుగా పేరొందిన తెల్లదొర సి.పి.బ్రౌన్ నిర్విరామకృషి,సమర్పణ, త్యాగం,తపన,అంకితభావమే కారణమని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు.సంస్థ కార్యాలయంలో తెలుగు వెలుగుల సూరీడు సి.పి.బ్రౌన్ జయంతి కార్యక్రమం జరిగింది.తొలుత సిపి బ్రౌన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో విశ్వశాంతి అధ్యక్షులు ఆట్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలుగుభాషపై విశేషమైన పరిశోధనలు చేసి ప్రాచీన కావ్యాలను వెలికితీసి ప్రజలందరికీ అర్థమయ్యే విధంగా పరిష్కరించి ప్రచురించడం,భాషకు ఓ వ్యాకరణం,నిఘంటువు రూపొందించడం సి.పి.బ్రౌన్ కృషిలో భాగాలేనన్నారు.కార్యక్రమంలో ఆర్ఎల్ ప్రసాద్,వెంకటేశ్వరరావు,కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# వెస్ట్ ప్యారీష్ చర్చిలో ఘనంగా పాస్టర్స్ డే

**గుంటూరు విద్య, నవంబర్ 10, ప్రభాతవార్త :** పరిశుద్ద మత్తయి పశ్చిమ శతవార్షిక లూథరన్ చర్చిలో గురువారం రెవ.డాక్టర్ మార్టిన్ లూథర్ జన్మదినాన్ని పురస్కరించుకొని 26వ పాస్టర్్స డే సెలబ్రేషన్స్ ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోస్ట్ రెవ.డాక్టర్ నక్కా జాన్ జెడి రాజు హాజరయ్యారు.శిక్షణ పూర్తి చేసుకున్న పాస్టర్లను ఉద్దేశించి దైవ సందేశాన్ని అందించారు.బిషప్ మోస్ట్ రెవ.డాక్టర్ ఏలియా చుక్క నేతృత్వంలో జరిగిన ఈ కార్య క్రమానికి ఈస్ట్ గుంటూరు సినడ్ బిషప్,సిహెచ్ ఐజయ్యరాజు,గుంటూరు సెంట్రల సినడ్ బిషప్ ఏలియా చుక్క,ఈస్ట్ గోదావరి సినడ్ బిషప్,జె.డి.నిల ్సన్‌బాబు,వెస్ట్ గోదావరి సినడ్ బిషప్ మాస్‌మార్టిన్,తదితరులు హాజరయ్యారు.శిక్షణ పూర్తిచేసుకున్న పాస్టర్లకు అభిషేకాన్ని అందించారు.వెస్ట్ ప్యారిష్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్లు పాల్గొన్నారు.

# 'జీవో 21ను రద్దు చేయాలి'

**పెదకూరపాడు, నవంబర్ 10 ప్రభాతవార్త :** జీవో నెంబర్ 21 వెంటనే రద్దు చేయాలని పెదకూరపాడు నియోజకవర్గ సిపి కార్యదర్శి మునుగోడు శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర ఏఐటియుసి పిలుపులో భాగంగా మండల కేంద్రమైన 75 తాళ్ళూరు ఏపి ఆటో వర్కర్స్ అండ్ మోటార్ మెకానిక్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ రోజు రోజుకు పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, విద్యుత్ ధరలు పెంచుకుంటూ పోతున్న ప్రభుత్వాలు ఇప్పటికైనా కార్మికులకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వాలు పని చేయాలని శ్రీనివాసరావు అన్నారు. ముఖ్యంగా ఆటో వర్కర్స్ కేసులు బనాయిస్తూ మూలిగే నక్కపై తాటికాయ పడిన చందంగా ఆటో వర్కర్స్ అనేక విధాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ సీనియర్ నాయకులు షేక్.సుభాని, కార్యదర్శి బెజ్జ వసంతరావు, గురువులు, దేవ సహాయం, తాళ్ళూరి ఏసోబు, పుల్లయ్య, ప్రకాష్, జంగాల వెంకట్రావు, యాకోబు తదితరులు పాల్గొన్నారు.



# 'రైతులు అధిక ఆదాయం పొందేలా చూడాలి'

**సత్తెనపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త :** రైతులకు సాంకేతికపరమైన విజ్ఞానాన్ని అందించి అధిక ఆదాయం పొందేలా కృషి చేయాలని పల్నాడు జిల్లా వ్యవసాయశాఖ డిఏఓ ఐ.మురళి అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో గురువారం విఏఏ, విహెచ్ఏ, ఎంపిఈఓలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఏఓ మురళి మాట్లాడుతూ ప్రత్తి, వరి పంటలలో పొలంబడి కార్యక్రమం సమర్ధవంతంగా నిర్వహించి రైతులు పెట్టుబడులు తగ్గించి అధిక ఆదాయం పొందేందుకు తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. సమావేశంలో లాంఫాం సీనియర్ శాస్త్రవేత్త శ్రీలత, సి.హెచ్.రవికుమార్, శివకుమారి, సారిక పాల్గొన్నారు.



# జిల్లాస్థాయి బాక్సింగ్ పోటీలు

**అమరావతి, నవంబర్ 10 ప్రభాతవార్త :** అమరావతి మండల పరిధిలోని ధరణికోట నందు గల చరిత రెడ్డి డిఫెన్స్ అకామీ నందు నవంబర్ 12న నిర్వహించు జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీలు జరుగుతున్నాయని చరితరెడ్డి డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ ఇందూరు వెంకటరెడ్డి తెలిపారు. ఉమ్మడి జిల్లాలో నిర్వహిస్తున్న ఈ బాక్సింగ్ పోటీలో గెలుపొందిన క్రీడాకారులు నవంబర్ 24,25,26 తేదీలలో విజయనగరంలో జరుగు రాష్టస్థాయి బాక్సింగ్ పోటీలకు అర్హులవుతారని తెలిపారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఏపి అండర్-90 బాక్సింగ్ పోటీల సందర్భంగా ధరణికోటలో 12న జరుగు క్రీడలకు ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ ఛైర్మన్ హెనీ క్రిష్టియానా, సత్తెనపల్లి డివిజనల్ పోలీస్ అధికారి రామిరెడ్డి విజయభాస్కరరెడ్డి, అమరావతి మండలం ఎంపిపి మేకల హనుమంతరావు పాల్గొంటారని వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# మందులషాపు వద్ద ఘర్షణ

**సత్తెనపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త :** పట్టణంలోని ఐదు లాంతర్ల సెంటర్ మెడికల్ దుకాణం వద్ద రెండు వర్గాల మధ్య గురువారం ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సహాయంతో గాయాలైన వారిని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# ఎస్సీ, ఎస్టీలకు అలంకారప్రాయంగా పదవులు

## -విధి నిర్వహణకు ఆటంకాలు

**అమరావతి, నవంబర్ 10 ప్రభాతవార్త :** విధులకు ఆటంకం కలిగిస్తూ చెక్కులపై సంతకాలు తీసుకుంటున్నారని ఆరోపించిన అమరావతి సర్పంచ్ పాలపర్తి రాజేశ్వరి అమరావతి మండలం అత్తలూరు గ్రామంలో ఎస్సీ మహిళా సర్పంచ్ బంక సరోజిని హక్కులు కాల రాస్తున్నారని తమకు న్యాయం కావాలని రోడ్డు ఎక్కిన సర్పంచ్, ప్రజా సంఘాల చొరవతో ఎస్సీ ఎస్టీ కేసు నమోదైంది. ఇది మరువక ముందే అమరావతి సర్పంచ్‌గా పని చేస్తున్న పాలపర్తి రాజేశ్వరి ఎస్టీ కులానికి చెందిన సర్పంచ్‌గా గెలుపొందిన తనను సర్పంచ్ విధులు సక్రమంగా చేసుకొని ఉప సర్పంచ్ కనుసనల్లోనే పంచాయితీ పర్యవేక్షణ కార్య నిర్వహణ జరుగుతోంది. కనీసం టీ తెప్పించుకొని తాగాలన్నా వారి అనుమతి కావాలంటూ కార్యదర్శి చెప్పడం విడ్డూరంగా ఉందని ఆమె ఆరోపించారు. తమ హక్కులు, తమ విధులు తాము నిర్వర్తించుకునేందుకు అధికారులు సహకరించట్లేదని, కనీసం సర్పంచ్‌గానే కాకుండా కిందస్థాయి స్వీపర్ కన్నా హీనంగా చూస్తున్నారన్నారు. ఈ విషయమై పలుమార్లు ఎమ్మెల్యే నంబూరు శంకరరావుకు తెలిపినప్పటికీ ఫలితం లేదని వాపోయారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రిజర్వేషన్ కల్పించి పదవులు ఇచ్చినప్పటికీ ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన తనకు అధికారాలు లేవని, అలంకారప్రాయంగా ఉన్న పదవులు ఎందుకని ప్రశ్నించారు. కేవలం చెక్కుల మీద సంతకాలకే తనను వినియోగించుకుంటున్నారని, అదేమని ప్రశ్నిస్తే కమిషన్ అడుగుతున్నామని ఆరోపణలు చేస్తున్నారని ఇది ఎంతవరకు సబబు అని అన్నారు. ఆయన అనుచరులు రాంబాబు, వేములపల్లి నాగార్జున చౌదరి, కార్యదర్శులు నాగరాజు తనను అనేక రకాలుగా అవమానాలకు గురి చేస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్రాల నుంచి వచ్చిన నిధులు, ఖర్చులు ఇలాంటివి ఏమి తనకు తెలియకుండానే సంతకాలు చేయించుకుంటున్నారని పత్రికాముఖంగా జరుగుతున్న అన్యాయాన్ని ఉన్నతాధికారులకు, సిఎం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.




మాట్లాడుతున్న సర్పంచ్ పాలపర్తి రాజేశ్వరి

**ఇన్‌ఛార్జి పంచాయితీ కార్యదర్శి నాగరాజు వివరణ...**చేపట్టిన పనులు అవసరమైన ఖర్చులు అన్ని సర్పంచ్‌కి తెలియపరచి వివరించిన తర్వాతే సంతకాలు తీసుకుంటున్నామని, ఆమె విధి నిర్వహణలో ఎలాంటి ఆటంకాలు తలపెట్టలేదన్నారు. కావాలనే ఆరోపణలు చేస్తుందని తెలిపారు.

# రేషన్ బియ్యం స్వాధీనం

**సత్తెనపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త :** మండలంలోని కొమెరపూడి గ్రామం వద్ద రెండు ఆటోలలో తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారని అందిన సమాచారం మేరకు గుంటూరు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఎస్.వి.మాధవరెడ్డి కొమెరపూడి గ్రామం వద్ద నిఘా వేసి రెండు ఆటోల ద్వారా విఘే ్నశ్వర ట్రేడర్స్ రైస్‌మిల్లులో అన్‌లోడ్ చేసేందుకు మిల్లులోకి తీసుకెళ్తుండగా ఆటోలలో 9.28 క్వింటాళ్ళ బియ్యం పట్టుకున్నారు. అయితే విజిలెన్స్ అధికారులు మిల్లులో కూడా తనిఖీలు నిర్వహించగా 753.50 క్వింటాళ్ళకు సంబంధించి బిల్లులు ఉన్నప్పటికీ స్టాక్ రిజిస్ట్రర్ ప్రకారం ఉండాల్సిన నిల్వలలో వ్యత్యాసం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో ఆ స్టాక్‌ను కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై ఆటో డ్రైవర్లను విచారించగా నల్లపాడు, వెంగళాయ పాలెం గ్రామాలలో తెల్లరేషన్‌కార్డు దారుల నుండి రేషన్ బియ్యాన్ని సేకరించి రైస్‌మిల్లుకు తెచ్చి విక్రయి స్తున్నట్లుగా చెప్పారు. ఆటోలను స్వాధీనం చేసుకొని రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం చేస్తున్న మిల్లు యజమాని గంగాధరరెడ్డి, ఇద్దరు ఆటో డ్రైవర్లపై 6ఏ చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ అధికారి తెలిపారు. తనిఖీలలో విజిలెన్స్ డిప్యూటీ ఎస్పీ సి.హెచ్.శ్రీనివాసరావు, ఇన్‌స్పెక్టర్లు లక్ష్మారెడ్డి, కె.శ్రీహరిరావు, తహశీల్దార్ నాగమల్లేశ్వరరావు, డిప్యూటీ తహశీల్దార్ రమణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



# 'జీ-20కి భారత్ నేతృత్వం హర్షణీయం'

**గుంటూరు కల్చరల్, నవంబర్ 10, ప్రభాతవార్త :** అంతర్జాతీయ ఆర్థిక సహకారంతో కీలకమైన 20దేశాల కూటమి జీ-20కి ఏడాదిపాటు భారత్ నేతృత్వం వహించబోవడం గొప్ప విషయమని ప్రపంచవ్యాప్తంగా మన సత్తాని చాటేందుకు సరైన సందర్భమని అవగాహన సంస్థ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఏడాదిగా ఇండోనేషియా ఇప్పుడు ఇండియా తర్వాత బ్రెజిల్ ఇలా మూడు ప్రవర్ధమాన ఆర్థిక వ్యవస్థలు 2022 నుండి 2024దాకా జీ-20కి సారద్యం వహిస్తుండడం గొప్ప విషయమని గ్లోబల్ సౌత్ దేశాల ఆందోళనను తీర్చడానికి ఇది సదవకాశమని అవగాహన సంస్థ హర్షం వెలిబుచ్చుతుంది.ఈ ఏడాది డిసెంబర్ నుండి వచ్చే ఏడాది నవంబర్ వరకు జీ20 సారధిగా దక్కిన అవకాశాన్ని భారత్ పూర్తిగా సది ్వనియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

# సెమీస్‌లో బోల్తాపడిన భారత్

ఆట

## పది వికెట్ల తేడాతో ఇంగ్లండ్ అద్భుత విజయం

## బ్యాటింగ్, బౌలింగ్‌లో గతితప్పిన టీమిండియా



**అడిలైడ్:** టి20 ప్రపంచకప్ సెమీస్‌పోరులో భారత జట్టు ఘోరంగా తడబడి ఓటమి పాలయింది. ఇంగ్లండ్‌చేతిలో చిత్తుగా ఓడి ఘోరపరాభవం ఎదుర్కొంది. భారత్ నిర్దేశించిన 169 పరుగులను ఇంగ్లండ్ ఒక్క వికెట్‌కూడా నష్టపోకుండా గెలిచింది. నాలుగు ఓవర్లు మిగిలి ఉండగానే లక్ష్యం ఛేదించింది. ఓపెనర్లు అలెక్స్ హేల్స్ 86 పరుగులు, కెప్టెన్ జోస్ బట్లర్‌లు 80 పరుగులతో చెలరేగి ఆడారు. ఇంగ్లండ్ ముందు టీమిండియా బౌలింగ్ తేలిపోయింది. పేసర్లు, స్పిన్నర్లు ఏ ఒక్కరు కూడా ప్రభావంచూపించలేకపోయారు. పవర్‌ప్లేలో భారత్‌కేవలం 38 పరుగులు మాత్రమేచేసింది.చివరిలో విరాట్‌కోహ్లీ, పాండ్యా ఆదుకోవడంతో ఆమాత్రం స్కోరయినా దక్కింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 168 పరుగులుచేసింది. ఓపెనర్లు కెఎల్‌రాహుల్ రోహిత్‌శర్మ మరోసారి నిరాశపరిచారు. ఓపెనింగ్‌జోడీ కేవలం తొమ్మిది పరుగులుమాత్రమే జోడించింది. క్రిస్‌వోక్స్ వేసిన రెండో ఓవర్ నాలుగో బంతికే రాహుల్ ఐదు పరుగులుచేసాడు. నిర్లక్ష్యంగా ఆడి ఔట్ అయ్యాడు. రోహిత్‌శర్మ ఓర్పుతో ఉన్నట్లే కనిపించినా జోర్డాన్ వేసిన 8వ ఓవర్‌లో భారీషాట్ కొట్టబోయి బోల్తాపడ్డాడు. ఈ టోర్నీలో ఒక్కమ్యాచ్‌లోకూడా బోణి ఇవ్వని రాహుల్ రోహిత్ జోడీపై నెటిజన్లు విమర్శలు కురిపిస్తున్నారు. ఆడిన ఆరుమ్యాచ్‌ల్లో ఓపెనింగ్ అధ్వాన్నంగా ఉంది. ఈ టోర్నీలో రోహిత్ నెదర్లాండ్స్‌పై తప్ప మరే మ్యాచ్‌లోను చెప్పుకోదగ్గస్కోరు చేయలేదు. ఆరు మ్యాచ్‌లు కలిపి రోహిత్‌చేసిన పరుగులు 116 మాత్రమే. కీలకమైన సెమీఫైనల్‌లోనైనా చెలరేగుతారనుకుంటే తీవ్ర నిరాశపరిచాడు. ఇక చిన్న జట్లపైనే ఆడతాడనే అపవాదున్న కెఎల్‌రాహుల్ కీలకమైన సెమీస్‌లో మరోసారి తక్కువ స్కోరుకే పెవిలియన్‌చేరాడు. రాహుల్ కెరీర్‌లో ఇది రెండో టి20 ప్రపంచకప్ సెమీఫైనల్. 2019లో కివీస్‌పై జరిగినప్రపంచకప్ సెమీఫైనల్‌లోనూ కేవలం ఒకపరుగుమాత్రమే చేసాడు. టీమిండియా ఓటమి పాలయినా కోహ్లీ మాత్రం మరో రికార్డు సాధించాడు. అంతర్జాతీయ టి20ల్లో నాలుగువేల పరుగులుసాధించిన తొలి ఆటగాడిగా కోహ్లీ ఘనత సాధించాడు. అంతర్జాతీయ టి20ల్లో మొత్తం 115 మ్యాచ్‌ల్లో 4008 పరుగులతో కోహ్లీ నంబర్‌వన్‌గా ఉన్నాడు. ఒక సెంచరీ, 36 అర్ధసెంచరీలుకూడా ఉన్నాయి. ప్రస్తుత సిరీస్‌లోనూ అత్యధిక పరుగుల రికార్డు విరాట్‌దే కావడం విశేషం. ఆరుమ్యాచ్‌ల్లో 296 పరుగులుచేసి అగ్రస్థానంలోనిలిచాడు. టి20 ప్రపంచకప్‌పోటీల్లో 100 బౌండరీలుసాధించిన ఆటగాడిగా కోహ్లీ మరో రికార్డుసాధించాడు. ఈమ్యాచ్‌లో భారత్‌తరఫున హార్ధిక్‌పాండ్యా, కోహ్లీ మాత్రమే ప్రతిభను చూపారు. చివరి ఓవర్లలో చెలరేగి ఆడిన పాండ్యా 33 బంతుల్లోనే నాలుగుఫోర్లు ఐదు సిక్సుల సాయంతో 63 పరుగులుచేసాడు. కోహ్లీ 50 పరుగులుచేసాడు. రోహిత్‌శర్మ 27పరుగులు, సూర్యకుమార్ యాదవ్14, పరుగులుమాత్రమేచేసారు. ఇంగ్లండ్ బౌలర్లలో జోర్డాన్ మూడు వికెట్లు, వోక్స్,రషీద్ తలో వికెట్‌తీసారు.



## టీమిండియాను వెంటాడిన వైఫల్యాలు

### ఓపెనర్ల వైఫల్యమే సెమీస్ ఓటమికి కారణం

**అడిలైడ్:** వరుసవిజయాలతో జోరుమీదున్న టీమిండియాకు ఇంగ్లీష్‌జట్టు బ్రేకులు వేసింది. ఓపెనర్లు ఇద్దరే వికెట్‌నష్టపోకుండా మ్యాచ్‌గెలిచి ఇంగ్లీష్ సత్తాచూపించారు.ఇంగ్లండ్‌ను ఓడించి ఫైనల్‌కు చేరి పాక్‌ను కూడా ఓడించి టైటిల్ గెలవాలన్న లక్ష్యంతోఉన్న టీమిండియాకు సెమీస్ మ్యాచ్ తీవ్రంగా నిరాశపరిచింది. టీమిండియా పది వికెట్లతేడాతో ఓటమి పాలయి టోర్నీనుంచి నిష్క్రమించింది. ఓపెనింగ్‌జోడీ కెఎల్‌రాహుల్, రోహిత్‌లు ఆకట్టుకోలేకపోయారు. ఒకరురాణిస్తే మరొకరు విఫలం అయ్యారు. పాకిస్థాన్, నెదర్లాండ్స్, దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్, జింబాబ్వే, ఇంగ్లండ్‌లపై ఆశించినస్థాయిలో వీరు రాణించలేదు. పవర్‌ప్లేలో ఇద్దరూ నిర్లక్ష్యంచూపించారు. పెద్దగా స్కోరు కూడా జట్టుకు రాలేదు. ఓపెనర్లు విఫలం కావడంతో వన్‌డౌన్ బ్యాటర్ కోహ్లీ, మిడిలార్డర్ బ్యాటర్ సూర్యకుమార్‌పైనే భారం పడింది. వీరికి ఆల్‌రౌండర్ హార్ధిక్ పాండ్యకూడా తోడయ్యాడు. పాక్‌తోమ్యాచ్‌లో కోహ్లీ 82 పరుగులతో అజేయంగా నిలిస్తే పాండ్యా 40 పరుగులతో రాణించాడు. దక్షిణాఫ్రికా చేతిలో టీమిండియా ఓటమి చెందినా సూర్య 68 పరుగులతోరాణించాడు. నెదర్లాండ్స్‌పై 51, కోహ్లీ 62 పరుగులుచేసారు. బంగ్లాదేశ్‌తో కోహ్లీ 64 పరుగులచేసి నాటౌట్‌గా నిలిస్తే సూర్య 30 పరుగులుచేసి ఇన్నింగ్స్‌లోరాణించాడు. ఇక ఇంగ్లండ్ మ్యాచ్‌లో కోహ్లీ అర్ధశతకం బాదినా భారీ అంచనాల నడుమ బరిలోకి దిగినసూర్య 14 పరుగులకే పెవిలియన్‌చేరడం తీవ్ర ప్రభావంచూపింది. హార్ధిక్ పాండ్యా 33 బంతుల్లో 63 పరుగులుచేసాడు. టీమిండియా అతికష్టం మీద 168 పరుగులుచేసింది. పేసర్ లేకుండానే టీమిండియా ప్రపంచకప్ బరిలోకి దిగింది. సీనియర్‌పేసర్ షమీ జట్టులోకి వచ్చాడు. డెత్ ఓవర్ల స్పెషలిస్టు భువనేశ్వర్‌కుమార్, యువ ఫాస్ట్‌బౌలర్ అర్ష్‌దీప్‌సింగ్, సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్, స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్‌పటేల్; పేస్ ఆల్‌రౌండర్ హార్ధిక్ పాండ్యాలతో బలంగానే ఉన్నా బౌలింగ్ విభాగం విఫలం అయింది. లెగ్‌స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్‌ను బెంచ్‌కేపరిమితంచేసారు. ఫైనల్‌కు చేరాల్సిన సెమీస్‌లో ఇంగ్లండ్‌తోజరిగిన మ్యాచ్‌లో బౌలర్ల తీరు ఎంత తక్కువ చెప్పితే అంత మంచిది. టోర్నీ ఆసాంతం పవర్‌ప్లేలో దూకుడు చూపించలేకపోయింది. ఫీల్డింగ్‌కూడా చెత్తగా ఉంది. ఒకటిరెండు మ్యాచ్‌ల్లో కొన్ని సూపర్‌క్యాచ్‌లు మినహా అద్భుతాలేమీ జరగలేదు. ఇంగ్లండ్‌తోసెమీస్‌లో ఆడుతుంది టీమిండియాయేనా అన్న సందేహం వచ్చింది. పవర్‌ప్లేలో అయితే వికెట్‌నష్టపోయి 38 పరుగులుచేసింది. పాండ్యా మెరుపులు ఒక్కటే ఈమ్యాచ్‌లో టీమిండియా ఫ్యాన్స్‌కు కాస్త ఊరటనిచ్చింది. ఈ పరిణామంతో ఒకేఒక్క దాయాది పాక్ ఫైనల్స్‌కు చేరడం, టీమిండియా సెమీస్‌లోనే ఇంటిబాట పట్టడంతో రోహిత్‌శర్మ కెప్టెన్సీపై తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత ఏడాది కోహ్లీసేన సెమీస్ చేరకుండానే వెనుదిరిగిన అంశం తెలిసిందే. ఈసారైనా ట్రోఫీ సాధిస్తారన్న ఆశలను టీమిండియా రోహిత్‌సేన ఆవిరిచేసింది. ఆశలన్నీ అడియాసలుగానే మిగిలిపోయాయి.




## ఒత్తిడిని జయించలేకపోవడం వల్లే ఓటమి

### పోస్ట్‌మ్యాచ్ ఇంటర్వ్యూలో కెప్టెన్ రోహిత్

**అడిలైడ్:** ఇంగ్లండ్‌తో సెమీస్ గెలవలేకపోవడం ఘోర వైఫల్యం అని రోహిత్‌శర్మ అంగీకరించాడు. బంతితో ఏమాత్రం రాణించలేకపోయామని రోహిత్‌శర్మ అంగీకరించాడు. నాకౌట్ దశలోకి వచ్చేసరికి ఒత్తిడిని జయించాల్సిన అవసరం ప్లేయర్లకు ఉంటుందని, ఇక్కడ అది ఫలించలేదని విశ్లేషించాడు. ఒత్తిడిని ఎలా జయించాలనే అంశంపై ఇంకా పాఠాలునేర్పించాల్సిన అవసరం లేదనీ గుర్తుచేసాడు. ఐపిఎల్ ప్లే ఆఫ్స్ వంటి ఒత్తిడి మ్యాచ్‌లు ఆడిన అనుభవం తమ జట్టుప్లేయర్లకు ఉందని ఒత్తిడిని అధిగమించే సామర్థ్యం వారికి ఉందని అన్నాడు. కొత్త బంతితో ఇన్నింగ్స్ ప్రారంభించిన విధానంకూడా సరిగ్గాలేదని రోహిత్ అన్నాడు. కొంత నెర్వస్ ఫీలయ్యారన్నాడు. అదేసమయంలో ఇంగ్లండ్ ఓపెనర్లు అద్భుతంగా ఆడారని ప్రశంసించాడు. భువనేశ్వర్ సంధించిన తొలి ఓవర్ స్వింగ్ అయినా బంతిని సరైన చోట ల్యాండ్‌చేయలేకపోయినట్లు అంగీకరించాడు. బ్యాటర్లు ఎలాంటి షాట్లు ఆడకుండా కట్టిపడేసేలా ప్రణాళికలు రూపొందించుకున్నామని అయితే అమలుచేయలేకపోయామన్నాడు. స్క్వేర్‌లెగ్ దిశగా భారీ పరుగులను ఇంగ్లండ్‌ఓపెనర్లురాబట్టుకున్నారని, అక్కడ కట్టడిచేయలేకపోయామని అన్నాడు. తాము ముందుగానే పసిగట్టినా బ్యాటర్ల దూకుడును నిలువరించలేకపోయినట్లు చెప్పాడు. బంగ్లా మ్యాచ్‌లో ఈ విషయంపై సక్సెస్ అయ్యామని, ఎక్కువ నెర్వస్ ఫీలవడంకూడా మ్యాచ్ ఓటమికి దారితీసిందని రోహిత్‌శర్మ అన్నాడు.




## ఐసిసి నంబర్‌వన్ ఎస్కేవై!

### 869 పాయింట్లతో టి20 ఫస్ట్‌ర్యాంక్

**న్యూఢిల్లీ:** టీమిండియా ఆటగాళ్లు సూర్యకుమార్ యాదవ్, అర్ష్‌దీప్‌సింగ్‌లు మంచి ర్యాంకులతో కొనసాగుతున్నారు. ఐసిసి విడుదలచేసిన టి20 బ్యాటింగ్ ర్యాంకుల్లో సూర్యకుమార్ అగ్రస్థానం సుస్థిరంచేసుకున్నాడు. ఆసీస్‌వేదికగా జరుగుతున్న టి20 ప్రపంచకప్‌లోనూ కేవలం ఐదు మ్యాచ్‌ల్లో 200కిపైగా స్ట్రైక్‌రేట్‌తో 225 పరుగులుచేసాడు. ఐసిసి ర్యాంకుల్లో 869 పాయింట్లుసాధించి తన తొలిర్యాంక్‌ను సూర్య నిలబెట్టుకోగలిగాడు. సూర్య తర్వాత మహ్మద్‌రిజ్వాన్ 830, డేవాన్ కాన్వే 779, బాబర్ ఆజమ్ 762, ఐడెన్ మార్క్రమ్ 748, టాప్ ఐదుగురి జాబితాలో ఉన్నారు. టి20 ప్రపంచకప్‌లో శ్రీలంక గ్రూప్‌స్టేజ్‌నుంచే వెనుదిరిగింది. ఆజట్టు టాప్ స్పిన్నర్ వనిందు హసరంగా మాత్రం ఐసిసి ర్యాంకుల్లో దూసుకుపోయాడు. బౌలింగ్ విభాగంలో అగ్రస్థానంలో ఉన్న రషీద్‌ఖాన్ 698 పాయింట్లను అధిగమించి హసరంగ 704 పాయింట్లుసాధించాడు. భారత యువబౌలర్ అర్ష్‌దీప్‌సింగ్ తన కెరీర్‌లోనే ఉత్తమ 23వ ర్యాంక్‌కు చేరాడు. ఇక ఆల్‌రౌండర్ల జాబితాలో హార్ధిక్ పాండ్య 187పాయిట్లతో మూడో ర్యాంక్‌తో టాప్‌ఐదులో ఉన్నాడు. బంగ్లాదేశ్ కెప్టెన్ షకీబ్ అల్‌హసన్ 252 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు.

# వాణిజ్యం

## డిపాజిట్ల రూల్స్ మార్చిన ఆర్‌బిఐ

**న్యూఢిల్లీ, నవంబరు 10:** ఆర్‌బిఐ కొంతకాలం క్రితం ఎఫ్‌డికి సంబంధించిన నిబంధనలను మార్చింది. రెపోరేటును పెంచుతూ ఆర్‌బిఐ నిర్ణయం తీసుకున్న తర్వాత అనేక ప్రభుత్వ, ప్రభుత్వేతర బ్యాంకులు కూడా ఎఫ్‌డిలపై వడ్డీరేట్లను పెంచడం ప్రారంభించాయి. ఆర్‌బిఐ ఫిక్స్‌డ్ డిపాజిట్ నిబంధనలలో పెద్ద మార్పు చేసింది. ఇప్పుడు మెచ్యూరిటీ పూర్తయిన తర్వాత మీరు మొత్తాన్ని క్లెయిమ్ చేయకపోతే, మీరు దానిపై తక్కువ వడ్డీని పొందుతారు. ఈ వడ్డీ సేవింగ్స్ ఖాతాపై వచ్చే వడ్డీకి సమానంగా ఉంటుంది. ప్రస్తుతం బ్యాంకులు సాధారణంగా 5 నుంచి 10 సంవత్సరాల సుదీర్ఘకాల వ్యవధి కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 5శాతం కంటే ఎక్కువ వడ్డీని అందిస్తాయి. పొదుపు ఖాతాపై వడ్డీరేట్లు 3శాతం నుంచి 4శాతం వరకు ఉంటాయి. ఈ మేరకు ఆర్‌బిఐ ఉత్తర్వులు జారీచేసింది. ఆర్‌బిఐ ఇచ్చిన సమాచారం ప్రకారం, ఫిక్స్‌డ్ డిపాజిట్ మెచ్యూర్ అయి ఆ మొత్తాన్ని చెల్లించకపోయినా లేదా క్లెయిమ్ చేయకపోయినా పొదుపు ఖాతా ప్రకారం దానిపై వడ్డీ రేటు లేదా మెచ్యూర్డ్ ఎఫ్‌డిపై నిర్ణయించిన వడ్డీరేటు, ఏది తక్కువ అయితే అది ఇవ్వబడుతుంది. ఈ కొత్త నిబంధనలు అన్ని వాణిజ్య బ్యాంకులు, చిన్న ఆర్థిక బ్యాంకులు, సహకార బ్యాంకులు, స్థానిక ప్రాంతీయ బ్యాంకుల్లో డిపాజిట్లపై వర్తిస్తాయి. ఇంతకు ముందు మీ ఎఫ్‌డి మెచ్యూర్ అయినప్పుడు, మీరు దానిని ఉపసంహరించుకోకపోతే లేదా క్లెయిమ్ చేయకపోతే, మీరు ఇంతకుముందు ఎఫ్‌డిచేసిన అదే కాలానికి బ్యాంకు మీ ఎఫ్‌డిని పొడిగించేది. కానీ ఇప్పుడు మెచ్యూరిటీలో డబ్బును విత్‌డ్రా చేయకపోతే దానిపై ఎఫ్‌డి వడ్డీ లభించదు.



## ఇండిగో పెయింట్స్‌లో 'ఐసిఐసిఐ ఫ్రు' వాటా పెంపు

**ముంబై, నవంబరు 10:** ఇటీవల భారత కంపెనీల్లో అనేక అంతర్జాతీయ సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయి. ఇదే క్రమంలో ప్రముఖ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్, సెక్యూరిటీస్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ గోల్డ్‌మన్ శాచ్స్ ఇండిగో పెయింట్స్ లిమిటెడ్ షేర్లను కొనుగోలు చేసింది. గోల్డ్‌మన్ శాచ్స్ కన్ను ఇండిగో పెయింట్స్‌పై పడింది. తాజాగా కంపెనీకి సంబంధించిన 2,67,000 షేర్లను ఒక్కొక్కటి 1,343 రూపాయలు చెల్లించి కొనుగోలు చేసింది. దీంతో మొత్తం పెట్టుబడి విలువ 35.85 కోట్ల రూపాయలకు చేరింది. ప్రముఖ ఇన్సూరెన్స్ సంస్థ ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ కూడా ఇండిగో పెయింట్స్‌లో తన వాటాను పెంచుకుంది. ఒక్కో షేరును రూ.1,343 చొప్పున బ్లాక్ డీల్‌లో కొనుగోలు చేసింది. ఈ క్రమంలో ఐసిఐసిఐ ఏకంగా 2,50,000 షేర్లను కొనుగోలుచేసింది. దీంతో ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీ వాటాల విలువ రూ.33.57 కోట్లకు చేరుకుంది. జులై-సెప్టెంబర్ 2022 కాలంలో ఇండిగో పెయింట్స్ కంపెనీలో బీమా కంపెనీ 6,75,906 షేర్లు లేదా 1.42 శాతం వాటాను కలిగి ఉంది. తాజా కొనుగోలుతో మరో 0.53 శాతం వాటా పెరగనుంది. అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, అశోక ఇండియా ఆపర్చునిటీస్ ఫండ్, స్మాల్-క్యాప్ వరల్డ్ ఫండ్, ఇండిగో పెయింట్స్‌లో వాటాను కలిగి ఉన్న ఇతర ప్రముఖ విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు. జులై-సెప్టెంబర్ 2022 త్రైమాసికంలో ఇండిగో పెయింట్స్ కంపెనీలో అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ 6,41,953 షేర్లు లేదా 1.35 శాతం కలిగి ఉంది. ఇండిగో పెయింట్స్ జనవరి 2021లో ఐపిఒగా మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చింది. అప్పట్లో షేర్ ధర బ్యాండ్ రూ.1488-రూ.1490 మధ్య కంపెనీ నిర్ణయించింది.




## మార్కెట్లను వీడని నష్టాలు

**ముంబై, నవంబరు 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ప్రారంభమైన సూచీలు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం గణాంకాలు వెలువడనున్న నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఈక్విటీ మార్కెట్లు అప్రమత్తమయ్యాయి. ఆసియా-పిసిఫిక్ సూచీలు అదే దారిలో కొనసాగాయి. ప్రస్తుతం ఐరోపా మార్కెట్లు కూడా అప్రమత్తత పాటిస్తున్నాయి. చివరికి సెన్సెక్స్ 419.85 పాయింట్లు నష్టపోయి 60,613.70 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 128.80 పాయింట్లు క్షీణించి 18,028.20 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 81.76 రూపాయల వద్ద నిలిచింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతీ ఎయిర్ టెల్, డాక్టర్ రెడ్డీస్, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌డిఎఫ్‌సి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. యాక్సిస్‌బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్ కంపెనీ, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రాటెక్ సిమెంట్స్, మారుతి సుజుకి, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




## యాక్సిస్ బ్యాంకు షేర్లు డల్

**ముంబై, నవంబరు 10:** యాక్సిస్ బ్యాంకు షేర్లు భారీగా నష్టపోయాయి. గురువారం బ్యాంకు షేరు దాదాపు 3శాతం క్షీణించి, 848.20 రూపాయల వద్ద ఉంది. అయితే మార్కెట్లో స్టాక్ నష్టాలకు కేంద్ర ప్రభుత్వం తన వాటాలను విక్రయించాలని ఆలోచనలో ఉండడమేనని వెల్లడైంది. యాక్సిస్‌లో ప్రభుత్వం స్పెసిఫైడ్ అండర్‌టేకింగ్ ఆఫ్ ద యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా కింద దాదాపు 1.55శాతం వాటాను కలిగి ఉంది. అంటే మొత్తం 4.65 కోట్ల షేర్లను కలిగి ఉంది. ఈ పెట్టుబడుల విలువ దాదాపు రూ.4 వేల కోట్ల కంటే పైనే. ఒకవేళ ఇదే గనుక జరిగితే ప్రభుత్వం పూర్తిగా యాక్సిస్‌బ్యాంకు నుంచి వైదొలిగినట్లుఅవుతుంది. అమెరికాలోని బోస్టర్ ఆధారితబైన్ కేపిటల్ ఈ రోజు మార్కెట్లో బ్లాక్ డీల్ ద్వారా యాక్సిస్ బ్యాంకులో 1.24శాతం వాటాను విక్రయించింది. ఈ షేర్ల విక్రయ విలువ దాదాపు రూ.3,400 కోట్లుగా ఉంది. వరుసగా కంపెనీ షేర్ల ధర పతనం కావడంపై ఇన్వెస్టర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చాలా మంది రిటైల్ ఇన్వెస్టర్లు భారీగా తమ సంపదను కోల్పోయారు. పదిరోజులకాలంలో యాక్సిస్‌బ్యాంకు పెట్టుబడిదారుల్లో కలవరం మొదలైంది. ప్రస్తుతం యాక్సిస్ బ్యాంకు మార్కెట్ విలువ రూ.2.61 లక్షల కోట్లుగా ఉంది.




## బేయర్ షేరుకు రూ.100 డివిడెండ్

**ముంబై, నవంబరు 10:** దేశంలో పంట రక్షణలో బేయర్ అగ్రో కెమికల్స్ పరిశ్రమలో అగ్రగామిగా ఉంది. పంట సంరక్షణ, విత్తనాలు, పర్యావరణ శాస్త్రాల్లో కంపెనీకి మంచిగుర్తింపు ఉంది. తాజాగా ఫలితాలు విడుదల చేసిన కంపెనీ ఒక్కో షేరుకు రూ.100 మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది. దీనికి సంబంధించి కంపెనీ బోర్డు డైరెక్టర్లు సెబీకి తెలిపారు. దీనికి ఈ నెల 19ని రికార్డు తేదీగా కంపెనీ నిర్ణయించింది. షేర్‌హోల్డర్లకు డిసెంబర్ 8న డివిడెండ్ బదలీ చేయబడుతుందని కంపెనీ తెలిపింది. ప్రస్తుతం కంపెనీ మార్కెట్ విలువ 21,344.80 కోట్ల రూపాయలుగా ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో కంపెనీ లాభం 162.6 కోట్ల రూపాయలుగా నమోదైంది. గత సంవత్సరం ఇదే కాలానికి కంపెనీ లాభం రూ.154.1 కోట్లుగా ఉంది. ఈ కాలంలో లాభాల్లో 5.51 శాతం వృద్ధి నమోదైంది. గురువారం ఎన్ఎస్ఇలో ఈ షేరు రూ.4,735 వద్ద ట్రేడయింది. షేర్ యేడాది గరిష్ట ధర రూ.5,667.75 వద్ద ఉండగా, యేడాది కనిష్ట ధర రూ.4,218.05గా ఉంది.



## ట్విట్టర్ ఖాతాలకు 'అధికారిక' ట్యాగ్..మళ్లీ వెనక్కి

**వాషింగ్టన్, నవంబరు 10:** ట్విట్టర్‌ను కొనుగోలు చేసిన అపర కుబేరుడు ఎలాన్ మస్క్, ఇప్పటికే ఈ మాధ్యమంలో అనేకమార్పులకు శ్రీకారం చుట్టారు. ట్విట్టర్ ఖాతాల బ్లూ టిక్ కోసం నెలకు 8 డాలర్లు వసూలు చేస్తామని వెల్లడించారు. అయితే దీని వల్ల నకిలీ ఖాతాలు కూడా బ్లూ టిక్‌ను పొందే ప్రమాదముందని ఆందోళనలు వ్యక్తమయ్యాయి. దీంతో ట్విట్టర్ 'అధికారిక' ట్యాగ్ అనే ఫీచర్‌ను తీసుకొచ్చింది. ప్రభుత్వ అధికారిక ఖాతాలు, ప్రముఖ వ్యాపార ప్రొఫైళ్లకు ఈ ట్యాగ్‌ను జత చేయనున్నట్లు సంస్థ ప్రకటించింది. అన్నట్లుగానే బుధవారం సాయంత్రం నుంచి కొన్ని ఖాతాలకు ఈ అధికారిక ట్యాగ్‌ను జత చేశారు. భారత్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోడీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, రాజకీయ, క్రీడా ప్రముఖులు పలు మీడియా సంస్థల ఖాతాలకు ఈ ట్యాగ్ కనిపించింది. అయితే వీరితో పాటు కొందరు ప్రభుత్వేతర వ్యక్తుల ఖాతాలకు కూడా ఈ బ్యాడ్జ్ జతచేయడం గందరగోళానికి దారితీసింది. దీంతో గంటల వ్యవధిలోనే ఈ ఫీచర్‌ను ట్విట్టర్ తొలగించింది. ఈ మార్పును గుర్తిస్తూ అమెరికన్ యూట్యూబర్ మార్కస్ బ్రౌన్‌లీ ట్వీట్ చేశారు. తొలుత తన ఖాతాకు అధికారిక ట్యాగ్ వచ్చిందని పేర్కొన్న బ్రౌన్‌లీ ఆ తర్వాత అది కనిపించకుండా పోయిందని తెలిపారు. దీనికి ఎలాన్ మస్క్ కూడా స్పందించారు.ఇప్పుడే దాన్ని తొలగించామని రాసుకొచ్చారు.



## రూ.55,575 కోట్ల జిఎస్‌టి ఎగవేత

**న్యూఢిల్లీ, నవంబరు 10:** రెండేళ్లలో 55,575 కోట్ల రూపాయలు విలువ చేసే జిఎస్‌టి మోసాలను గుర్తించినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. ఖాజానాకు ఈ రకంగా నష్టం కలిగించిన దాదాపు 700 మందిని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. జిఎస్‌టి ఇంటెలిజెన్స్‌కు చెందిన డైరెక్టరేట్ జనరల్ (డిజిజిఐ) అధికారులు 22,300 నకిలీ జిఎస్‌టి ఐడి నంబర్లను గుర్తించినట్లు వెల్లడించారు. జిఎస్‌టి సంబంధిత మోసాలను గుర్తించేందుకు 2020 నవంబరు 9న ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించింది. నాటి నుంచి ఇప్పటి వరకు ఈ మోసాలను గుర్తించినట్లు తెలిపారు. ఈ కేసుల్లో ఎంత మొత్తం రికవరీ చేశారనే అంశాన్ని జిఎస్‌టి అధికారులు వెల్లడించలేదు. విశ్వసనీయ సమాచారం, డిజిజిఐ, డిఆర్‌ఐ, ఆదాయ పన్ను, ఇడి, సిబిఐ మధ్య సమన్వయం వల్లే నిందితుల గుర్తింపు సాధ్యమైందని తెలిపారు. జిఎస్‌టి ఎగవేతను అరికట్టేందుకు అధికారులు పలు చర్యలు చేపట్టిన విషయం విదితమే. రిజిస్ట్రేషన్ తనిఖీ, ఇ-వే బిల్లులు, జిఎస్‌టి రిటర్నుల ధ్రువీకరణ, ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ క్లెయింపై పరిమితి వంటి చర్యలతో ఎగవేతను అరికడుతున్నారు. ఫలితంగానే నెల వారీ జిఎస్‌టి వసూళ్లు రికార్డుస్థాయిలో పెరుగుతున్నాయని అధికారులు తెలిపారు.




## క్షీణించిన టాటా మోటార్స్!

**న్యూఢిల్లీ, నవంబరు 10:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో టాటా మోటార్స్ ఫలితాలు అనుకున్నస్థాయిలో లేకపోవడంతో గురువారం సంస్థ షేరు 5శాతం పతనమైంది. జాగ్వార్ ల్యాండ్ ఓవర్ అమ్మకాలు ఆశ్చర్యపరిచినా, దేశీయ లాభాలు ఈ అంచనాలను అందుకోలేక మార్కెట్‌ను నిరాశపరిచాయి. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జులై-సెప్టెంబర్‌లో నికర నష్టాలు భారీగా తగ్గి రూ.945 కోట్లకు పరిమితమయ్యాయి. గతేడాది ఇదే సమయంలో ఏకంగా రూ.4,442 కోట్ల నష్టం వచ్చింది. ఆదాయం కూడా రూ.62,246 కోట్ల నుంచి 80,650 కోట్ల రూపాయలకు చేరింది. ఇక స్టాండెలోన్ నికర నష్టాలు కూడా రూ.659 కోట్ల నుంచి తగ్గి రూ.293 కోట్లకు పరిమితయ్యాయి. మొత్తం ఆదాయం 11,197 కోట్ల రూపాయల నుంచి 15,142 కోట్ల రూపాయలకు చేరింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14